సాక్షి 24|7

నాగర్‌కర్నూల్

శనివారం 19-8-2017



నాగర్‌కర్నూల్ వద్ద గోదాంలో కొనసాగుతున్న కాంక్రీట్ పనులు

గోదాములు సిద్ధం

జిల్లాలో రూ.52కోట్లతో నిర్మాణాలు

- 90వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని నిల్వ చేసుకునేలా ప్రణాళిక
- 16 గిడ్డంగుల్లో పది పూర్తి, అక్టోబర్‌లో మిగతా చోట్ల పనులు వేగవంతం

నాగర్‌కర్నూల్: ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చిన తర్వాత దాన్ని మార్కెట్‌లో అమ్ముకునేందుకు ఇంతకాలం రైతన్నలు అష్టకష్టాలు పడాల్సి ఉండేది. ప్రభుత్వం మద్దతు ధర కల్పించినా ధాన్యం బాగా లేదని, తేమ ఎక్కువగా ఉందని మార్కెట్‌లో రైతులను ఇబ్బందులు పెట్టేవారు. దీంతో చాలామంది ధాన్యాన్ని ఎండబెట్టలేక, తిరిగి ఇంటికి తీసుకెళ్లలేక ఎంతో కొంత ధాన్యాన్ని అమ్మి నష్టాలపాలవుతున్నారు. ఈ సమస్యలను నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా గోదాములను నిర్మించేందుకు 2014–15లో నిధులు

మిగతా 2వ పేజీలో ▶

అక్టోబర్‌లో పూర్తిచేస్తాం



జిల్లాలో ప్రారంభమయిన 16 గోదాం పనుల్లో ఇప్పటికే 10పూర్తయ్యాయి. మిగతా 6 గోదాములు అక్టోబర్ మొదటి వారంలోగా పూర్తి చేస్తాం. ఖరీఫ్ పంటలు మార్కెట్‌కు వచ్చే సమయానికి జిల్లాలో 90వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములు సిద్ధంగా ఉంటాయి. ఇందుకోసం ఎప్పటికప్పుడు కాంట్రాక్టర్లపై ఒత్తిడి తెస్తున్నాం.

– బాలమణి, జిల్లా మార్కెటింగ్ అధికారి



నాగర్‌కర్నూల్‌లోని శ్రీపురం రోడ్డులో కొత్తగా ఏర్పాటు చేసిన డబ్బాలు

డబ్బాల లొల్లి!

- ♦ చిన్నాభిన్నమైన చిరు వ్యాపారుల జీవితాలు
- ♦ జిల్లాకేంద్రంలో వివాదంగా మారిన డబ్బాల కిరికిరి
- ♦ అధికార పార్టీ అనుచరులకే కేటాయింపు
- ♦ స్థలం దొరకక అసలైన చిరు వ్యాపారులు విలవిల

సాక్షి, నాగర్‌కర్నూల్: ఎన్నో ఏళ్లుగా రోడ్లపక్కన డబ్బాలు ఏర్పాటు చేసుకుని బతుకుతున్న చిరువ్యాపారుల జీవితాలు జిల్లాకేంద్రంలో చిన్నాభిన్నంగా మారింది. రోడ్ల విస్తరణ సందర్భంగా పట్టణంలోని దాదాపు 500 చిరు వ్యాపారులను రోడ్లపై నుంచి ఖాళీ చేయించారు. వీరికి ప్రత్యామ్నాయంగా ఎక్కడైనా వ్యాపారం చేసుకునేందుకు అవకాశం కల్పిస్తామని అప్పట్లో హామీలిచ్చిన నాయకులు ప్రస్తుతం నోరు మెదపకపోవడంతో వీరిలో ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఉన్న కొద్దిపాటి సొమ్ముతో తోపుడు బండ్లపై చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ ప్రస్తుతం చాలీచాలని ఆదాయంతో కుటుంబాలను పోషించుకోలేక దినదినగండంగా బతుకులీడుస్తున్నారు. సామాన్య జనానికి అవసరమైన ధరలకు వస్తువులను అందించడంతో పాటు తక్కువ లాభాలు తీసుకుంటూ ఇన్నాళ్లూ వారు ఉపాధి పొందారు. ప్రస్తుతం అదీ కోల్పోయి

మిగతా 2వ పేజీలో ▶

అడ్డా చూపిస్తామని.. పట్టించుకోలేదు..

రోడ్డుపై డబ్బా ఏర్పాటు చేసుకుని చాలాకాలం నుంచి కులవృత్తి ద్వారా జీవనం సాగిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటూ వచ్చాను. ఏడాది క్రితం డబ్బాను తొలగించారు. ఈ వృత్తి తప్పా మరొకటి తెలియదు. నాకు ఏదో ఓ దారి చూపాలని నాయకుల కాళ్లపై పడి ప్రాధేయపడ్డాను. త్వరలోనే రోడ్డుపై అడ్డా చూపిస్తామని చెప్పారు. సంవత్సరం పూర్తయినా ఏ ఆధారమూ చూపలేదు. నాలుగు తడకలు వేసుకుని గోడకు అద్దం తగిలించి వచ్చిన వారికి క్షవరాలు చేసుకుని తిండి గింజల పూర్తి సంపాదించుకుంటున్నా. నా పరిస్థితి ఏమిటో అర్థం కావడం లేదు.

– సత్యం, సెలూన్‌షాపు నిర్వాహకుడు, నాగర్‌కర్నూల్



పోరుకు విపక్షాల సై

- కృష్ణా జలాల కోసం మూకుమ్మడి పోరు
- పాలమూరు అధ్యయన వేదిక, టీజేఏసీ ఆధ్వర్యాన నేటి నుంచి ఆందోళనలు

ఉమ్మడి జిల్లాలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా డిండికి నీరు తరలించనున్నట్లు ప్రభుత్వం జారీ చేసిన జీఓపై ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పాలమూరు అధ్యయన వేదిక, టీజేపీ ఆధ్వర్యాన ఇటీవల ఏర్పాటుచేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రభుత్వ తీరును మేధావులు, ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు తప్పుపట్టారు. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా శనివారం నుంచి ఈనెల 27వరకు వివిధ రూపాల్లో నిరసనలకు సిద్ధమయ్యారు. ఇక బీజేపీ జాతీయ నేత నాగం జనార్దన్‌రెడ్డి శుక్రవారం పాలమూరు–రంగారెడ్డి నుంచి డిండికి నీరు తరలిస్తే యుద్ధమే చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. టీఆర్ఎస్ నేతలు మాత్రం పంపింగ్ సామర్థ్యం పెంచినందున పాలమూరుకు నష్టం జరగదని చెబుతుండడం గమనార్హం.

– సాక్షి, మహబూబ్‌నగర్

వివరాలు 10లో

▶ మొదటి పేజీ తరువాయి

నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈవిషయంలో పేద లందరికీ న్యాయం చేయాల్సి ఉన్నా.. కొందరు రాజకీయ స్వార్థం కోసం తమకు అనుకూలమైన వారికే స్థలాలు కేటాయిస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

మాట తప్పిన నేతలు

డబ్బాల లొల్లి!

సంవత్సరం క్రితం నాగర్‌కర్నూల్ పట్టణాన్ని ఆధునికీకరించేందుకు ప్రధాన రహదారులైన మహబూబ్‌నగర్– శ్రీశైలం రహదారి, నాగర్‌కర్నూల్– నల్లవెల్లి రహదారి, నాగర్‌కర్నూల్ –శ్రీపురం రహదారిపై చిరువ్యాపారాలు చేసుకుంటున్న 500 బడ్డీకొట్టులను తొలగించారు. వారికి తిరిగి ఏదో ఒక చోట వ్యాపారం చేసుకునేందుకు అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. దీంతో రోడ్ల విస్తరణకు అంగీకరించి కొందరు స్వచ్ఛందంగా తమ డబ్బాలను రోడ్లపై నుంచి తొలగించారు. అయితే ఏడాది గడుస్తున్నా ఇప్పటివరకు ఈ వివాదాన్ని పరిష్కరించడంలో అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు చొరవచూపడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మరోపక్క నాగర్‌కర్నూల్ నగర పంచాయతీ ఈ విషయంలో నోరు మెదపకపోవడం పట్ల బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం చిరు వ్యాపారులకు రోడ్లపై దర్జాగా వ్యాపారాలు చేసుకునేందుకు భరోసా కల్పించింది. అందులో భాగంగా రోడ్లపై వ్యాపారం చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్న వారిని గుర్తించి, వారికి ఐడెంటిటీ కార్డులు జారీ చేయడంతో పాటు ప్రభుత్వ పథకాలలో ప్రోత్సాహం అందిస్తామని ప్రకటించింది. దీంతో ఎంతో సంబరపడ్డ చిరు వ్యాపారులకు ప్రభుత్వ ప్రకటన ఏమాత్రం ఉపశమనం కల్పించలేకపోయింది.

వివాదాస్పదంగా మారుతున్న శ్రీపురం రోడ్డు డబ్బాల ఏర్పాటు

జిల్లాకేంద్రంలోని శ్రీపురం రోడ్డుపై గతంలో తొలగించిన డబ్బాల స్థలంలో కొత్త డబ్బాలను ఏర్పాటు చేసుకునేందుకు అధికార పార్టీ నాయకులు కొందరు చిరు వ్యాపారులను ఎంపిక చేయడం వివాదాస్పదంగా మారింది. అధికార పార్టీకి అనుయాయులైన వారికే అవకాశం కల్పించారని, అందులోనూ డబ్బాలపై అధికార పార్టీ నేతల ఫొటోలను ప్రదర్శించే విధంగా హుకుం జారీ చేశారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పట్టణంలో అన్ని రోడ్ల వెంట వ్యాపారాలు చేసుకునే వారు విస్తరణలో వ్యాపారాలు కోల్పోయి రోడ్లపై పడగా అందరికీ ఒకేసారి న్యాయం చేయాలంటూ పట్టుబడుతున్నారు. కేవలం శ్రీపురం రోడ్డుపై డబ్బాలు పెట్టడం పట్ల వీరు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంలో ఇటు ఆర్‌అండ్‌బీ గానీ, అటు నగర పంచాయతీగానీ రోడ్లపై డబ్బాలను ఏర్పాటు చేయవచ్చా, వద్దా అన్న విషయంలో స్పష్టతనివ్వడం లేదు.

మాకు స్థలాలు కేటాయించాలి



ప్రధాన రహదారుల పక్కన డబ్బాలు ఏర్పాటు చేసుకుని గాజుల వ్యాపారం నిర్వహిస్తూ వస్తున్నాం. మా డబ్బాను తొలగించే సమయంలో ఏదో ఒకచోట రోడ్డుపై స్థలమిస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇప్పటివరకు మా సంగతే ఎవ రూ పట్టించుకోవడం లేదు. రోడ్లపై దుమ్మూ, ధూళిలో కవర్ల నీడలో వ్యాపారా లు చేసుకుంటున్నాం. ఇక్కడ కూర్చుని గాజులు వేసుకునేందుకు మహిళలు ఇష్టపడడం లేదు. దీంతో మా వ్యాపారాలు పూర్తిగా పడిపోయాయి. పెట్టిన పెట్టుబడులు కూడా రావడం లేదు. రోజురోజుకు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాం.

– వెంకటస్వామి, గాజుల వ్యాపారి, నాగర్‌కర్నూల్

▶ మొదటి పేజీ తరువాయి

గోదాములు సిద్ధం

మంజూరు చేసింది. అయితే కొన్ని సాంకేతిక సమస్యల వల్ల 2016లో టెండర్లు పూర్తి చేసి పనులను ప్రారంభించారు. ఇప్పటివరకు 55వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములు సిద్ధం కాగా, 35వేల మెట్రిక్ టన్నులు గల మరో ఆరు గోదాంలు రెండు నెలల్లో పూర్తి చేసేందుకు పనులు వేగవంతంగా సాగుతున్నాయి.

16గోదాములకు టెండర్లు..

జిల్లాలో మొత్తం 16గోదాములను నిర్మించేందుకు 2016లో టెండర్లు పూర్తి చేసింది. పూర్వపు 16మండలాలలో ప్రతి మండలానికి ఒక్కటి చొప్పున 16గోదాముల పనులను ప్రారంభించారు. ఇందులో 14గోదాములు 5వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉన్నవి. 10వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నాగర్‌కర్నూల్, కల్వకుర్తి వద్ద నిర్మిస్తున్నారు. ప్రతి గోదాముకు రూ.3కోట్లు మంజూరు చేయగా, పదివేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములకు రూ.6కోట్ల చొప్పున నిధులు మంజూరు చేశారు. ఇందులో ప్రస్తుతం 10పూర్తి కాగా మరో ఆరింటి పనులు వేగంగా జరుగుతున్నాయి. ఒకవేళ ఇవన్నీ పూర్తయితే జిల్లాలో 90వేలమెట్రిక్ టన్నుల ధాన్యాన్ని నిల్వ చేసుకునే అవకాశం రైతులకు అందుబాటులో ఉంటుంది.

ఇప్పటికే 10గోదాంలు పూర్తి..

నాగర్‌కర్నూల్ జిల్లాలో 90వేల మెట్రిక్ టన్నుల 16గోదాములు నిర్మిస్తుండగా ఇందులో ఇప్పటికే పది గోదాములు పూర్తయ్యాయి. కొల్లాపూర్, తిమ్మాజిపేట, లింగాల, బల్మూరు, ఉప్పునుంతల, వెల్దండ, కల్వకుర్తి, కోడేరు, పెద్దకొత్తపల్లిలో పనులు పూర్తి చేశారు. ఇందులో తిమ్మాజిపేట గోదాంను ఇప్పటికే అధికారికంగా ప్రారంభించగా, మిగతావి ప్రారంభించాల్సి ఉంది. నాగర్‌కర్నూల్, తెల్కపల్లి, తాడూరు, బిజినేపల్లి, అమ్రాబాద్, వంగూరులో ఇంకా పనులు కొనసాగుతున్నాయి. ఇందులో తెలకపల్లి మండలం గౌరారంలో నిర్మిస్తున్న గోదాం గుట్ట ప్రాంతంలో ఉండడంతో టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్ చేతులెత్తేశాడు. అయితే ఇటీవల కాంట్రాక్టర్‌పై ఒత్తిడి తేవడంతో తిరిగి పనులను ప్రారంభించడంతో చివరి దశకు చేరకున్నాయి. ఇక నాగర్‌కర్నూల్ పరిధిలోని నెల్లికొండ చౌరస్తాలో కొనసాగుతున్న పనులను కాంట్రాక్టర్ నెమ్మదిగా కొనసాగిస్తుండడంతో ఇటీవల కాంట్రాక్టర్లు, అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే వారిపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో పనులను వేగవంతం చేశారు.

దూసుకొచ్చిన మృత్యుశకటం

- గుర్తుతెలియని వాహనం ఢీకొని విద్యార్థి మృతి
- తీవ్రగాయాలతో ఆస్పత్రి పాలైన తల్లిదండ్రులు, అక్క
- శోకసంద్రంలో కుటుంబ సభ్యులు.. కాన్‌కుర్తిలో విషాదం

దామరగిద్ద (నారాయణపేట): మరో ఐదు నిమిషాల్లో ఇంటికి చేరు తామనేలోపు గుర్తుతెలియని వాహనం రూపంలో దూసుకొచ్చిన మృత్యువు ఓ విద్యార్థిని చిదిమేసింది. ఈ విషాదకర


గోపాల్ (ఫైల్)

సంఘటన మండలంలోని కాన్‌కుర్తిలో శుక్రవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన రత్నాబాయి, రాజారాం దంపతులు, వారి కుమారుడు గోపాల్(13) కర్ణాటక రాష్ట్రం గురుమిట్కల్‌లో ఉంటున్న బంధువుల ఇంటికి వెళ్లారు. గురువారం బస్సులో తిరుగు ప్రయాణమై యానాగుంది స్టేజ్ దగ్గర దిగారు. అక్కడి నుంచి సాయంత్రం ఆరు గంటల సమయంలో ద్విచక్రవాహనంపై స్వగ్రామమైన కాన్‌కుర్తికి వస్తుండగా గ్రామానికి సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో ద్విచక్రవాహనం నడుపుతున్న తండ్రి, వెనక ఉన్న తల్లి, అక్కతోపాటు గోపాల్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే నారాయణపేట ఆస్పత్రికి తరలించారు. గోపాల్ పరిస్థితి విషమంగా ఉందని మెరుగైన వైద్యం కోసం వైద్యులు హైదరాబాద్‌కు పంపించగా మార్గమధ్యలోనే మృతిచెందారు. తండ్రి రాజగోపాల్ తీవ్ర గాయాలపాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. తల్లీకూతుళ్లకు స్వల్ప గాయాలయ్యాయి. గోపాల్ మృతదేహానికి శుక్రవారం పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. గోపాల్ మృతిచెందడంతో తోటి విద్యార్థులు కన్నీటి పర్యంతమయ్యారు. ఒక్కగానొక్క కొడుకు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు రోదనలు మిన్నంటాయి. బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని గ్రామ సర్పంచ్ రాజమణి కోరారు. స్థానిక పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు శ్రద్ధాంజలి ఘటించారు.

గ్యాస్ సిలిండర్ల లారీ బోల్తా

రాజాపూర్ (జడ్చర్ల): ఇంటిలో వాడే గ్యాస్ సిలిండర్లను తీసుకెళ్లే ఓ లారీ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని బోల్తా పడింది. ఈ సంఘటన శుక్రవారం మండలంలోని రంగారెడ్డిగూడ గ్రామ శివారులో జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. కొత్తూరు మండలం తిమ్మాపూర్ గ్రామ శివారులో ఉన్న ఇండియన్ గ్యాస్ రిఫిల్ పరిశ్రమ నుంచి సిలిండర్లను లోడ్ చేసుకుని కర్నూలుకు వెళ్తున్న లారీ రంగారెడ్డిగూడ గ్రామ శివారులో జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న డివైడర్‌ను ఢీకొని పక్కకు పడిపోయింది. దీంతో లారీలో ఉన్న సిలిండర్లు ఏ ఒక్కటి పేలిన పెను ప్రమాదం సంభవించేది. అయితే రాత్రి ఎప్పుడో లారీ బోల్తా పడితే ఉదయం పది గంటలకు కూడా రోడ్డును మెయిన్‌టెన్స్ చేస్తున్న జీఎంఆర్ సిబ్బంది రాకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు


ప్రమాదానికి గురైన కారు

అడ్డాకుల (దేవరకద్ర): మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై స్నేహ చికెన్ ఎగుమతుల పరిశ్రమ వద్ద శుక్రవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. దేవరకద్రకు చెందిన తిమ్మారెడ్డి ద్విచక్రవాహనంపై అడ్డాకుల శివారులోని పెట్రోల్ బంక్ వద్దకు వెళ్లేందుకు సడన్‌గా రోడ్డు క్రాస్ చేశాడు. అదే సమయంలో వెనుక నుంచి వచ్చిన స్విఫ్ట్‌కారు తగిలి డివైడర్‌ను ఢీకొట్టుకుంది. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనంపై ఉన్న తిమ్మారెడ్డితోపాటు కారులో ఉన్న శేషిరెడ్డిలకు గాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో ఎల్‌అండ్‌టీ సిబ్బంది క్షతగాత్రులిద్దరినీ అంబులెన్స్‌లో జిల్లా ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం తిమ్మారెడ్డిని హైదరాబాద్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. కర్నూలు జిల్లా బేతంచర్లకు చెందిన శేషిరెడ్డి తన భార్య, డ్రైవర్‌తో కలిసి హైదరాబాద్ నుంచి స్వగ్రామానికి వెళ్తుండగా ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంపై అడ్డాకుల పోలీసులు విచారణ చేస్తున్నారు.

వ్యక్తికి యావజ్జీవ కారాగార శిక్ష

నాగర్‌కర్నూల్ క్రైం: తాడూరు మండలంలోని అల్లాపూర్ నివాసి అర్జునయ్యకు యావజ్జీవ కారాగార శిక్షతోపాటు రూ.2 వేల జరిమానా విధిస్తూ నాలుగో అదనపు న్యాయమూర్తి రాధాదేవి తీర్పు వెలువరించినట్లు సీఐ శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. 2013 ఆగస్టు 27న అల్లాపూర్‌లో శంకరయ్యను అర్జునయ్య, అతని భార్య బంగారమ్మ మందు తాగించి ఆయన మృతికి కారణమయ్యారన్నారు. ఈ విషయంలో శుక్రవారం పూర్వాపరాలు పరిశీలించి నిందితునికి యావజ్జీవ కారాగార శిక్ష విధించినట్లు సీఐ వివరించారు.

సీపీఎస్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి


సీఈఓ కొమురయ్యకు వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): రాష్ట్రంలో పనిచేస్తున్న సీపీఎస్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని పీఆర్ మినిస్ట్రీయల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుండుశ్రీనివాస్‌రావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అమలవుతున్న సీపీఎస్ పింఛన్ విధానం వెంటనే రద్దు చేయాలని కోరుతూ.. సీపీఎస్ పింఛన్ స్కీం ఉద్యోగులతో కలిసి శుక్రవారం జెడ్పీ సీఈఓ కొమురయ్యకు సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగుల పాలిట శాపంగా మారిన సీపీఎస్ పింఛన్ విధానం వెంటనే రద్దు చేయాలని కోరారు. పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. చనిపోయిన సీపీఎస్ ఉద్యోగుల కుంటుబానికి తక్షణమే ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం వెంటనే 653, 654, 655 జీఓలను వెంటనే రద్దు చేయాలని కోరారు. సీపీఎస్ రద్దు చేయాలనే డిమాండ్‌తో సెప్టెంబర్ 1న జిల్లా శాఖల్లో పనిచేసే ఉద్యోగులందరు చేస్తున్న సామూహిక సెలవులు కార్యక్రమానికి పీఆర్ మినిస్ట్రీయల్ సంఘం సంపూర్ణ మద్దతు ఇవ్వనున్నామన్నారు. కార్యక్రమంలో సీపీఎస్ స్కీం ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్‌రాజు, నాయకులు రాఘవేంద్రరెడ్డి, సహాయ కార్యదర్శి లక్ష్మి నర్సింహారెడ్డి, ప్రవీన్‌కుమార్, ఇనాయత్, పార్థసారధి, అరుణ, అనిత, రాధిక, శోభ, సుజాత, విజయలక్ష్మి, రాజీవి, శశికళ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పాముకాటుతో వృద్ధురాలి మృతి

భూత్పూర్ (దేవరకద్ర): పాముకాటుకు గురై ఓ వృద్ధురాలు మృతిచెందింది. ఈ సంఘటన మండలంలోని కప్పెటలో శుక్రవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. కప్పెట గ్రామానికి చెందిన వడ్డె మల్లమ్మ(65) గురువారం రాత్రి ఇంట్లో నిద్రిస్తుండగా పాముకాటు వేసింది. శుక్రవారం ఉదయం కుటుంబ సభ్యులు మల్లమ్మ ముఖంపై నురుగులు రావడాన్ని గమనించి 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. చికిత్స నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మల్లమ్మకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతురులు ఉన్నారు.

ఇసుక డంపుల గుర్తింపు

రాజోళి (అలంపూర్): మండలంలోని పెద్దధన్వాడలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంపులను రెవెన్యూ అధికారులు గుర్తించారు. ఆర్‌ఐ ప్రశాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి గ్రామం నుంచి ఇసుక తరలుతుందనే అనుమానంతో తనిఖీలు నిర్వహించగా గ్రామంలో తుంగభద్ర నది నుంచి తెచ్చిన ఇసుకను డంపులుగా పోసి ఉండటం గమనించారు. డంపులు పోసిన ఇసుక దాదాపు 35 టిప్పర్ల దాకా ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ ఇసుక గురించి విచారణ చేసినప్పటికీ పూర్తి సమాచారం తెలియలేదన్నారు. దీనిపై ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చామన్నారు. తనిఖీలలో ఏఆర్‌ఐ నాగిరెడ్డి, వీఆర్‌ఓలు రామకృష్ణ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణవాడీలో చోరీ

నారాయణపేట రూరల్: తాళం వేసిన ఇంట్లోకి చొరబడి బంగారం, నగదు చోరీ చేశారు. ఈ సంఘటన నారాయణపేటలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. పట్టణంలోని బ్రాహ్మణ్‌వాడీకి చెందిన మల్లికార్జున్‌గౌడ్ తన అత్తగారి ఇంట్లో ఉన్న శుభకార్యం నిమిత్తం ఇల్లు తాళం వేసి వెళ్లాడు. గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత గుర్తుతెలియని దుండగులు తాళం పగులగొట్టి ఇంట్లోకి చొరబడి బీరువాలోని 4 తులాల బంగారం, రూ.40 వేల నగదును ఎత్తుకుపోయారు. శుక్రవారం గమనించిన బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ మధుసూదన్‌గౌడ్ తెలిపారు.

గద్వాల- మాచర్ల రైలు మార్గం సాధించేదాకా పోరాటం

కందనూలు (నాగర్‌కర్నూల్): నాగర్‌కర్నూల్ జిల్లా మీదుగా రాయచూర్ నుంచి గుంటూరు జిల్లా మాచర్ల వరకు నిర్మించతలపెట్టిన రైలు మార్గం నిర్మాణంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని, నాగర్‌కర్నూల్ రైల్వే లైన్ సాధన పోరాట సమితి అధ్యక్షుడు జమాల్ బిహారీ విమర్శించారు. శుక్రవారం నాగర్‌కర్నూల్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని టీఆర్‌ఎస్ ప్రభుత్వాలు ఈ రైలు మార్గాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైలు మార్గం సాధించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

ఏడుగురు బెట్టింగ్ ఏజెంట్ల అరెస్ట్

- ఏడు సెల్‌ఫోన్లు, రూ.లక్ష నగదు స్వాధీనం..
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ బాలకోటి


వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ బాలకోటి

గద్వాల క్రైం: ఒక్కొక్కటిగా కదులుతున్న బెట్టింగ్ ఏజెంట్ల వ్యవహారంలో మరో ఏడుగురిని అరెస్టు చేసి వారి నుంచి ఏడు సెల్‌ఫోన్లు, రూ.లక్ష నగదు స్వాధీనం చేసుకున్నట్లు జోగుళాంబ గద్వాల డీఎస్పీ బాలకోటి తెలిపారు. శుక్రవారం సాయంత్రం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. జోగుళాంబ గద్వాల జిల్లాలో క్రికెట్ మ్యాచ్‌లపై పందేలు కాస్తూ అమాయక ప్రజల నుంచి రూ.లక్షల్లో దండుకుంటున్న ముఠా సభ్యులు అయిజకు చెందిన ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. అయితే గద్వాలకు చెందిన చింతరేవుల జగ్గ అలియాస్ జగదీష్, సూరి అలియాస్ సురేష్, కూరగాయల నర్సింహ, పూడూరు శేఖర్, అయిజకు చెందిన కృష్ణ, నాగరాజు, తెలుగు పెద్ద నర్సింహలను బెట్టింగ్‌లో కీలక సభ్యులుగా ఉంటూ ఏజెంట్లుగా వ్యవహరించేవారు. అయితే ప్రధాన నిందితుడు అయిజకు చెందిన ఇద్దరు మ్యాచ్ బెట్టింగ్‌లలో రూ.5 లక్షల వరకు వీరు లావాదేవీలు నిర్వహించారు. అంతకు మించి ఎక్కువగా ఆర్థిక లావాదేవీలు నిర్వహించాలంటే నెల్లూరుకు చెందిన అశోక్‌వర్మ రూ.15 లక్షల వరకు ఆర్థిక లావాదేవీలు జరిపేవారు. అశోక్‌వర్మ దేశవ్యాప్తంగా శ్రీలంక, బొంబయి తదితర ప్రాంతాల్లో కూడా బెట్టింగ్‌లు బుకీగా వ్యవహరిస్తున్నాడు. ఈయనపై దాదాపు వందకుపైగా కేసులు నెల్లూరులో నమోదయ్యాయి. వీరంతా ఇలా బృందంగా ఏర్పడి ఐపీఎల్, వన్డే, టెస్ట్, లీగ్ మ్యాచ్‌లలో సైతం బెట్టింగ్ నిర్వహించేవారు. దీనిపై ఎస్పీ విజయ్‌కుమార్ దృష్టిసారించి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి బెట్టింగ్ ముఠా నిర్వాహకులు, పాల్గొన్న సభ్యుల కదలికలపై నిఘా ఉంచి అరెస్టు చేస్తున్నామన్నారు.

కఠిన చర్యలు తప్పవు..

బెట్టింగ్ వ్యవహారంలో ఉద్యోగులు, పోలీసులు, విలేకరులు, ప్రముఖ రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు విద్యార్థులు ఉన్నట్లు విచారణలో తెలిసిందన్నారు. త్వరలో అందరినీ అదుపులోకి తీసుకొని చట్టరీత్యా వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. మరో 15 మంది ప్రధాన ఏజెంట్లు ఉన్నారని, వారిని కూడా అరెస్టు చేస్తామన్నారు. గద్వాల కేంద్రంగా రాయచూర్, పొద్దుటూరు, కడప, నెల్లూరు, కర్నూలు, మహబూబ్‌నగర్, వనపర్తి తదితర జిల్లాల నుంచి బెట్టింగ్‌లు నిర్వహిస్తున్నారు. సమావేశంలో పట్టణ ఎస్‌ఐ శ్రీనివాసులు, కానిస్టేబుల్ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఐదుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

గద్వాల క్రైం: పేకాట ఆడుతున్న ఐదుగురిని రూరల్ పోలీసులు దాడులు చేసి అదుపులోకి తీసుకొని రూ.14,080 నగదు స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ ఎస్‌ఐ అమ్జద్‌అలీ తెలిపారు. ఎస్‌ఐ కథనం ప్రకారం.. మండలంలోని సంగాల రిజర్వాయర్ వద్ద శుక్రవారం పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు దాడి చేసి గద్వాల పట్టణానికి చెందిన పరశురాముడు, జానకిరాముడు, రమేష్, వెంకట్రాములు, అంజన్నలను అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరి నుంచి రూ.14,080 నగదు స్వాధీనం చేసుకుని.. రిమాండ్‌కు తరలిస్తున్నట్లు చెప్పారు. దాడుల్లో ఏఎస్‌ఐ వెంకట్రాములు, చంద్రారెడ్డి, రమేష్‌బాబు పాల్గొన్నారు.

కల్లు డిపో ధ్వంసం

హన్వాడ (మహబూబ్‌నగర్): మండలంలోని గొండ్యాల్‌లో శుక్రవారం కల్లు డిపోను ధ్వంసం చేశారు. గ్రామానికి చెందిన రాజేందర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్‌లు తమ ట్రాక్టర్‌తో కల్లు డిపోను ఢీకొట్టి ధ్వంసం చేశారు. గతంలో ఏర్పడిన మనస్పర్థల కారణంగా ధ్వంసం చేశారు. ఈ సంఘటనపై ఆంజనేయులుగౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రాజేశ్వర్‌గౌడ్ చెప్పారు.

‘నిన్నటి నేపథ్యం.. రేపటి సంకల్పం’ పుస్తకం విడుదల

నాగర్‌కర్నూల్ టౌన్: బంగారు తెలంగాణ దిశగా ‘నిన్నటి నేపథ్యం.. రేపటి సంకల్పం’ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఒక పుస్తకాన్ని విడుదల చేసిందని కలెక్టర్ ఈ.శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సామాజిక, ఆర్థిక ముఖచిత్రం–2017 బంగారు తెలంగాణ దిశగా ‘నిన్నటి నేపథ్యం.. రేపటి సంకల్పం’ పేరుతో ప్రణాళిక శాఖ పుస్తకాన్ని ప్రచురించిందని, దాన్ని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.నిరంజన్‌రెడ్డి విడుదల చేశారన్నారు. ఈ పుస్తకం రీసెర్చ్ స్కాలర్స్‌కు, విద్యార్థులకు, టీఎస్‌పీఎస్సీ పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఉపయోగపడుతుందన్నారు. ఈ పుస్తకాలు కలెక్టరేట్‌లోని ముఖ్య ప్రణాళికాధికారి కార్యాలయం రూం నం.110లో అందుబాటులో ఉంటాయని, కావాల్సిన వారు రూ.150 చెల్లించి పొందవచ్చన్నారు.

రాష్ట్రస్థాయి కిక్‌బాక్సింగ్ పోటీలకు ఎంపిక



రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులతో నిర్వాహకులు

జడ్చర్ల: రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు జడ్చర్లకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం మహబూబ్‌నగర్ స్టేడియం గ్రౌండ్‌లో జరిగిన పోటీలలో న్యూమాంక్స్ కుంగ్‌ఫూ అండర్–14 బాలికల విభాగంలో జాహ్నవి, అండర్–14 బాలుర విభాగంలో లక్ష్మీనర్సింహులు ఎంపికయ్యారు. వీరిని శుక్రవారం స్థానిక స్టేడియం ఆవరణలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర న్యూమాంక్స్ కుంగ్‌ఫూ చీఫ్ ఇన్‌స్పెక్టర్ తాజుద్దీన్, టెక్నికల్ కమిటీ ప్రెసిడెంట్ తరుణ్ తదితరులు అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, జనరల్ సెక్రెటరీ ఉస్మాన్, ఖాజామైనొద్దీన్, గోవర్ధన్, అంజి, మల్లేష్, శివకుమార్, వరుణ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

నలుదిశలా చాటేలా ఉత్సవాలు

- వందేళ్లకు చేరుకున్న అలంపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల
- పాఠశాల రూపురేఖలు మార్చేందుకు ఉత్సవాలే వేదిక
- ఏకాభిప్రాయానికి వచ్చిన మేధావులు, పట్టణ ప్రజలు



శతాబ్ది ఉత్సవాలపై అభిప్రాయాలను వెల్లడిస్తున్న మేధావులు

అలంపూర్ రూరల్: అలంపూర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నిర్మించి వందేళ్లు గడుస్తుండటంతో శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని స్థానికంగా ఉన్న మేధావులు, పట్టణ ప్రజలు ఏకాభిప్రాయానికి వచ్చారు. శుక్రవారం రిటైర్ట్ ఎస్‌ఐ పోలీస్ చెన్నయ్య ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రముఖులు, రాజకీయ నాయకులు, విద్యాభిమానులు, మేధావులు పాఠశాలలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ చెన్నయ్య మాట్లాడుతూ అలంపూర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న ఎంతో మంది విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్, శాస్త్రవేత్తలు, వివిధ రంగాల్లో ఉన్నతమైన స్థానంలో ఉన్నారన్నారు. రాష్ట్రానికి ఇలాంటి మేధావులను అందించిన ఈ పాఠశాల ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుందన్నారు. అందుకే శతాబ్ది ఉత్సవాలు నిర్వహించి పాఠశాల వైభవాన్ని దశదిశలా చాటుతూ.. పాఠశాలలో చదువుకున్న ప్రతిఒక్కరిని ఈ వేడుకలకు ఆహ్వానించాలన్నారు.

అభివృద్ధికి పునాది..

పాఠశాల అభివృద్ధికి శతాబ్ది ఉత్సవాలు పునాది కావాలని పోలీస్ చెన్నయ్య అన్నారు. శతాబ్ది ఉత్సవాలతో ఊరంతా పండగ వాతావరణం సంతరించుకోవాలన్నారు. వేడుకలకు అతిరథ మహారథులను ఆహ్వానించాలని, ఇందుకోసం ఒక కమిటీ వేయాలని తీర్మానించారు. వేడుకలకు ఎవరెవరిని ఆహ్వానించాలనే విషయాన్ని నిర్ణయించాలన్నారు. ఈ శాతాబ్ది ఉత్సవాలు పాఠశాల అభివృద్ధికి పునాదిగా మారి భావితరానికి బంగారు భవిష్యత్తును అందించేలా అధునాథన సౌకర్యాలతో ఈ పాఠశాలను పునఃనిర్మించాలని తీర్మానించారు. శతాబ్ది ఉత్సవాల కోసం తనవంతుగా రూ.10 వేల ఆర్థికసాయాన్ని అందజేస్తానని వెంకట్రామయ్యశెట్టి ప్రకటించారు. శతాబ్ది ఉత్సవాల కమిటీని, కార్యాచరణను ఆదివారం నిర్ణయిస్తామన్నారు. కార్యక్రమంలో టి.నారాయణరెడ్డి, రమేష్, వెంకటేష్, నందు, దేవదాసు, దేవన్న, మహేష్, అనిల్ శ్రీవాస్తవ, ఈవీఆర్ శెట్టి, డా.రాజన్న, వెంకటరంగయ్య, ప్రభాకర్, స్వామి, సామెల్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా బండలాగుడు పోటీలు



బహుమతులు అందజేస్తున్న గడ్డం కృష్ణారెడ్డి తదితరులు

గద్వాల న్యూటౌన్: మండలంలోని రేపల్లి గ్రామం వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని రెండు రోజులపాటు నిర్వహించిన అంతర్ రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు శుక్రవారం కొనసాగాయి. గురువారం పాలపళ్ల సైజు, శుక్రవారం న్యూ కేటగిరీ విభాగంలో పోటీలు జరిగాయి. ఇందులో అనంతపురానికి చెందిన రైతు ఓబులపల్లి ఆచారి, కర్నూలు జిల్లా కొత్తూరుకు చెందిన రైతు ఎసెస్ రెడ్డి, రాయచూర్‌కు చెందిన రైతు ఖాజాహుస్సేన్, అయిజ మండలం ఉత్తనూర్‌కు చెందిన రైతు సోమశేఖర్‌రెడ్డి, కర్నూలు జిల్లా కడివేల గ్రామానికి చెందిన రైతు పెద్దరంగన్న ఎద్దులు మొదటి ఐదు స్థానాల్లో నిలిచాయి. అలాగే న్యూకేటగిరీ విభాగంలో కర్నూలు జిల్లా పాణ్యంకు చెందిన ఎసెస్ రెడ్డి, అయిజ మండలం తుపత్రాలకు చెందిన రైతు చంద్రశేఖర్, కర్నూలుకు చెందిన రైతు రామప్ప, కర్నూలుకు చెందిన రైతు కుమారస్వామి, కర్నూలుకు చెందిన రైతు చిన్నారెడ్డి ఎద్దులు మొదటి ఐదు స్థానాల్లో నిలిచాయి. ఈ మేరకు విజేతలకు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి పోటీలు రైతుల్లో ఉత్సాహం నింపుతాయన్నారు. అంతర్రాష్ట్ర స్థాయి పోటీలు ఏర్పాటు చేసిన నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. పీఏసీఎస్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ నరేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, ఆనంద్, నిర్వాహకులు చిదంబర్‌రెడ్డి, కిష్టారెడ్డి, నర్సింహారెడ్డి, వేమారెడ్డి, చిదంబర్‌రెడ్డి, హన్మంతు, ఈశ్వరయ్య, కొండన్న, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జూరాలకు మరింత తగ్గిన ఇన్‌ఫ్లో

ధరూరు (గద్వాల): ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న ఇన్‌ఫ్లో మరింత తగ్గుముఖం పట్టింది. పీజేపీ అధికారుల కథనం ప్రకారం.. గురువారం ఎగువ ప్రాంతం నుంచి ప్రాజెక్టుకు 2,544 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రాగా శుక్రవారం నాటికి 2,160 క్యూసెక్కులకు తగ్గిపోయింది. ప్రాజెక్టు నీటిమట్టం 9.66 టీఎంసీలు కాగా సాయంత్రం వరకు 6.23 టీఎంసీలు నిల్వకు చేరింది. కుడి కాల్వ ద్వారా 980 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 1,427, సమాంతర కాల్వకు 23 క్యూసెక్కులు మొత్తం ప్రాజెక్టు నుంచి 2,507 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. కర్ణాటకలో ఉన్న నారాయణపూర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 37.64 టీఎంసీలు కాగా ప్రస్తుతం 28.06 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ప్రాజెక్టుకు 2055 క్యూసెక్కు ఇన్‌ఫ్లో ఉండగా, కాల్వ ద్వారా 7,850 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఆల్మట్టి ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 129.72 టీఎంసీలు కాగా ప్రాజెక్టులో 128.19 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ప్రాజెక్టుకు 3,003 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా అంతేస్థాయిలో దిగువకు విడుదల చేస్తున్నారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన ఢిల్లీ బృందం

- చిన్నారుల్లో శారీరక సామర్థ్యం పెంపునకు కృషి
- పాలమూరు జిల్లాలోని 45 అంగన్‌వాడీల్లో అక్షయపాత్ర ద్వారా పోషకాహారం సరఫరా



చిన్నారులతో మాట్లాడుతున్న ఢిల్లీ బృందం సభ్యులు

భూత్పూర్ (దేవరకద్ర): పాలమూరు జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయడంలో భాగంగా అంగన్‌వాడీల్లో ఉన్న చిన్నారుల శారీరక సామర్థ్యం, వారికి పోషక పదార్థాలు, ఆహారం సరఫరా చేయడానికి గాను ఢిల్లీ బృందం సభ్యులు శుక్రవారం భూత్పూర్‌లోని రెండో అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఢిల్లీకి చెందిన సెంటర్ ఫర్ డిజిటల్ ఫైనాన్షియల్ ఇన్‌క్లూసన్ (సీడీఎఫ్ఐ) సీనియర్ కన్సల్టెంట్ ఎస్.రామస్వామి, సీఎస్ఆర్ ఎక్స్‌టర్నల్ రిలేషన్స్ అండ్ పార్ట్‌నర్‌షిప్స్, ది ఆగాఖాన్ అకాడమీ, హైదరాబాద్ లీ ఫిషర్ బృందం సభ్యులు కలెక్టర్ రొనాల్డ్ రోస్ ఆదేశానుసారంగా పీడీ గోవిందరాజులు ఢిల్లీ బృందం సభ్యులతో కలిసి అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. చిన్నారుల బరువులను పరీక్షించారు. చిన్నారులు, తల్లిదండ్రులు, టీచర్ల పేర్లను అడిగి తెలుసుకున్నారు. ఆంగ్లంలో అంగన్‌వాడీ టీచర్ గౌసియాబేగం చిన్నారుల పేరును అడగగా ఆంగ్లంలోనే జవాబు చెప్పడంతో ఢిల్లీ బృందం సభ్యురాలు లీ ఫిషర్ చప్పట్లో చిన్నారులను అభినందించారు. పాలమూరు జిల్లాలో రూరల్, అర్బన్, భూత్పూర్‌లో 15 అంగన్‌వాడీల చొప్పున అక్షయ పాత్ర వారు చిన్నారులకు పోషకాహార పదార్థాలు పైలెట్ ప్రాజెక్టుల ద్వారా సరఫరా చేస్తారని, చిన్నారులకు ఆహారాన్ని అందించే విధానాన్ని ఆన్‌లైన్‌లో లైవ్‌గా ఉంచుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఢిల్లీ బృందం సభ్యులు సుగమ్ బెంగాల్, రాజన్ ఉన్‌ర్రాం, అంగన్‌వాడీ అర్బన్ సూపర్‌వైజర్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్



నాగర్‌కర్నూల్‌రూరల్: మండలంలోని వనపట్ల సమీపంలో ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మె నెర్రెలిచ్చి కూలేలా ఉంది. దిమ్మెను సరిచేయక పోవడంతో ఎప్పుడు కూలిపడుతుందో అర్థం కాని స్థితి నెలకొంది. పలుమార్లు దిమ్మెను సరిచే యాలని అధికారులకు సూచించినా పట్టించు కోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ దిమ్మెను సరిచేయాల్సిన అవసరం ఉంది.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9493080108

కష్టాల సాగు

- కనుమరుగైన మేఘం
- ఆందోళనలో రైతులు



పుల్లగిరిలో ఎండిన మొక్క జొన్న పంట



కోడుపర్తిలో వర్షం లేక ఎదుగుదల లేని పత్తిపంట

తిమ్మాజిపేట: రైతన్నల అశలు అవిరి అవుతున్నాయి. గతేడాదిలాగనే ప్రారం భంలో మురిపించిన వానలు 20 రో జులుగా ముఖం చాటేశాయి. దీంతో వేసిన పంటలు ఎండుతున్నాయి. అప్పులు చేసి విత్తనాలు నాటిన రైతులు అందోళన చెందుతున్నారు. గతేడాది పంటలు పండక అప్పుల పాలయిన రైతులకు ఈ ఎడాది కూడా కన్నీళ్లే మిగిల్చే పరిస్థితి దాపురించింది. మండ లంలో ఈ ఎడాది రైతులు పెద్ద ఎత్తున పత్తి పంట సాగు చేశారు. మండల వ్యాప్తంగా 21,213వేల ఎకరాలలో పత్తి, 6,074 వేల ఎకరాలలో మొక్క జొన్న, 1,067ఎకరాలలో వరి, 550ఎక రాలలో జొన్న, 498ఎకరాలలో కంది పంటలను సాగు చేశారు. బీటితో పా టు ఆముదం, రాగులు సాగుచేశారు.

70శాతం నష్టం

ఈ ఖరీఫ్‌లో జూన్ ప్రారంభంలో వేసిన మొక్క జొన్న, జొన్న పంట70శాతం ఎండింది. ఇప్పుడు వర్షం పడిన కోలుకోలేని స్థితిలో మొక్క జొన్న పంట ఉందని రైతులు వాపోతున్నారు.పత్తి పంట వర్షం లేక పోవడం వలన అశించిన స్థాయిలో ఎదుగుదల లేదు. దీంతో వర్షం పడినా చెట్టుకు 10 కాయ లు కుడా కాసే పరిస్థితి లేదని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షా భావంతో అప్పుల పాలయ్యే పరిస్థితి ఉందని, ప్రభుత్వమే అదుకోవాలని మండల రైతులు కోరుతున్నారు.

4 ఎకరాలు ఎండింది



కౌలుకు తీసుకోని 4ఎకరాలలో మొక్కజోన్న వేశాను. కోతకు వచ్చే సమయంలో వర్షం అగిపో యింది. పంట ఎండి పోయింది. అప్పు చేసి 40వేలు పెట్టుబడి పెట్టాను. ప్రభుత్వమే అదుకోవాలి.

– శివయ్య, తిమ్మాజిపేట, రైతు

పత్తి పెరగడం లేదు



మొత్తం 10ఎకరాలలో సొంత, కౌలు భూమిలో పత్తి వేశాను. వర్షం లేక పంట పెరగడం లేదు. ఇప్పటికే లక్ష రూపయల వరకు అప్పు చేసి పెట్టుబడి పెట్టాను. పంట పండే పరిస్థితి లేదు. ప్రభుత్వమే ఆదుకోవాలి.

– సత్యనారాయణ, రైతు

బీసీ ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం

తెలకపల్లి: బీసీ ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం కొనసాగిస్తున్నామని బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు భాస్కర్, ప్రధాన కార్యద ర్శి పి.వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండ లంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బీసీ ఉపాధ్యా యులకు సంబంధించిన సభ్యత్వ నమోదు కార్య క్రమం చేపట్టారు. క్రిమీలేయర్ రద్దు చేయాలని, బీసీ రిజర్వేషన్లను 27శాతం నుంచి 52శాతానికి పెంచాలని వారు డిమాండ్ చేశారు. ప్రతిఒక్కరూ బీసీ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం పాటుపడాలని పేర్కొన్నారు. ఉపా ధ్యాయులంతా సంఘంలో సభ్యత్వం పొందాలని కోరారు. కార్యక్రమంలో మోహనాచారి, మండల అధ్యక్ష, కార్యదర్శులు వెంకటయ్య, సురేందర్, బి.రామేశ్వర్‌రావు, బచ్చన్న, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.



బీసీయూ సభ్యత్వం తీసుకుంటున్న ఉపాధ్యాయులు

సామర్థ్యాలను అభివృద్ధి పర్చుకోవాలి

తాడూరు: ప్రాథమిక స్థాయి విద్యార్థుల అభ్యసనాభివృద్ధి సామర్థ్యా లను అభివృద్ధిపర్చాలని స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డికోరారు. శుక్రవారం మండలంలోని చర్లతిర్మలాపురం ప్రాథమిక పాఠశాలను పరిశీలించి ఉపాధ్యాయులు, విద్యార్థులచే సామర్థ్యాలపై సమీక్షించారు. మధ్యాహ్న భోజనం ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారం నిర్వహించాలని సూచించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు రిజిస్టర్లను పరిశీలించి మౌలిక వసతుల కల్పన, విద్యాభివృద్ధిపై పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో హెచ్ఎం బీసీ. నర్సింహ్మ, ఉపా ధ్యాయులు గణేష్, వెంకటేశ్వర్‌రాచారి, బాషా, సీఆర్పీ నరేందర్, ఆంజనేయులు పాల్గొన్నారు.



భోజనాన్ని పరిశీలిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

న్యూస్ బాక్స్

టీ మాస్ జిల్లా సదస్సును జయప్రదం చేయాలి

నాగర్‌కర్నూల్ క్రైం: తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల ఐక్య వేదిక (టీ మాస్) జిల్లా సదస్సును జయప్రదం చేయాలని టీ మాస్‌జిల్లా నాయకులు దేశ్యనాయక్, ఆర్. శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రచార ఆటో జాతాను ప్రారంభించారు. సామాజిక తెలంగాణ సమగ్ర అభివృద్ధి కోసం టీమాస్ ఏర్పడిందని, వాటి ఆశయాలు, తెలంగాణ రాష్ట్రంలో 93 శాతంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల న్యాయం కోసం పోరాటం నిర్వహిస్తామ న్నారు. సామాజిక న్యాయ సాధనకు టీమాస్ ఫోరం ఆవిర్భావ సభను ఈ నెల 20న స్థానిక లహరి గార్డెన్స్‌లో నిర్వహిస్తున్నామని, సభకు ప్రజా యుద్ధ నౌక గద్దర్, గాయకులు విమలక్క, సీపీఎం రాష్ట్రకార్యదర్శి తమ్మినేని వీరభద్రం, జాన్ వెస్లీ, జేజీ రాజు, కంచె ఐలయ్య, ప్రముఖులు, కవులు హాజరవుతారని అన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు పి. పర్వతాలు, మధు, అశోక్, మల్లేష్, శివ, నాగరాజు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణలో కేంద్రం జాప్యం వీడాలి
– ఎమ్మార్పీఎస్ తాలుకా ఇన్‌చార్జి గడ్డం విజయ్

నాగర్‌కర్నూల్‌రూరల్: ఎస్సీ వర్గీకరణ చేయడంలో కేంద్ర ప్రభుత్వం జాప్యం వీడాలని ఎమ్మార్పీఎస్ తాలుకా ఇన్‌చార్జి గడ్డం విజయ్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమా వేశం నిర్వహించి మాట్లాడారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. అలా చేయని ఎడల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని అన్నారు. కార్యక్రమంలో నేతలు కావలి రామకృష్ణ, సత్యం, పరుశరాములు, భరత్, శివుడు, కాశీం, వెంకటయ్య పాల్గొన్నారు.

నాణ్యమైన గొర్రెలను అందించాలి

తెలకపల్లి: ప్రభుత్వం గొర్రెల కాపరులకు అందిస్తున్న గొర్రెలు నాణ్యతగా లేవని అఖిల భారత యాదవ మహాసభ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కాశన్న యాదవ్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం గొర్రెల కాప రులను ఆదుకుంటామని 20గొర్రెలు, పొట్టేలు అందిస్తామని చెప్పి నాణ్యత లేనివి ఇస్తున్నారని పేర్కొన్నారు. విత్తనం పొట్టేళ్లు అతి చిన్నవిగా ఉన్నా యని, దాని నుంచి గొర్రెలు ఉత్పత్తి కావటానికి చాలా సమయం పడ తుందన్నారు. పశువైద్యాధికారులు, దళారులు చిన్న గొర్రెలను ఇవ్వడం వల్ల కాపరులకు లాభం లేదని, నష్టమే జరిగే అవకాశం ఉందన్నారు.

లోకల్ వాయిస్

విద్యుత్ వైర్లు వేలాడుతున్నా స్పందించడం లేదు



నాగర్‌కర్నూల్‌రూరల్: మండలంలోని నల్లవ ల్లిలో విద్యుత్ వైర్లు వీధుల వెంట వేలాడు తున్నా అధికారులకు పట్టడం లేదు. వైరు లాగేటప్పుడు టైట్‌గా లాగి కట్టి ఉంటే ఈ పరిస్థితి ఇలా ఉండేది కాదు. గాలి వీచినప్పుడల్లా తీగలు జవ్వాడి జాయింట్ల వద్ద నిప్పులు కక్కుతున్నాయి. ఇప్పటికైనా స్పందించాలి.

– బాలపీరు, నల్లవల్లి

వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉండాలి



ప్రస్తుత ఖరీఫ్‌లో పత్తి పంటను ఆశిస్తున్న తెగుళ్ల నివారణకు రైతులకు వ్యవసాయాధికారు లు అందుబాటులో ఉండాలి. ప్రస్తు తం ఆకు ముడత తెగులు, రసం పీల్చే పురు గుల ఉధృతి అధికంగా ఉంది. తెగుళ్లను నివారించుకునే సలహాలను వ్యవసాయా ధికారులు అందించాలి.

– గౌస్, రైతు, అవురాసిపల్లి

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

శనివారం ఆగస్టు | 19 | 2017 సాక్షి

వాతావరణం

రానున్న 24 గంటల్లో మహారాష్ట్ర, తెలంగాణ, పశ్చిమ తీరప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కర్ణాటక, ఒడిశా ఛతీస్‌గఢ్, కేరళ, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో చిరుజల్లుల నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవోచ్చు. గుజరాత్, రాజస్తాన్, పంజాబ్, హరియాణాల్లో పొడి వాతావరణం ఉంటుంది.

మహబూబ్‌నగర్ వాతావరణం

గరిష్టం కనిష్టం
29.7°/24.5°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	37.8	29.0
కోల్‌కతా	31.8	29.0
బెంగళూరు	28.9	20.4
ముంబై	31.5	26.0
చెన్నై	34.1	22.2

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
చిత్తూరు	34.2/24.5	తాడేపల్లిగూడెం	29.4/24.7
తిరుపతి	34.2/24.5	విశాఖపట్నం	28.6/25.8
కడప	33.3/24.5	ఖమ్మం	28.1/19.6
నెల్లూరు	33.2/26.6	కాకినాడ	28.0/26.0
అనంతపురం	32.3/25.1	గుంటూరు	28.0/24.8
నల్లగొండ	31.2/25.6	మెదక్	27.8/21.8
ఒంగోలు	31.1/25.8	విజయవాడ	27.7/25.4
కర్నూలు	30.9/25.9	వరంగల్	27.6/24.5
మహబూబ్‌నగర్	29.7/24.5	ఆదిలాబాద్	27.0/22.6
శ్రీకాకుళం	29.5/25.5	కరీంనగర్	26.6/24.4
విజయనగరం	29.5/25.5	నిజామాబాద్	26.3/24.4
ఏలూరు	29.4/24.7	హైదరాబాద్	26.1/23.9
రాజమండ్రి	29.4/24.7	రంగారెడ్డి	26.1/23.9

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 ఈట్ అవుట్
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 సరదాగా కాసేపు
రా.08.30 బతుకు చిత్రం
రా.09.00 న్యూస్ 360
రా.09.30 జ్యాక్ బాక్స్
రా.10.30 మూవీ మ్యాటర్స్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.09.30 రాముడు భీముడు
మ.12.00 హరే రామ్
మ.03.00 సుబ్బు
సా.06.00 మురారి
రా.09.00 నేరస్థుడు



మూవీస్ నౌ
ఉ.07.00 అండర్ సీజ్ 2
ఉ.10.55 అండర్‌డాగ్
మ.02.45 మోడరన్ టైమ్స్
సా.04.30 ఫస్ట్ బ్లడ్
రా.09.00 శాన్ ఆండ్రియాస్




హెచ్‌బీవో
ఉ.06.00 టార్క్
మ.01.28 10,000 బి.సి.
మ.03.27 ఆర్మర్ ఆఫ్ గాడ్
రా.07.12 ద టక్సెడో
రా.09.00 ద అకౌంటెంట్



స్టార్ మూవీస్
ఉ.07.37 మెన్ ఇన్ బ్లాక్ 2
మ.12.18 ద అవెంజర్స్
మ.03.09 ఐరన్ మ్యాన్ 3
సా.05.51 కెప్టెన్ అమెరికా
రా.09.00 అవతార్



మా మూవీస్
ఉ.07.00 జ్యోతిలక్ష్మి
ఉ.09.00 ఆవారా
మ.12.00 ఎదురులేని మనిషి
మ.03.00 తూనీగ తూనీగ
సా.05.00 రఘువరన్ బీటెక్



జీ సినిమా
ఉ.08.03 ఘాతక్: ద డెస్ట్రాయర్
ఉ.09.55 యోధ నం.1
ఉ.10.59 చోరీ చోరీ చుప్‌కే చుప్‌కే
మ.02.30 మర్ద్
రా.11.30 దేరింగ్‌బాజ్ 2



పత్తిలో పిండినల్లి

- ఆదిలోనే నివారించకపోతే తీవ్ర నష్టం
- పొలం చుట్టూ ఉండే కలుపు మొక్కలతో పురుగు ఉధృతి
- ఆకుల్లోని రసం పీల్చి దిగుబడిపై ప్రభావం
- నివారణ చర్యలపై అలంపూర్ ఏడీఏ మహ్మద్ ఖాద్రీ సూచనలు, సలహాలు



పత్తిపంటను ఆశించిన పిండినల్లి తెగుళ్లు

అధికారి సలహా



మహ్మద్‌ఖాద్రీ, ఏడీఏ, అలంపూర్

అలంపూర్: పత్తి పంటల్లో ఆశించే చీడపీడల్లో పిండి నల్లి ప్రధానమైనది. పత్తి పంటను ఆశించిన పిండినల్లిని ఆదిలోనే నివారించకపోతే పంటకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తోందని అలంపూర్ ఏడీఏ మహ్మద్ ఖాద్రీ పేర్కొన్నారు. పిండినల్లి నివారణ చర్యలపై ఏడీఏ సూచనలు, సలహాలు ఆయన మాటల్లోనే..

ఆకుల్లోని రసాన్ని..

అలంపూర్ నియోజకవర్గంలో దాదాపు 50 వేల ఎకరాల్లో పత్తి పంటను సాగు చేశారు. ప్రస్తుతం సాగు చేసిన పత్తి పంటలో అక్కడక్కడ పిండినల్లి ఆశిస్తోంది. పిండినల్లి ఆశిస్తే కొమ్మల ఆకుల్లోన్ని రసాన్ని పీల్చేస్తోంది. దీంతో దిగుబడి తగ్గి భారీ నష్టాలను చవి చూడాల్సి వస్తోంది.

పురుగు ఆశిస్తుంది ఇలా..

వాతావరణం పొడిగా ఉండటం, ఉష్ణోగ్రత్త అధికంగా ఉండటం వలన నీరు ఇంకని భూముల్లో పంట సాగు చేయడం వలన పిండి నల్లి సులభంగా ఆశిస్తోంది. పొలం చుట్టూ వయ్యారి భామ, తుత్తర బెండ, గడ్డి చామంతి కలుపు మొక్కలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పురుగు ఉధృతి అధికంగా కనిపిస్తోంది. పిండి నల్లి పురుగుకు అధిక సంతానం ఉత్పత్తి చేసే గుణం ఉండటం వలన త్వరితగతిన వృద్ధి చెందుతాయి. పత్తి పండించే పొలాల్లో ఈ పురుగును సంహరించే మిత్ర పురులుగు లేకపోవడం వలన కూడా పురుగు ఉధృతికి కారణం.

నష్టపరిచేది ఇలా..

పిండి నల్లి పురుగుల చర్మం సున్నితంగా తెల్లగా ఉండి, మైనపు లాంటి పదార్థంతో కప్పబడి ఉంటుంది. తల్లి, పిల్ల పురుగులు గుంపులు గుంపులుగా ఆకుల అడుగు భాగం, కాండం లేత ఆకులపై, పిందెలపై చేరి రసం పీల్చడం ప్రారంభిస్తాయి. దీంతో ఈ భాగాలు రాలిపోతాయి. చెట్టు పెరుగుదల నిలిచిపోతుంది. కాయలు సరిగ్గా విచ్చుకోవు. విచ్చుకోన్న కాయల్లో గింజ నాణ్యత తగ్గుతుంది. ఈ పురుగులు తేనె లాంటి జిగురు పదార్థాన్ని విసర్జించడంతో మసి తెగులు వృద్ధి చెందుతుంది. దీంతో కిరణజన్య సంయోగక క్రియ జరగక కొమ్మలు వాడిపోయి వేలాడుతాయి. గండు చీమలు ఎక్కువగా ఆశిస్తాయి. ఈ పురుగులు ఆశించిన ప్రదేశాల్లో ఉన్న తేనెలాంటి పదార్థాన్ని తినడానికి గండు చీమలు తిరగడంతో కొమ్మలు ఎండిపోయి మొక్కలు నశిస్తాయి.

నివారణ చర్యలు..

ఈ పురుగు నివారణకు నువాన్ అనే మందును 1.5 మిల్లీలీటర్లతోపాటు ప్రొఫినోఫాస్ 1 మిల్లీలీటరు లీటరు నీటిలో కలిపి పురుగు ఆశించన వెంటనే పిచికారీ చేస్తే ఈ పిండినల్లిని సమర్థవంతంగా ఆరికట్టవచ్చును.

తిరుమల సమాచారం

తిరుమలలో శుక్రవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లూ నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు
సేవలు		
సహస్రదీపాలంకరణ సేవ	–	ఖాళీ లేవు
వసంతోత్సవం	–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	ఖాళీ లేవు



విత్తనోత్పత్తి వరి పంట పరిశీలన

తిమ్మాజిపేట (నాగర్‌కర్నూల్): మండలంలోని గోరిట గ్రామంలో శుక్రవారం మండల వ్యవసాయాధికారి శ్రీవాణి విత్తనోత్పత్తి వరిపంటను పరిశీలించారు. ఆర్ఎన్ఆర్ వరిరకం పంట విత్తనాన్ని రైతులే తయారు చేయడానికి ప్రభుత్వం సబ్సిడీపై గ్రామంలోని 30 మంది రైతులకు విత్తనాలు ఇచ్చిందన్నారు. వరి నాటి నెల రోజులు పూర్తికావడంతో ఆమె పరిశీలించారు. ప్రస్తుతం పంట చేను మంచిగా ఉందన్నారు. తెగుళ్ల సోకకుండా ఉండడానికి రైతులకు సస్యరక్షణ చర్యలు వివరించారు. ఈ ఏడాది నుంచి రైతులే తాము పండించిన వరి నుంచే విత్తనాలను తయారు చేసుకోవాలని సూచించారు. ఆమె వెంట మండల వ్యవసాయ విస్తరణాధికారులు సాయిరాం, సంతోష, గ్రామరైతు శేఖర్‌రెడ్డి తదిరతులున్నారు.




గోరిటలో వరి పంటను పరిశీలిస్తున్న ఏఓ తదితరులు

భవిష్యం

మేషం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఉద్యోగలాభం. కార్యసిద్ధి. ఇంటాబయటా అనుకూలం. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు నూతనోత్సాహం.

వృషభం: కొన్ని కార్యక్రమాలను వాయిదా వేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబ సమస్యలు. అనారోగ్యం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో కొద్దిపాటి గందరగోళం.



మిథునం: చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. కార్యసిద్ధి. పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. వ్యాపారాలు మరింత పుంజుకుంటాయి. ఉద్యోగులకు హోదాలు.

కర్కాటకం: పనుల్లో జాప్యం. ఆర్థిక లావాదేవీలలో నిరుత్సాహం. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. బంధువులతో మాటపట్టింపులు. వ్యాపార, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.

సింహం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. కుటుంబంలో శుభకార్యాలు. ఆకస్మిక ధనలాభం. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతి సూచనలు.

కన్య: ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఆలయాలు సందర్శిస్తారు. సంఘంలో ఆదరణ. వ్యవహారాలలో పురోగతి. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల పరిస్థితి.

తుల: ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో విభేదాలు. శ్రమాధిక్యం. పనుల్లో అవాంతరాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

వృశ్చికం: ప్రయాణాలు రద్దు. ఆర్థిక ఇబ్బందులు. అనారోగ్యం. కుటుంబసమస్యలు. ఇంటాబయటా ఒత్తిడులు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరుత్సాహం.

ధనుస్సు: నూతన పరిచయాలు. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. దైవదర్శనాలు. విందు వినోదాలు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళం తొలగుతుంది.

మకరం: సోదరులు,సోదరీలతో సఖ్యత. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల కలయిక. కార్యసిద్ధి. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

కుంభం: పనుల్లో ఆటంకాలు. రాబడికి మించి ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువుల నుంచి ఒత్తిడులు. వ్యాపార, ఉద్యోగాలు మందగిస్తాయి.

మీనం: ఎంతగా కష్టపడ్డా ఆశించిన ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు. ఆర్థిక లావాదేవీల్లో ఒడిదుడుకులు. సోదరులతో విభేదాలు. వ్యాపార, ఉద్యోగాలలో సమస్యలు.

– సింహంభట్ల సుబ్బారావు

గిరిజన బాలిక పర్వతారోహణ



కిలిమంజారో పర్వతారోహణలో సునీత బృందం

బాలానగర్ (జడ్చర్ల): మండలంలోని గౌతాపూర్‌కు చెందిన గిరిజన బాలిక సబావత్ సునీత ఈ నెల 14న ఆఫ్రికా ఖండంలోని కిలీమంజారో పర్వతాన్ని అధిరోహించింది. గౌతాపూర్ పంచాయతీ పరిధిలోని నమ్యతండాకు చెందిన శారద, సేవ్య దంపతులది నిరుపేద కుటుంబం. సునీత వనపర్తిలోని గిరిజన గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతుంది. ఈ నెల 14న గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మయ్య, పీఈటీ స్పందన ప్రోత్సాహంతో రాష్ట్ర క్రీడాధికారి రమేష్‌కుమార్ నేతృత్వంలో కిలీమంజారో పర్వతాన్ని అధిరోహించి ఈ ఘనత సాధించింది. ఎంతో ధైర్యంగా కిలీమంజారో పర్వతాన్ని అధిరోహించిన బాలికను శుక్రవారం మంత్రి లక్ష్మారెడ్డి తన నివాసంలో బాలికను ప్రత్యేకంగా అభినందించారు. ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించాలని ఆకాంక్షించారు. సునీత బాలానగర్ పేరును దేశవ్యాప్తంగా చాటిందని జెడ్పీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి అన్నారు. త్వరలో ఎవరెస్టు శిఖరం అధిరోహించాలని ఎంపీపీ భాగ్యమ్మ ఆకాంక్షించారు. త్వరలో సునీతను బాలానగర్‌లో సన్మానిస్తామని తహసీల్దార్ రాంబాయి తెలిపారు.

లక్ష్యంపై గురితప్పకుంటే విజయం తథ్యం



సునీతను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ తదితరులు

వనపర్తి రూరల్: లక్ష్యాన్ని నిర్దేశించుకొని గురితప్పకుండా సాధన చేస్తే విజయం తథ్యమని.. అందుకు ఈ పాఠశాలలో చదువుతున్న సబావత్ సునీతనే నిదర్శనమని గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మయ్య అన్నారు. ప్రపంచంలో ఎత్తైన కిలీమంజారో పర్వతాన్ని అధిరోహించి వనపర్తికి వచ్చిన సందర్భంగా సునీతను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గురుకులాల రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ సారథ్యంలో మట్టిలో మాణిక్యాలుగా విద్యార్థులు తయారు చేస్తున్నారని, గిరిజన గురుకుల క్రీడల అధికారి రమేష్ క్రీడలకు పెద్దపీట వేయడం వల్ల గురుకులాల విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించడం హర్షణీయమన్నారు. అనంతరం వైస్ ప్రిన్సిపాల్ శైలజ, ఉపాధ్యాయురాలు పార్వతమ్మ మాట్లాడుతూ పిల్లలు పుట్టినప్పటి కంటే ప్రయోజకులైప్పుడు ఎంతో ఆనందం కలుగుతుందని.. ఈ పాఠశాల అమ్మాయి కిలీ మంజారోను అధిరోహించడం సామాన్యమైంది కాదన్నారు. అనంతరం సునీత, ఆమె తండ్రిని ఘనంగా సన్మానించారు.

రెండు నెలల్లో ఉదండాపూర్ భూసేకరణ పూర్తి



భూ సేకరణకు సంబంధించిన రికార్డులు పరిశీలిస్తున్న ఆర్డీఓ

జడ్చర్ల టౌన్: మరో రెండు నెలల్లో పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతలలో భాగంగా నిర్మించనున్న ఉదండాపూర్ రిజర్వాయర్‌కు భూసేకరణ పూర్తి చేస్తామని మహబూబ్‌నగర్ ఆర్డీఓ లక్ష్మీనారాయణ తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో భూసేకరణపై తహసీల్దార్, ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా భూసేకరణ వేగవంతం చేయాలన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రిజర్వాయర్ కోసం వల్లూరు, ఉదండాపూర్ గ్రామాల్లో 3 వేల ఎకరాల భూమి సేకరించాల్సి ఉందన్నారు. వీటిలో వల్లూరులో 1,450 ఎకరాల లక్ష్యం ఉండగా 418 మంది రైతుల నుంచి 1,120 ఎకరాలు, ఉదండాపూర్‌లో 418 మంది రైతుల నుంచి 1,105 ఎకరాలు సేకరించామన్నారు. తహసీల్దార్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఉపకరణాల పంపిణీకి ప్రత్యేక శిబిరాలు

మహబూబ్‌నగర్ రూరల్: దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు, ఉపకరణాల పంపిణీ కోసం జిల్లాలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేస్తున్నట్లు జిల్లా మహిళా, శిశు సంక్షేమశాఖ అధికారి గోవిందరాజులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 23న నారాయణపేట మినీ స్టేడియంలో, 24న మహబూబ్‌నగర్ మోడ్రన్ హైస్కూల్‌లో ఆలింకో ఆధ్వర్యాన శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. అవసరమైన దివ్యాంగులు సదరం, ఆదాయం సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, రేషన్‌కార్డు జిరాక్స్ కాపీలు, మూడు ఫొటోలతో హాజరుకావాలని కోరారు.

త్రీ ఆర్స్ విజయవంతానికి సహకరిస్తాం

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లాలో త్రీఆర్స్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసేందుకు టీపీఆర్టీయూ తరపున కృషి చేస్తామని నాయకులు వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం డీఈఓ సోమిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దుంకుడు శ్రీనివాస్, మరికంటి బాల్‌రాజ్ మాట్లాడారు. ఇటీవల అవార్డు స్వీకరించిన డీఈఓకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీధర్, రఘు, శ్రీహరి, యాదయ్య పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణుల్లో చైతన్యం రావాలి

నారాయణపేట: అన్ని రంగాల్లో వెనుకబడిన విశ్వబ్రాహ్మణుల్లో చైతన్యం రావాల్సిన అవసరముందని సంఘం జిల్లా కన్వీనర్ వడ్ల శేఖరాచారి పిలుపునిచ్చారు. స్థానిక మహంకాళి మందిరంలో శుక్రవారం జరిగిన నారాయణపేట పట్టణ నూతన కార్యవర్గ ఎన్నికకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విశ్వబ్రాహ్మణుల కోసం ప్రభుత్వం రూ.200కోట్లు కేటాయించిందని తెలిపారు. అనంతరం పట్టణ నూతన అధ్యక్షులుగా జి.శ్యాంసుందర్‌చారి, గౌరవ అధ్యక్షులుగా సత్యనారాయణచారి, దేవానందచారి, ప్రధాన కార్యదర్శిగా వెంకటస్వామి, కోశాధికారి లక్ష్మణాచారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

'బతుకు తెలంగాణను సాధించుకుందాం'



సమావేశంలో మాట్లాడుతున్న రాములు

జడ్చర్ల: బంగారు తెలంగాణ సాధన మాటేమో కానీ తొలుత బతుకు తెలంగాణను సాధించుకుందామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఏ.రాములు పిలుపునిచ్చారు. స్థానిక టీఎన్జీ వోస్ భవన్‌లో ప్రజా సామాజిక సంఘాల ఐక్య వేదిక సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో రాములు మాట్లాడుతూ టీఆర్ఎస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని విమర్శించారు. అన్ని కులాల శ్రేయస్సు కోసం ఏర్పాటూన తెలం గాణ ప్రజా సామాజిక సంఘాల ఐక్యవేదిక(టీ–మాస్) ఫోరం సభ ఆదివారం మహబూబ్‌నగర్‌లో జరగనుందన్నారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దీప్లానాయక్, కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి జగన్, ఓబీసీ సెల్ నాయకులు బాలవర్ధన్, రజక సంఘం నాయకులు శ్రీనువాసులుతో పాటు నాగరాజు, కృష్ణ, ప్రభావతి పాల్గొన్నారు.

ఫిరాయింపులపైనే పాలకుల దృష్టి : చాడ



సమావేశంలో మాట్లాడుతున్న వెంకట్‌రెడ్డి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యల పరిష్కారం కన్నా రాజకీయ ఫిరాయింపులకే ప్రాధాన్యత ఇస్తున్నాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సేవ్ ధర్నా చౌక్ పేరిట ఈనెల 21వ తేదీన ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో సీపీఐ ఆధ్వర్యాన ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాగా, సీఎం ఆగస్టు 15న లక్ష ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పడం మరోసారి నిరుద్యోగులను మోసం చేయడమేనని ఎద్దేవా చేశారు.

ప్రజాసమస్యలపై రాజీ లేని పోరాటాలు

ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు నర్సింహులు, జిల్లా కార్యదర్శి రామకృష్ణ, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కొండన్న, నాయకులు సురేష్, నరేష్, బాలకిషన్, దేవదాస్ పాల్గొన్నారు.

హరితహారాన్ని విజయవంతం చేయాలి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్) : హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అటవీ శాఖ చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డన్ మనోరంజన్ అధికారులకు సూచించారు. హైదరాబాద్ నుంచి శుక్రవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులతో మాట్లాడారు. మొక్కలను విరివిగా నాటాలని, జిల్లా లక్ష్యమైన రెండు కోట్ల మొక్కలు కచ్చితంగా నాటేలా కార్యాచరణ రూపొందించుకోవాలని కోరారు. జిల్లాలో ఆర్అండ్‌బీ రోడ్ల గుర్తింపు ప్రక్రియపై ఆరా తీశారు. వీసీలో మహబూబ్‌నగర్ డీఎఫ్ఓ గంగారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

బాల్యవివాహాన్ని అడ్డుకున్న పోలీసులు

మద్దూరు (నారాయణపేట): మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక(15)ను ఇదే మండలంలోని ఖాజీపూర్ గ్రామానికి చెందిన యువకుడితో వివాహం జరిపేందుకు పెద్దలు ఏర్పాట్లు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు శుక్రవారం గ్రామానికి వెళ్లి పెళ్లిని అడ్డుకున్నారు. బాలిక, తల్లిదండ్రులను పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చి ఎస్ఐ శ్రీనివాసరావు కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం బాలికను చైల్డ్ వెల్ఫేర్ సిబ్బందికి అప్పగించారు.

మూడో రోజుకు చేరిన 'తపాలా' సమ్మె



ర్యాలీ నిర్వహిస్తున్న తపాలా ఉద్యోగులు

మహబూబ్‌నగర్ రూరల్: సమస్యలు పరిష్కరించాలనే డిమాండ్‌తో గ్రామీణ తపాలా ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం మూడో రోజుకు చేరింది. ఈ సందర్భంగా కోస్గి, కొడంగల్, రావలపల్లి, హస్నాబాద్, మద్దూరు, మహ్మదాబాద్, కుల్కచర్ల ఉప తపాలా కార్యాలయాల ఉద్యోగులు కోస్గి నుండి మహబూబ్‌నగర్ జిల్లా ప్రధాన తపాల కార్యాలయం వరకు మోటార్ సైకిళ్లపై ర్యాలీగా చేరుకున్నారు. అక్కడ ధర్నాతో పాటు వంటావార్పు నిర్వహించి తమ నిరసన తెలిపారు. గ్రామీణ తపాలా ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పింఛన్, ఇతర అలవెన్సులు ఇవ్వాలని ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.నర్సింహులు, శ్రీనివాసులు డిమాండ్ చేశారు. వెంకటేష్, రవికాంత్, బాల్‌రెడ్డి, విశ్వనాథ్, ఆంజనేయులు, వేణుగోపాల్ చారి, రహ్మత్ పాషా, వేణు పాల్గొన్నారు.

కారుణ్య నియమకాలు

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): జిల్లాలోని వివిధ శాఖల్లో పనిచేస్తూ మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల కింద శుక్రవారం పోస్టింగ్ ఇచ్చినట్లు సమాచారం. 12 మంది అభ్యర్థులకు జూనియర్ అసిస్టెంట్లుగా, ఎనిమిది మందికి అటెండర్లుగా వివిధ శాఖల్లో అధికారులు పోస్టింగ్‌ను ఇచ్చినట్లు సమాచారం.





నారాయణపేట రూరల్: ఒకరు లోక కళ్యాణం కాంక్షించి ఒకరు యజ్ఞం నిర్వహించగా.. మరొకరు సకాలంలో వర్షాలు కురిసి సమాజం సుభిక్షంగా ఉండాలని ప్రార్థనలు చేపట్టారు. ఒకే లక్ష్యంతో నారాయణపేటలోని ఇరు మతాల ప్రార్థనా మందిరాల్లో శుక్రవారం ప్రార్థనలు జరిగాయి. దయానంద్ విద్యామందిర్ పాఠశాలలో ఆర్యసమాజం ఆధ్వర్యాన మహాయజ్ఞం నిర్వహించగా, మాడ్రన్ స్కూల్ విద్యార్థులు వర్షం కోసం ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

ఆశలు ఆవిరి!


- కోయిల్‌సాగర్‌కు నిలిచిన నీటి సరఫరా
- ముదురుతున్న నారుమళ్లు
- ఆందోళనలో రైతన్న
- కరుణించని వరుణుడు

దేవరకద్ర: ఇటు వరుణుడు కరుణించక వర్షాభావ పరిస్థితులు అటు కోయిల్‌సాగర్‌కు జూరాల నుంచి వచ్చే నీటి సరఫరా నిలిచిపోవడంతో ఖరీఫ్ పంటలపై ఆశలు పెట్టుకున్న రైతన్నకు ఆశలు ఆవిరయ్యాయి. కోయిల్‌సాగర్ పాత ఆయకట్టు కింద ఉన్న 12వేల ఎకరాల భూముల్లో ఖరీఫ్ సీజన్ వరి పంటల సాగు సాగని పరిస్థితి ఏర్పడింది. ఈ ఏడాది జూన్ మూడో వారంలోనే జూరాలకు కృష్ణమ్మ తరలి రావడంతో కోయిల్‌సాగర్ ఎత్తిపోతల పథకాన్ని రన్ చేసి నీటి పంపింగ్ ప్రారంభించారు. వరదలు సకాలంలో రావడం వల్ల జూలైలోనే కోయిల్‌సాగర్ ప్రాజెక్టు నిండుతుందని రైతులు ఆశించారు. దీంతో ఖరీఫ్ సీజన్ పంటలు వేసుకోవడానికి జూన్ రెండో వారంలో రైతులు నారుమళ్ల కోసం తుకాలు(నారు) పోసుకున్నారు. జూలై మొదటి వారం తరువాత వరదలు తగ్గుముఖం పట్టడంతో జూరాల నుంచి పంపింగ్‌ను నిలిపివేశారు. తిరిగి ఆగస్టు మొదటి వారంలో మళ్లీ జూరాలకు వరదలు రావడంతో ఎత్తిపోతల పథకం పంపును రన్ చేసి నీటిని వదిలారు. పది రోజుల తరువాత జూరాలకు వరదలు తగ్గడంతో ఈ నెల 16నుంచి మళ్లీ నీటి విడుదలను నిలిపి వేశారు. ఇలా వరదలు కూడా వస్తు పోతుండడం వల్ల కోయిల్‌సాగర్ నిండకపోవడం, రైతులు వేసుకున్న నారమళ్లు ముదిరిపోవడంతో ఖరీఫ్‌లో వరిసాగు ప్రశ్నార్థకంగా మారింది.


చిన్నరాజమూర్‌లో ముదిరిన నారుమళ్లు

12అడుగులు పెరిగిన నీటి మట్టం

ప్రాజెక్టులో వేసవి తరువాత 7అడుగుల మేర ఉన్న నీటి నిల్వ ఉంది. జూన్‌లో వచ్చిన వరదల కారణంగా మొదటి విడతగా జూరాల నుంచి నీటిని విడుదల చేశారు. దాదాపు 25రోజుల తర్వాత జూలై మొదటి వారానికి 15అడుగులకు నీటి మట్టం పెరిగింది. తరువాత ఆగస్టు ప్రారంభంలో రెండో విడత నీటి విడుదల తరువాత 19అడుగుల వరకు నీటి మట్టం పెరిగింది. కేవలం ఎత్తిపోతల పథకం వల్ల ఇప్పటి వరకు 12అడుగుల నీరు ప్రాజెక్టులోకి చేరింది. వర్షాధారం కింద ప్రాజెక్టులోకి ఇప్పటివరకు చుక్క నీరు చేరలేదు. ప్రాజెక్టు గేట్ల స్థాయి వరకు 33అడుగులు కాగా, పాత అలుగు స్థాయి 27అడుగులుగా ఉంది. మరో 8అడుగుల నీరు చేరితే నీటి విడుదల సాధ్యం అయ్యేదని అధికారులు అంటున్నారు.


కోయిల్‌సాగర్‌లో 19అడుగులకు చేరిన నీటి మట్టం

వర్షాధారమే ఆదెరువు..

ప్రాజెక్టు 1954 నుంచి ఏడు దశాబ్దాలుగా వర్షాధారం కిందనే నిండే పరిస్థితి ఉండేది. ప్రతి ఏటా ఖరీఫ్‌లో ప్రాజెక్టు నిండితే రబీ సీజన్ పంటలకు నీటిని వదిలే వారు. మూడేళ్లుగా వర్షాభావ పరిస్థితుల కారణంగా ప్రాజెక్టుకు ఆధారంగా ఉన్న పెద్ద వాగు ప్రవహించడం లేదు. దీంతో వర్షాధారం కింద ప్రాజెక్టులోకి చుక్క నీరు చేరడం లేదు. కోస్గి, దౌల్తాబాద్, పరిగి, హన్వాడ తదితర ప్రాంతాలలో చెరువులు నిండి పెద్దవాగు ప్రవహిస్తే కోయిల్‌సాగర్ ప్రాజెక్టు నిండే అవకాశం ఉండేది.

మూడేళ్లుగా మారిన పరిస్థితి

తగినంత వర్షాలు కురవక కోయిల్‌సాగర్ ఎగువ ప్రాంతంలో ఉండే చెరువులు మూడేళ్లుగా నిండడం లేదు. దీంతో జూరాల ప్రాజెక్టు నుంచి ఎత్తిపోతల పథకం ద్వారానే నీటిని వదులుతున్నారు. 2015లో కోయిల్‌సాగర్ ఎత్తిపోతల పథకం కింద పంపులను ట్రయల్ రన్ చేసి మొదటి సారిగా ప్రాజెక్టును 27అడుగుల వరకు నింపారు. ఆ తరువాత 2016లో కోయిల్‌సాగర్ ఎత్తిపోతల పథకాన్ని అధికారికంగా ప్రారంభించి నీటిని వదిలారు. ఖరీఫ్‌లో ప్రాజెక్టు నీటితో పాటు వర్షాలు తోడు కావడంతో పంటలు పూర్తిస్థాయిలో గట్టెక్కాయి. తరువాత రబీ సీజన్‌లో చివరి తడికి నీరు లేక కొంత వరకు పంటలు ఎండిపోయాయి. ఈ ఏడాది ప్రాజెక్టులోకి తగినంత నీరు చేరక నీటి విడుదలపై డోలాయమాన పరిస్థితి ఏర్పడింది.

దిక్కుతోచని స్థితిలో రైతాంగం

కోయిల్‌సాగర్ ప్రాజెక్టు ఆయకట్టు రైతులు దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. గతంలో చిన్ననీటి తరహా నీటి పారుదల శాఖ పరిధిలో ఉన్నప్పుడు ప్రతి ఏటా రైతులు, ప్రజాప్రతినిధులతో అధికారులు ఐడీబీ సమావేశం ఏర్పాటు చేసి అందరి అభిప్రాయాలు తీసుకునే వారు. ప్రాజెక్టులో ఉండే నీటి నిల్వను బట్టి ఏ పంటలకు నీళ్లు వదలాలి అనే విషయాలు చర్చించి విడతల వారిగా నీటిని వదిలేవారు. ఇప్పుడు పరిస్థితి పూర్తిగా విరుద్ధంగా మారింది. మూడేళ్ల క్రితం ప్రాజెక్టును భారీ నీటిపారుదల శాఖ పరిధిలోకి చేర్చారు. కొత్తగా వచ్చిన అధికారులు ఆయకట్టు రైతులతో సమావేశాలు ఏర్పాటు చేయడంలేదు. కనీసం వారి అభిప్రాయాలు పరిగణలోకి తీసుకోవడం లేదు. జిల్లా స్థాయిలోనే అధికారులు నిర్ణయాలు తీసుకుంటు రైతులకు తీరని అన్యాయం చేస్తున్నారు.

ఖరీఫ్ పంటలకు వదలాలి



కోయిల్‌సాగర్ ప్రాజెక్టు కింద ప్రస్తుతం రైతులంతా వరినాట్లు వేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికే రెండునెలల క్రితం వేసిన నారుమళ్లు ముదిరిపోతున్నాయి. ఇలాంటి పరిస్థితిలో నీటిని వదిలితే అందరు నాట్లు వేసుకునే అవకాశం ఉంది.

– సత్యనారాయణ, మాజీ మార్కెట్ చైర్మన్, దేవరకద్ర

రైతులను ఆదుకోవాలి



కోయిల్‌సాగర్ నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలి. అప్పులు చేసి ఖరీఫ్ సాగు కోసం నారుమళ్లు సిద్ధం చేసుకున్నారు. ఇదే అదనుగా నీటిని వదిలితే వరినాట్లు పూర్తవుతాయి. తరువాత బోర్లు అడపా దడపా కురిసే వర్షాల వల్ల పంటలు గట్టెక్కుతాయి.

– గోవర్ధన్, రైతు, చిన్నరాజమూర్

ఎన్నికల్లో ఓడినా.. మొక్క గెలిచింది!

- ఎన్నికల ప్రచారంలో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం
- ప్రతి ఇంటి ఎదుట మొక్కనాటి ప్రచారం
- ఓడిపోయిన శ్రీశైలంను మరువని గ్రామస్తులు


ఓ ఇంటి ఎదుట పెరిగిన కొబ్బరిచెట్టు వద్ద శ్రీశైలం

ఎన్నికలంటే మద్యం, డబ్బులు పంచి ప్రచారం చేసే ప్రస్తుత తరుణంలో ఓ యువకుడు గత సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టాడు.. రాజమండ్రి నుంచి మొక్కలు తెప్పించి ప్రతి ఇంటి వద్ద మొక్కను నాటాడు. ఎన్నికల్లో ఓడినా.. చెట్టును చూసిన ప్రతిఒక్కరూ ఆ యువకుడిని గుర్తుంచుకుంటున్నారు.

భూత్పూర్(దేవరకద్ర): ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రంలో ప్రతి ఏటా ఆశించినంతగా వర్షాలు కురవక పోవడంతో కరువుతో రైతులు, తాగునీటి కోసం ప్రజలు విలవిలలాడుతున్నారు. దీంతో సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన మొదటి సంవత్సరంలోనే హరిత హారం కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభించారు. నేటికీ మూడేళ్లుగా ఈ పథకం విడతల వారిగా కొనసాగుతుంది. మండలంలో మూడేళ్లలో లక్షలాది మొక్కలు నాటితే 30శాతం మొక్కలు కూడా పెరిగిన దాఖలాలు లేవు. కాని మండల పరిధిలోని కప్పెట గ్రామానికి చెందిన శ్రీశైలం 2013లో సర్పంచ్ ఎన్నికల్లో అభ్యర్థిగా పోటీ చేశారు. ప్రచారంలో భాగంగా సామాన్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మద్యం, డబ్బులు పంపిణీ చేస్తే శ్రీశైలం మాత్రం విన్నూత్న ఆలోచనతో ప్రతి ఇంటికి మొక్కలను ఇవ్వాలని పట్టుదలతో రాజమండ్రి నుంచి 200మామిడి, 200కొబ్బరి మొక్కలు తెప్పించారు. ప్రతి మొక్కకు రూ.80లతో కొనుగోలు చేసి తెప్పించాడు. ఇంటింటికి తిరిగి తమకు ఓటు వేయాలని మొక్కను ఇచ్చి ఓటు అడగారు. సర్పంచ్ ఎన్నికల్లో మూడో స్థానంలో నిలిచి ఓటమి పాలయ్యాడు. కానీ మూడేళ్ల క్రితం నాటిన మొక్కలు నేడు ప్రతి ఇంటి ఆవరణలో పెరిగి మామిడి, కొబ్బరికాయలు కాస్తున్నాయి. ఓటమి పాలైనా కళ్లముందు కనిపించే మొక్కను చూసిన ప్రతి ఒక్కరూ తనను గుర్తించుకుంటున్నారని శ్రీశైలం సంతోషం వ్యక్తం చేస్తున్నాడు.



మామిడాకుల కోసం వెళ్తే..




గ్రామంలో మామిడి చెట్లు లేకపోవడం.. ఉన్నా ఒకరిద్దరి ఇంటివద్దకు మామిడాకుల కోసం వెళ్తే తిట్టి పంపేవారం. ఆనాడు పడిన బాధను గుర్తుకు తెచ్చుకుని గ్రామంలో 200ఇళ్లకు మామిడి, 200ఇళ్లకు కొబ్బరిచెట్లు ఇచ్చాను. 300మొక్కలు నేడు గ్రామంలో ప్రతి ఇంటి ముందు పెరిగాయి. ఓటమి పాలయినా.. చెట్టును చూసిన వారు నన్ను గుర్తించుకోవడం సంతోషంగా ఉంది.

– శ్రీశైలం, కప్పెట, భూత్పూర్ మండలం

చిత్రం.. పదిలం

నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

ఒక్కొక్క దృశ్యం చిత్రంగానే కళ్లకు కనిపిస్తుంది.. ఎన్నెన్నో అందాలతో వర్ణించడానికి వీలులేనంత ఆద్భుతంగా ఉంటా యి. ఒక మాటకంటే ఒక్క ఫొటో ఎంతో కాలం గుర్తుండిపోతుంది. ఓ మంచి ఫొటో చూడాలనే ఆసక్తిని కలిగిస్తుంది. ఆహ్లాదాన్ని పంచుతుంది. మధురమైన జ్ఞాపకాలను పదిల పరుచుకోవడానికి ఆ ఫొటో ఎంతో ఉపయోగపడుతుంది. నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా పలువురు తమ కెమెరాల్లో బంధించిన చిత్రాలు మీకోసం.. – సాక్షి నెట్‌వర్క్


ట్యూబ్‌లైట్‌లో గూడు కట్టుకున్న పిచ్చుక


శ్రీరంగపురం ఆలయంపై ఉదయిస్తున్న సూర్యుడు

దీవిపాన్ని తలపిస్తున్న గద్వాల జమ్ములమ్మ ఆలయం





బాతు ఆకారంలో కనిపిస్తున్న జిల్లేడు కాయలు



నమస్కారం చేస్తున్న ఉడత


పువ్వులో మకరందాన్ని పీల్చుతున్న సీతాకోకచిలుక


ఈత చెట్టుకు కొమ్మ కొమ్మన గూడు కట్టుకున్న పిట్టలు


గద్వాల రాజీవ్‌మార్గ్ రోడ్డులో విద్యుత్ స్తంభానికి బల్బుగా కనిపిస్తున్న సూర్యుడు


మదనాపురం మండలంలో వి ఆకారంలో కనిపించిన రైలుబండి


గద్వాలలో నీటి బిందువులతో ఆకట్టుకుంటున్న సాలీడు గూడు

అమ్మప్రేమ.. జీవనపోరాటం


నారాయణపేటలో దూడకు పాలిస్తున్న ఆవు.. అమ్మప్రేమకు నిదర్శనం


కొత్తకోట మండలంలో చంటిబిడ్డను ఎత్తుకుని బిందెలు అమ్ముతున్న మహిళ

కష్టం మరిచి కలిసి తిందాం


గోపాల్‌పేట మండలం ఎదుల గ్రామంలో దుక్కిదున్ని అలసిపోయి.. కలిసి భోజనం చేస్తున్న రైతులు

పోరుకు విపక్షాల సై

- కృష్ణా జలాల కోసం మూకుమ్మడి పోరు
- నేటి నుంచి 27వ తేదీ వరకు ఆందోళనలు
- పాలమూరు–రంగారెడ్డి నుంచి డిండికి నీటి తరలించాలన్న నిర్ణయంపై ఆగ్రహం
- ప్రభుత్వ తీరును తప్పుపడుతున్న ప్రతిపక్షాల నేతలు
- జిల్లాకు నష్టం జరగదని పేర్కొంటున్న 'గులాబీ' నాయకులు

సాక్షి, మహబూబ్‌నగర్:కరువు కాటకాలతో కొట్టుమిట్టాడే పాలమూరు ప్రాంత సాగునీటి వనరులపై అధికార, విపక్షాల నేతల నడుమ మాటల యుద్ధం నడుస్తోంది. కృష్ణా జలాల విషయంలో.. ముఖ్యంగా పాలమూరు–రంగారెడ్డి నుంచి డిండికి నీరు తరలించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ విపక్షాలన్నీ ఏకతాటిపైకి వచ్చాయి. పాలమూరు నుంచి డిండి నీటి తరలింపు చేస్తే తీవ్ర పరిణామాలుంటాయని ఓ వైపు హెచ్చరిస్తూనే.. ఈ అంశంపై ప్రజల్లో చర్చ జరిగేలా ఆందోళనలు చేపట్టేందుకు కార్యాచరణ రూపొందించాయి. ఈ మేరకు పాలమూరు అధ్యయన వేదిక, టీజేఏసీ ఆధ్వర్యంలో విపక్షాలు, ప్రజాసంఘాలు ఉమ్మడి కార్యాచరణ ప్రకటించాయి. అధికార పార్టీ నేతలను టార్గెట్ చేస్తూ శనివారం తొమ్మిది రోజుల పాటు అంటే ఆగస్టు 27 వరకు నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చాయి. ఇక మరోవైపు అధికార పార్టీ నేతలు సైతం రిటైర్డు ఇంజనీర్లతో హైదరాబాద్‌లో సమావేశం నిర్వహించి... డిండికి నీటి తరలింపుతో పాలమూరుకు ఎలాంటి నష్టం వాటిల్లదన్నారు. దీంతో ఉమ్మడి జిల్లాలో ఒక్కసారిగా వాతావరణం వేడెక్కింది.



పాలమురు అధ్యయన వేదిక, టీజేఏసీ ఆధ్వర్యాన ఇటీవల జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న నాయకులు, మేధావులు (ఫైల్)

సాగు నీటి వనరులు అంతంతే..

జిల్లా తలాపున కృష్ణా నది పారుతున్నా కొన్నేళ్లుగా సాగునీటి విషయంలో తీవ్ర అన్యాయం జరిగింది. దాదాపు వంద కిలోమీటర్ల మేర కృష్ణా నది పరివాహకం ఉన్నా రైతాంగానికి ప్రయోజనం అంతంతేనని చెప్పాలి. ఉమ్మడి పాలమూరు జిల్లాలో 45.55లక్షల ఎకరాల భూమి ఉన్నా.. వీటిలో సాగుకు యోగ్యమైనది 34.92లక్షల ఎకరాలుగా ఉంది. అయితే ప్రస్తుతం జూరాల, నెట్టెంపాడు, భీమా, కల్వకుర్తి, కోయిల్‌సాగర్ కింద కేవలం 5.17లక్షల ఎకరాల భూమే సాగవుతోంది. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు పూర్తయితే 7.5 లక్షల ఎకరాల భూమి మాత్రమే సాగులోకి రానుంది. దీంతో పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు మీదనే జిల్లా రైతాంగం ఆశలు పెట్టుకుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే జిల్లాలో మొత్తం ప్రాజెక్టుల కింద 12.98 లక్షల ఎకరాల భూమి సాగులోకి రానుంది.

చిక్కంతా నీటి మళ్లింపు వల్లే...

జిల్లాకు వరప్రదాయినిగా మారిన పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో ఆది నుంచి వివాదాలే తలెత్తుతున్నాయి. ఈ ప్రాజెక్టు పరిధిలో మొత్తం పాలమూరు జిల్లాలోనే నాలుగు రిజర్వాయర్లు నిర్మించనున్నారు. నార్లాపూర్, వట్టెం, ఏదుల, కర్వెన, ఉదండాపూర్ వద్ద ప్రభుత్వం రిజర్వాయర్లు నిర్మిస్తోంది. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతలకు 2,900 క్యూసెక్కుల కెపాసిటీ కలిగిన 8 పంపుల ద్వారా 60 రోజుల పాటు పంపింగ్ చేయనున్నారు. రెండు టన్నెళ్ల ద్వారా ప్రతీ రోజు 2 టీఎంసీల నీరు పంపింగ్ చేసా ్తరు. అయితే చిక్కంతా డిండికి నీటి తరలింపు వద్దే వచ్చింది. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు మధ్యలో నుంచి డిండికి ప్రతీ రోజూ 0.5టీఎంసీ నీటిని తరలించనున్నట్లు ప్రభుత్వం జీఓ జారీ చేసింది. దీంతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఈ నిర్ణయం తీసుకున్న అధికార పక్షంపై విపక్షాలన్నీ మూకుమ్మడిగా విరుచుకుపడుతున్నాయి.

అధికార పార్టీపై ఒత్తిడి..

డిండికి నీటి తరలింపు విషయంలో అధికార టీఆర్‌ఎస్ నేతలపై విపక్ష నేతలు మూకుమ్మడి దాడి చేస్తున్నారు. పాలమూరు ప్రాంతంలోని నిర్దేశిత ఆయకట్టుకు నీరందక ముందే మధ్యలో డిండికి నీటి తరలించాలని నిర్ణయం తీసుకోవడం వెనుక మతలబేమిటని ప్రశ్నిస్తున్నారు. రాజకీయ పార్టీలకు తోడు ప్రజాసంఘాలు కూడా తోడవడంతో ఒత్తిడి మరింత పెరిగింది. అంతే కాదు ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు మూకుమ్మడిగా సీఎం కేసీఆర్‌కు గతంలో రాసిన లేఖను ప్రస్తావిస్తున్నారు. టీఆర్‌ఎస్ నేతలు కూడా గతంలో డిండికి నీటి తరలింపును తీవ్రంగా వ్యతిరేకించినట్లు విపక్షనేతలు ప్రచారం చేస్తున్నారు. మధ్యలో నుంచి డిండికి నీటి తరలింపు చేపడితే.. కేఎల్ఐ ఆయకట్టుకు కూడా అడ్డంకులు ఎదురవుతాయని పేర్కొంటున్నారు. ముఖ్యంగా అచ్చంపేట ప్రాంతం తీవ్రంగా నష్టపోయే ప్రమాదముందని హెచ్చరిస్తున్నారు.

తిప్పికొడుతున్న టీఆర్‌ఎస్ నేతలు..

డిండికి నీటి తరలింపు వల్ల ఎలాంటి నష్టం ఉండదని అధికార టీఆర్‌ఎస్ నేతలు స్పష్టం చేస్తున్నారు. రిటైర్డు ఇంజనీర్లతో ఇటీవల హైదరాబాద్‌లో సమావేశం నిర్వహించి చర్చల అనంతరం ఎలాంటి నష్టం లేదని ప్రకటించారు. అందుకు సంబంధించిన గణాంకాలను వివరిస్తున్నారు. అంతేకాదు పంపింగ్ కెపాసిటీ పెంచి నిత్యం 2.5టీఎంసీల మేర పంపింగ్ చేయనున్నట్లు పేర్కొంటున్నారు. తద్వారా డిండికి 0.5 టీఎంసీ వెళ్లినా... ముందుగా నిర్ణయించినట్లు 2టీఎంసీలు యథావిధిగా పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు చేరనున్నట్లు చెబుతున్నారు. ఇలా ప్రతిపక్షాలు, అధికార పక్షం నేతల ప్రకటనలతో ఉమ్మడి జిల్లాలో వాతావరణం వేడెక్కింది.

రైల్వేబోగీల కర్మాగారం ప్రారంభం

- 150ఎకరాల్లో రూ.80 కోట్లతో నిర్మాణం
- ఏటా 600 బోగీల తయారీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ బీ.వీ.నాయక్

కృష్ణా(మాగనూర్): మహబూబ్‌నగర్ జిల్లా కృష్ణా మండల సరిహద్దు కర్ణాటక రాష్ట్రంలోని కడెయూర్, బాడీయాల్ గ్రామాల మధ్య ఏర్పాటు చేసిన రైల్వే బోగీల కర్మాగారాన్ని రైల్వే శాఖ మంత్రి సురేష్‌ప్రభు సెట్ కాన్ఫరెన్స్ ద్వారా శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో రాయచూర్ పార్లమెంట్ సభ్యుడు బీ.వీ.నాయక్, యాద్గీర్ కలెక్టర్, సికింద్రాబాద్ రైల్వే జీఎంలు పాల్గొని మాట్లాడుతూ.. ఈ ప్రాంతం అభివృద్ధి కోసం 150 ఎకరాల విస్తీర్ణంలో దాదాపు రూ.80 కోట్ల వ్యయంతో కర్మాగారాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఫ్యాక్టరీలో ఏటా 600 బోగీలు తయారవుతాయని చెప్పారు. కార్మాగారం ఏర్పాటు మూలంగా ఈ ప్రాంతం అన్నిరకాలుగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్మాగారం నిర్మాణంలో భాగంగా సాగు భూమిని కోల్పోయిన తమ కుటుంబాల్లో ఒకరు చొప్పున ఉద్యోగ అవకాశం కల్పించాలని స్థానికులు కొద్దిసేపు నిరసన తెలిపారు. ఇచ్చిన హామీ అమలుపై చర్యలు తీసుకోకపోవడం సరికాదని ఆందోళన వ్యక్తం చేశారు. పరిహారం ఇప్పించాలని కోరారు.

మైనార్టీ గురుకులాన్ని సందర్శించిన విజిలెన్స్ అధికారులు

నారాయణపేట: స్థానిక మైనార్టీ గురుకుల పాఠశాలను విజిలెన్స్ అధికారులు శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి రికార్డులను పరిశీలించారు. విజిలెన్స్ అధికారులు గులాంహుసెన్, ఎంఏ ఖుద్దూష్, నారాయణరావు బృందం పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనం, సౌకర్యాలు, వంటగది, పరిసరాలను పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తమకు చెప్పాలని సూచించారు. ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలు అర్థమవుతున్నయా లేదా అని అడిగారు. విద్యార్థుల హాజరు రిజిష్టరు, భోజనం వసతి రికార్డులు, ఉపాధ్యాయుల హాజరు రిజిష్టరు తదితర రికార్డులను పరిశీలించారు. పాఠశాలలో ఎవైనా ఇబ్బందులు ఉన్నాయా అని ప్రిన్సిపాల్ బాల నర్సింహస్వామిని అడిగి తెలుసుకున్నారు.

'సెర్ప్' ఉద్యోగుల సమ్మెబాట!

- మండల మహిళా సమాఖ్య ఆపరేటర్లు, అకౌంటెంట్లూ సిద్ధం
- మూగబోయిన కంప్యూటర్ సేవలు



మోకాళ్లపై కూర్చుని నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): డిమాండ్ల సాధనకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) మండల సమాఖ్యలో పనిచేస్తున్న అకౌంటెంట్ల్, కంప్యూటర్ ఉద్యోగులు నిరవదిక సమ్మెకు దిగారు. దీంతో మండల సమాఖ్యలో గురువారం నుంచి కంప్యూటర్లు మూ గబోయాయి. జిల్లా వ్యాప్తంగా ఆయా మం డల సమాఖ్యలో 59మంది నిరవదిక సమ్మెబాట పట్టారు. ఇందులో 20 మంది కం ప్యూటర్ ఆపరేటర్లు, 18 మంది అకౌంటెంట్లు, 21మంది అటెండర్లు ఉన్నారు. గ్రా మీణ ప్రాంతాల్లోని మహిళలను చైతన్యవం తం చేసి వారికి ఆర్థిక తోడ్పాటు అందించా లనే లక్ష్యంతో 2002 వెలుగు పథకంలో భా గంగా వీరిని నియమించారు. అనంతరం ఇందిరాక్రాంతి పథకం(ఐకేపీ) ప్రస్తుతం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్)గా మారింది. దీని ఆధ్వర్యంలో మహిళా సం ఘాలను ఏర్పాటు చేసి మహిళలకు రుణా లు ఇవ్వడం, మహిళాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించడం వంటి కార్యక్రమాలు చేపడుతున్నారు. మండల సమాఖ్యలో అధ్యక్షురాలు, కమ్యూనిటీ కోఆర్డినేటర్, గ్రామస్థాయిలో వీఓఏ కోఆర్డినేట్ చేసేందుకు మం డల స్థాయిలో ఏపీఎం విధులు నిర్వహిస్తున్నారు. మహిళలకు అందించే రుణాలు, వారు చెల్లించే విధానాన్ని చూసుకునేందుకు అకౌంటెంట్, ప్రతి గ్రామంలో మహిళా సం ఘాల రుణాలు, రికవరీ వంటి వివరాలను నమోదు చేసేందుకు ఒక కంప్యూటర్ ఆపరేటర్ పనిచేస్తున్నారు. 12ఏళ్లుగా అకౌంటెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లకు రూ.3 వేల నుంచి 8వేల వరకు మండల స్థాయిని బట్టి వేతనాలు ఇస్తున్నారు. ఈ మేరకు వేతనాలు పెంచాలనే డిమాండ్‌తో వారు సమ్మెకు దిగనున్నారు.

డిమాండ్లు..

సెర్ప్‌లో హెచ్‌ఆర్ పాలసీ వర్తింపజేయాలని, కనీస వేతనం రూ. 18,500 ఆరోగ్య భద్రత, ఆరోగ్యబీమా కల్పించాలని, హెల్త్ కార్డులు, మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు ఇవ్వాలని ఇతర సమస్యలు పరిష్కరించాలి.

నిరసన..

సెర్ఫ్ పరిధిలో పనిచేసే మండల సమాఖ్య ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలని జిల్లాకేంద్రం లోని ధర్నా చౌక్‌లో నిర్వహిస్తున్న ధర్నా రెండు రోజులుగా కొనసాగుతుంది. అందులో భాగంగా గురువారం మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వివిధ మండలాల నుంచి వచ్చిన ఉద్యోగులు ఆందోళనలో పాల్గొన్నా రు. కార్యక్రమంలో సంధ్య, మహేష్, కవిత, శంకన్న, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్లు పరిష్కరించాలి

12ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో ఇబ్బంది పడుతున్నాం. ఎన్నిమార్లు ప్రభుత్వానికి విన్నవించినా పట్టించుకోవడం లేదు. దీంతో నిరవధిక సమ్మెకు పూనుకున్నాం. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలి.

– ఎండీ.ఫరూక్,
సెర్ఫ్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు

నీరు తరలిస్తే యుద్ధమే..!

- డిండికి పాలమూరు నీటి తరలిస్తే ఒప్పుకునేదే లేదు..
- జిల్లా ప్రాజెక్టులపై సీఎం కేసీఆర్ వివక్ష
- బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు నాగం జనార్దన్‌రెడ్డి
- బీజేపీ కార్యాలయంలో నాగం పవర్‌పాయింట్ ప్రజెంటేషన్
- సమావేశానికి హాజరైన ఆరు జిల్లాల నేతలు


మాట్లాడుతున్న నాగం జనార్దన్‌రెడ్డి

సాక్షి, మహబూబ్‌నగర్: పాలమూరు ప్రాంతానికి కేటాయించిన కృష్ణా జలాలను ఇతర ప్రాంతాలకు తరలిస్తే తీవ్రంగా ప్రతిఘటిస్తామని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు నాగం జనార్దన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కరువు కాటకాలతో కొట్టుమిట్టాడే పాలమూరు ప్రాంతాన్ని ఎడారిగా మారుస్తామంటే చూస్తూ.. ఊరుకునేదిలేదన్నారు. బలవంతంగా డిండికి నీటి తరలించాలని చూస్తే టీఆర్‌ఎస్ నేతల బట్టలు ఊడుతాయంటూ మండిపడ్డారు. శుక్రవారం బీజేపీ కార్యాలయంలో ఉమ్మడి పాలమూరు ప్రాంతంలోని ఆరు జిల్లాలకు చెందిన పార్టీ నేతలు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో నీటి కేటాయింపులు, ప్రాజెక్టుల స్థితిగతులపై పార్టీ సీనియర్ నేత నాగం పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. అనంతరం ఆయన టీఆర్‌ఎస్ ప్రభుత్వ తీరును ఎండగట్టారు. నీటి కేటాంపుల విషయంలో సీఎం కేసీఆర్ పాలమూరు ప్రాంతానికి ద్రోహం తలపెడుతున్నారని దుయ్యబట్టారు. సమైక్య రాష్ట్రంలో ఆంధ్ర పాలకుల మాదిరిగానే.. స్వరాష్ట్రంలో కేసీఆర్ జిల్లాకు అన్యాయం చేస్తున్నారన్నారు. 2009లో రాజకీయభిక్ష పెట్టిన పాలమూరుకు.. తల్లిపాలు తాగి రొమ్ము గుద్దిన చందంగా ఇక్కడి నీటిని పక్క ప్రాంతాలకు తరలిస్తున్నారని విమర్శించారు. కోయిల్‌సాగర్, భీమా, నెట్టెంపాడు, కల్వకుర్తి కింద ఈ ఖరీఫ్‌లో 4.5లక్షల ఎకరాలకు నీరిచ్చినట్లు నిరూపిస్తే మెడకాయ మీద తలకాయ తీసేసుకుంటానని తెలిపారు. ఒక్క పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టులో రూ.2,500 కోట్ల అవినీతి జరిగిందని, ఆధారాలు తన వద్ద ఉన్నాయని పేర్కొన్నారు.

ప్రతి ప్రాజెక్టుకు సబ్‌కమిటీ..

ఉమ్మడి పాలమూరు ప్రాంత ప్రాజెక్టుల పరిరక్షణ కోసం పార్టీ ఆధ్వర్యంలో సబ్ కమిటీలు వేయనున్నట్లు నాగం పేర్కొన్నారు. త్వరితగతిన ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు సబ్ కమిటీల ద్వారా ఒత్తిడి తీసుకొస్తామన్నారు. కేఎల్ఐ పరిధిలోని దుందుభీ వాగుపై అక్విడెక్టు నిర్మించడానికి మూడున్నర ఏళ్లు పట్టిందని ఎద్దేవా చేశారు. ఇక నుంచి బంగారు తెలంగాణ బ్యానేను వదిలిపెట్టేదిలేదన్నారు. ప్రాజెక్టుల కింద ముంపునకు గురయ్యే ప్రాంతాలకు అందజేసే పరిహారం విషయంలో కూడా ప్రభుత్వం వివక్ష చూపుతోందన్నారు. మల్లన్నసాగర్ కింద గజ్వేల్‌లో తొండలు గుడ్లు పెట్టడానికి వీలుకాని భూములకు ఎకరాకు రూ.12లక్షలు ఇస్తున్నారని.. ఇక్కడి భూములకు మాత్రం రూ.3.5లక్షలు ఇస్తున్నారని దుయ్యబట్టారు. ఈ సందర్భంగా 'పాలమూరు–రంగారెడ్డి జిల్లాల రైతుల ప్రయోజనాలను కాపాడుదాం' పేరిట కరపత్రాలు విడుదల చేశారు. సమావేశంలో పార్టీ జిల్లాల అధ్యక్షులు మహబూబ్‌నగర్–పద్మజ, రంగారెడ్డి–నర్సింహారెడ్డి, వికారాబాద్–ప్రహ్లాదరావు, నాగర్‌కర్నూల్–శేఖర్ రెడ్డి, గద్వాల–శ్రీనివాస్‌రెడ్డి, వనపర్తి–ఎ.ప్రభాకర్‌రెడ్డి, సీనియర్‌నేతలు నాగూరావు నామాజీ, రావుల రవీంద్రనాథ్‌రెడ్డి, శాంతికుమార్, రజినీ, కొండన్న తదితరులు పాల్గొన్నారు.

సవాళ్లకు ఎప్పటికీ సిద్ధమే..


మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

అమరచింత(కొత్తకోట): కల్వకుర్తి ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి నిజానిజాలను గ్రహించి ఎదుటి వారిపై ఆరోపణలు, విమర్శలను చేయడం నేర్చుకోవాలని.. అర్థంపర్థంలేని విమర్శలు, సవాళ్లకు పాల్పడితే సహించేదిలేదని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కిష్టంపల్లిలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. వంశీచంద్‌రెడ్డి తనస్థాయిని మించి విమర్శలు చేయడం మానుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న సందర్భంలో యువజన కాంగ్రెస్ నాయకుడిగా పరిచయం చేసి పదవిని ఇప్పించింది ఎవరో తెలుసుకోవాలని హితవుపలికారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో కేవలం 70ఓట్లతో గెలుపొంది తననే విమర్శించే వ్యక్తిగా ఎదగడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజాధారణ, టీఆర్‌ఎస్‌పైనే ఉందన్న విషయాన్ని గ్రహించి టీఆర్‌ఎస్ ప్రభుత్వంలో చేరానని.. నియోజకవర్గ అభివృద్ధి కోసమే నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. కల్వకుర్తిలో అభివృద్ధి పనులు పక్కన పెట్టి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నిలబడి గెలిచి అప్పుడు ఎదుటివారిపై విమర్శలు చేయాలన్నారు. సమావేశంలో అమరచింత, నర్వ మండలాల టీఆర్‌ఎస్ అధ్యక్షులు ఎస్‌ఏ.రాజు, మహేశ్వర్‌రెడ్డి, మక్తల్ మార్కెట్ చైర్మన్ నర్సింహులుగౌడ్, కుర్మారెడ్డితోపాటు పలువురు పాల్గొన్నారు.

గౌడలు రాజకీయంగా బలోపేతం కావాలి


పాపన్నగౌడ్‌కు నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు

జెడ్పీసెంటర్ (మహబూబ్‌నగర్): గౌడ కులస్తులు రాజకీయంగా బలోపేతం కావాలని జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్ అన్నారు. గౌడ సేవా సమితి జిల్లాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తెలంగాణ చౌరస్తాలో పాపన్నగౌడ్ 367 జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గీత వృత్తిని నమ్ముకుని జీవనం సాగిస్తున్న గౌడలు రాజకీయంగా, ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు. గీత వృత్తి కులదైవ్యం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని, గీత వృత్తికి ఆరాధ్యుడని.. నిజాం కాలంలో గోల్కొండ ఖిల్లాను కట్టిన ఘనుడు పాపన్న అని తెలిపారు. అప్పట్లోనే గీత వృత్తిని కాపాడిన వ్యక్తి అని కొనియాడారు. గౌడ సేవ సమితి జిల్లా అధ్యక్షుడు రామన్‌గౌడ్ మాట్లాడుతూ.. పాపన్నగౌడ్ ఆశయ సాధనకు గౌడలు పాటుపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీజీఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణగౌడ్, గౌడ సంఘం మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, గోపీ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌గౌడ్, గౌడ సంఘం నాయకులు శ్రీధర్‌గౌడ్, కృష్ణయ్యగౌడ్, కుర్మయ్య, కుమార్, విజయ్, నారాయణ, శ్రీరాములు, కృష్ణయ్య పాల్గొన్నారు.

బీమా పేరిట రూ.వేల కోట్లు నష్టపోతున్న రైతులు


పీఎం పేషీని చూపుతున్న నరేందర్

ఉప్పునుంతల: ఏటా పంటల బీమా పేరిట రైతులు రూ.వేలకోట్లు నష్టపోతున్నారే తప్పా.. కరువు పరిస్థితుల్లో రైతులకు బీమా కంపెనీల నుంచి నష్టపరిహారం అందడంలేదని పీఏసీఎస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఆయన స్థానిక పీఏసీఎస్‌లో విలేకరులతో మాట్లాడారు. పంట రుణాలిచ్చే సమయంలో పంటలకు బీమా చేయించాలని కేంద్రం, రిజర్వ్‌బ్యాంకు బ్యాంకులకు నిబంధనలు విధించి కరువు సమయంలో పరిహారం అందించే విషయంలో ఎందుకు కృషి చేయడంలేదని ప్రశ్నించారు. 2015–16లో కేవలం ఉప్పునుంతల పీఏసీఎస్ నుంచి 3673 రైతులకు సంబంధించి నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీకి రూ.19లక్షలు ప్రీమియం డబ్బు చెల్లించారని.. ఆ ఏడాది కేంద్ర ప్రభుత్వం కరువు ప్రకటించి రూ.800కోట్లు రాష్ట్ర ప్రభుత్వానికి అందించినా రైతులకు మాత్రం అందలేదన్నారు. పరిహారం విషయంలో తాను పీఏసీఎస్ ద్వారా ప్రధాన మంత్రి పేషీకి, వ్యవసాయశాఖ కమిషనర్‌కు పలుమార్లు ఉత్తరాలు రాసినా ఫలితంలేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

కేఎల్ఐలో తొలగిన ప్రతిష్టంభన


కాల్వను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ నారాయణరెడ్డి

కల్వకుర్తి: కల్వకుర్తి ఎత్తిపోతల పనులలో ప్రతిష్టంభనలు తొలగుతున్నాయి. ఏడేళ్లుగా మండలంలోని సంజాపూర్ 138కిలోమీటర్ వద్ద కాల్వ నిర్మాణం జరగలేదు. అలాట్‌మెంట్‌ను ఇష్టానుసారంగా మార్చివేశారని ఆ పరిధిలోని రైతులు కోర్టుకెళ్లారు. దీంతో అక్కడ పనులు నిలిచిపోయాయి. ఇటీవలే పలుదఫాలుగా ఎమ్మెల్సీ నారాయణరెడ్డి రైతులతో చర్చించి నచ్చజెప్పడంతో ప్రతిష్టంభన తొలగింది. కొత్త జీఓ ప్రకారమే నష్టపరిహారం చెల్లిస్తామని రైతులకు హామీ ఇవ్వడంతోపాటు వారికి భరోసా కల్పించారు. దీంతో రైతులు వెనక్కి తగ్గారు. ఫలితంగా పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా పనుల పనితీరును ఎమ్మెల్సీ శుక్రవారం అక్కడికెళ్లి పరిశీలించారు. ప్రధాన సమస్యగా ఉన్న 138వ కిలోమీటరు వద్ద భూసేకరణ సమస్యను పరిష్కరించడంతోపాటు పనులు ప్రారంభం కావడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కల్వకుర్తి ప్రాంత రైతుల ప్రయోజనాల కోసం కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్సీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆయనవెంట జెడ్పీటీసీ అశోక్‌రెడ్డి, ఎంపీపీ రామేశ్వరమ్మ, వైస్‌ఎంపీపీ పర్వతాలుగౌడ్, వెంకట్రమణరెడ్డి, సురేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రమాకాంత్‌రెడ్డి, రైతులున్నారు.

పల్లెపల్లెకు కేంద్రం పథకాలు



మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆచారి

అచ్చంపేట రూరల్: కేంద్ర ప్రభుత్వం పథకాలను రాష్ట్ర ప్రజలకు సక్రమంగా అందకుండా టీఆర్‌ఎస్ ప్రభుత్వం అడ్డుకుంటోందని, బీజేపీ కార్యకర్తలు పల్లెపల్లెకు వెళ్లి కేంద్రం పథకాల గురించి వివరించాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.ఆచారి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని సింగారంలో బీజేపీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. కేంద్రం అమలు చేస్తున్న పథకాలను పల్లె ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత బీజేపీ కార్యకర్తలపై ఉందన్నారు. ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో దేశం అభివృద్ధి పథంలో నడుస్తోందన్నారు. కుల మతాలకతీతంగా ముందుకెళ్తోందన్నారు. సభను సీపీఎం, కాంగ్రెస్ నాయకులు అడ్డుకోవడానికి యత్నించగా కాసేపు ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. ఆచారి ఇరువురిని శాంతింపజేశారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు బీజేపీలో చేరారు. రాష్ట్ర అభివృద్ధి శాఖ కన్వీనర్ నరేందర్ రావు, గిరిజన మోర్చ జాతీయ కార్యవర్గ సభ్యుడు మంగ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

మద్య నిషేధం చేసే పార్టీకే ఓటు


మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీదేవి

భూత్పూర్(దేవరకద్ర): గ్రామగ్రామాన బెల్టుషాపు ద్వారా మద్యం విక్రయిస్తున్నా.. ప్రభుత్వం, పోలీసులు పట్టించుకోవడం లేదని చైతన్య మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీదేవి అన్నారు. శుక్రవారం మండలంలోని అమిస్తాపూర్‌లోని డ్వాక్రా భవనంలో చైతన్య మహిళా సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో సంపూర్ణ మద్యపానం చేసే వారికే మహిళలు ఓటు వేయాలని ఏకగ్రీవ తీర్మాణం చేశారు. గ్రామాల్లో తీవ్ర మంచినీటి ఎద్దడి ఉన్నా.. పట్టించుకునే వారులేరని, మద్యం మాత్రం బెల్టు షాపుల్లో ఫుల్‌గా దొరుకుతుందని ఆరోపించారు. యువత, కళాశాలకు వెళ్లే విద్యార్థులతోపాటు గ్రామస్తులు తాగడంతో కుటుంబ పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారవుతుందని.. మహిళలు ఆత్మక్షోభను అనుభవిస్తున్నట్లు విమర్శించారు. భూత్పూర్‌లోని జాతీయ రహదారిపై రెండు వైన్‌షాపులు ఉండటంతో వాహనదారులు ప్రమాదాలకు గురై మృత్యువాత, అంగవైకల్యం పాలవుతున్నారని.. కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో చైతన్య మహిళా సంఘం సభ్యులు మంగమ్మ, పావని, జయమ్మ, అరుణ, తదితర మహిళలు పాల్గొన్నారు.



నాగర్‌కర్నూల్‌లో
రవి: జయ జానకి నాయక
రామకృష్ణ: నేనే రాజు నేనే మంత్రి
రమణ: లై



పాఠశాలను సందర్శించిన ఎంఈఓ

తాడూరు: మండలంలోని ఎత్మతాపూర్ ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ డాక్టర్ టి.చంద్రశేఖర్‌రెడ్డి పరిశీలించారు. ఉదయమే విద్యార్థులతో ప్రార్థన నిర్వహించి ఉపాధ్యాయులకు పాఠ్యాంశాల బోధన, బీ–గ్రేడ్‌లో ఉన్న వారికి ఏ–గ్రేడ్‌లోకి తెచ్చేందుకు చేపట్టాల్సిన ట్రిపుల్ ఆర్ కార్యక్రమంపై వివరించారు.

వంటగది నిర్మాణానికి భూమిపూజ



తాడూరు: మండలంలోని సిర్సవాడ ప్రాథమిక పాఠశాల ఆవరణలో వంట గది నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ చేశారు. ఉపాధి హామీ ద్వారా ఒక్కో పాఠశాలకు రూ.2 లక్షల వంతున వంట గదుల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని ఎంపీడీఓ తెలిపారు. మంజూరైన నిధులతో భూమిపూజ కార్యక్రమం ప్రారంభించామని, మూడు నెలల్లో వంట గదుల నిర్మాణం పూర్తి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఏపీఓ చంద్రసిద్ధార్థ, ఈసీ రవిరాజు, పంచాయతీ కార్యదర్శి సునీత, సర్పంచ్ లింగమ్మ, గ్రామస్తులు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

పాపన్నకు ఘన నివాళి

- సర్దార్ సర్వాయి పాపన్నకు గౌడ సంఘాల ఆధ్వర్యంలో ఘననివాళి

కందనూలు: సర్దార్ సర్వాయి పాపన్న 367జయంతి వేడుకలను శుక్రవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ దగ్గర కూడలిలో నాగర్‌కర్నూల్ జిల్లా సంక్షేమ సంఘం అధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన నగరపంచాయతీ చైర్మన్ వంగ మోహన్ గౌడ్ మాట్లాడుతూ నాడు బడుగు బలహీన పీడిత వర్గాల కోసం నిరంతరం కృషిచేసిన తన జీవితాన్ని త్యాగం చేసిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. కార్యక్రమంలో మల్లయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రవీందర్‌గౌడ్, నాగరాజుగౌడ్, వంగ శ్రీనాథ్‌గౌడ్, నేతాజీగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి: సర్వాయిపాపన్న జయంతిని ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో గౌడ సంఘం నాయకులు సర్వాయి పాపన్న చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం మండల అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, బాలస్వామి, సీపీఎం మండల కార్యదర్శి గోపాస్ లక్ష్మణ్ మాట్లాడుతూ రాజ్యాధికారం ఎవరి సొత్తూ కాదని నిరూపించిన బహుజన వీరుడు, తెలంగాణలో తొలి బహుజన మహారాజు సర్దార్ సర్వాయి పాపన్న అన్నారు. దొరల దొర్జన్యాలను నిర్మూలించేందుకు 12వేల సకల సైన్యాన్ని రూపొందించారని అన్నారు. చాకలి సర్వాయి, మంగలి మాశన్న, కుమ్మరి గోవిందు, జక్కుల పెరుమాళ్లు, దూదేకుల సాహెబ్ ఉస్సేన్‌లతో బహుజన దండు కట్టి శివాసపురం కోట, సర్వాయిపేట, ఉస్నాబాద్‌కోట, జనగామ, నల్గొండ, కరీంనగర్, గోల్కొండ కోటను ఆక్రమించి రాజ్యపాలన సాగించిన ధీరుడు సర్వాయి పాపన్న అని అన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు ఆంజనేయులుగౌడ్, బాలస్వామిగౌడ్, గోపాస్ లక్ష్మణ్, విజయ్‌గౌడ్, వెంకటేష్‌గౌడ్, సుధాకర్, లచ్చగౌడ్, తదితరులు పాల్గొన్నారు.



తెలకపల్లిలో నివాళులర్పిస్తున్న నాయకులు



కందనూలులో నివాళి అర్పిస్తున్న నాయకులు

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట: సర్వాయి పాపన్న జయంతిని శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల గౌడ సంఘం నాయకులు అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్ర పటాన్ని ఉంచి ఆయన బీసీ, ఎస్సీల కోసం చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కవిత, కాంతయ్యగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

గ్రామ ఐక్య సంఘాలదే బాధ్యత

– శేఖర్, ఏపీఎం

నాగర్‌కర్నూల్‌రూరల్: మహిళా సంఘాల నిర్వహణ బాధ్యతను గ్రామ ఐక్య సంఘాలు తీసుకుంటే విజయవంతంగా కొనసాగించవచ్చని ఏపీఎం శేఖర్ శుక్రవారం 'సాక్షి'తో అన్నారు.

ప్రశ్న: మండలంలో మహిళా సంఘాల నిర్వహణ ఎలా ఉంది?

జవాబు: గ్రామాలలో మహిళా సంఘాల స్థితిగతులను ఎప్పటికప్పుడు మండల అధికారులు చూస్తూనే ఉన్నారు. గ్రామ ఐక్య సంఘాలు బాధ్యత తీసుకుంటే విజయవంతంగా ముందుకు తీసుకెళ్లవచ్చు.

ప్రశ్న: నగర పంచాయతీ ఆధ్వర్యంలో మహిళా సంఘాల నిర్వహణ ఎవరు చూస్తున్నారు?

జవాబు: నాగర్‌కర్నూల్ నగర పంచాయతీ ఆధ్వర్యంలో మహిళా సంఘాలను నగర పంచాయతీ అధికారులే చూస్తున్నారు.

ప్రశ్న: మహిళా సంఘాలకు ఎంత మేర రుణాలను ఇప్పించారు?

జవాబు: నిర్వహణ సక్రమంగా ఉన్న సంఘాలన్నింటికీ లక్ష నుంచి పది లక్షల వరకు రుణాలు అందేలా చూస్తున్నాం. ఇప్పటికే 30 సంఘాలకు పైగా రుణాలు అందేలా ప్రయత్నించాం. మిగతా సంఘాలకు ఆయా బ్యాంకు పరిధిలో అధికారులను రుణాలు ఇవ్వాలని కోరుతున్నాం.

ప్రశ్న: గతంలో రుణం తీసుకున్న మహిళా సంఘాలకు ప్రభుత్వం అందించిన పావలా వడ్డీ పంపిణీ జరిగిందా?

జవాబు: ప్రభుత్వం ఇచ్చిన పావలా వడ్డీని అన్ని సంఘాలకు వారి ఖాతాలోనే జమచేశాం. ప్రభుత్వం మహిళా సంఘాల పిల్లలకు ఏడాదికి అందిస్తున్న స్కాలర్‌షిప్‌లను కూడా వారి ఖాతాలో జమచేసేలా చూశాం. మున్ముందు సంఘాల విజయవంతానికి సమష్టిగా బాధ్యత తీసుకుంటున్నాం.

గుమ్మకొండలో రెవెన్యూ సదస్సు

తిమ్మాజిపేట: మండలంలోని గుమ్మకొండలో అధికారులు శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. తహసీల్దార్ సుదర్శన్‌రెడ్డి సమక్షంలో రైతుల నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. త్వరలో రైతుల భూముల వివరాలు ఈ పాస్‌బుక్‌లోకి మారుతుండడంతో రెవెన్యూ సదస్సుకు రైతులు దరఖాస్తులు చేసుకున్నారు. విరాసత్, పహాణీ, ఆర్‌ఓఆర్ వంటి వాటిని సరిచెయ్యాలని రైతులు ధరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రైతులకు సంబంధించిన భూముల వివరాలను సేకరించి ఆన్‌లైన్ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ అనిత పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యం

నాగర్‌కర్నూల్/తిమ్మాజిపేట: పోరాడి సాధించుకున్న తెలంగాణలో అన్ని వర్గాలను అభివృద్ధి చేయడమే టీఆర్‌ఎస్ ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన బిజినేపల్లిలోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం టీఆర్‌ఎస్ పార్టీ మండల కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన మండలాధ్యక్షులు గంగన మోని కుర్మయ్య, మిగతా కమిటీతో ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రభుత్వం నుంచి ఆయా పథకాల ద్వారా లబ్ధిదారులకు మంజూరయిన చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ వెంకటయ్య, వైస్ చైర్మన్ కుర్మయ్య, ఎంపీపీ రాములు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూలు పూర్తి

తాడూరు: మండలకేంద్రంతోపాటు ఆయా గ్రామాల యువతీ, యువకులు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఉపాధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఏపీజీవీబీ మేనేజర్ దామోదర్‌రెడ్డి, ఎంపీడీఓ కె.చంద్రశేఖర్‌రెడ్డి, ఈఓపీఆర్డీ సురేందర్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ శివకుమార్ లబ్ధిదారులకు ఇంటర్వ్యూకు సంబంధించిన విషయాలపై అవగాహన కల్పించి ఆయా యూనిట్లకు చేసుకున్న దరఖాస్తు వివరాలను పరిశీలించి ఇంటర్వ్యూ నిర్వహించారు. మొత్తం 9 యూనిట్లకు గానూ 116మంది దరఖాస్తు చేసుకోగా 113మంది హాజరైనట్లు వారు తెలిపారు.

రుబెల్లా వ్యాక్సినేషన్ పరిశీలన



టీకాల పంపిణీని పరిశీలిస్తున్న జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ సాయినాథ్‌రెడ్డి

– జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి

తిమ్మాజిపేట: మండలంలో రూబెల్లా వ్యాక్సినేషన్‌ను శుక్రవారం జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ సాయినాథ్‌రెడ్డి పరిశీలించారు. మండల కేంద్రంలోని శాంతినికేతన్ పాఠశాలలో వైద్యులు ఇస్తున్న వ్యాక్సిన్‌ను పరిశీలించారు. అనంతరం ఆస్పత్రిలో విలేకరులతో మాట్లడారు. జిల్లా వ్యాప్తంగా 2లక్షల 70వేల 432మంది, 9నెలల నుంచి 15సంవత్సరాలలోపు బాలబాలికలు ఉన్నట్లు గుర్తించామన్నారు. వారందరికీ సెప్టెంబర్ 23వరకు రుబెల్లా టీకాలను ఇవ్వనున్నట్లు తెలిపారు. మీజిల్స్, రుబెల్లా వ్యాధులు ప్రాణాంతకమైన వ్యాధులన్నారు. గ్రామాలలో ప్రజలు వీటిని తేలికగా తీసుకుంటారన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మంజులవాణి, ఫార్మసిస్ట్ బాలరాజు, సూపర్‌వైజర్లు సురేందర్‌రెడ్డి, గౌస్ ఉన్నారు.

ఆస్పత్రిని తనిఖీ చేసిన డీఎంహెచ్‌ఓ

తిమ్మాజిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిని శుక్రవారం ఇన్‌చార్జ్ డీఎంహెచ్‌ఓ సుధాకర్‌లాల్ తనిఖీ చేశారు. ఉదయం ఆస్పత్రికి వచ్చిన ఆయన రికార్డులను పరిశీలించారు. సమయానికి ఆస్పత్రికి రాని సిబ్బందిపై చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. రుబెల్లా టీకాలను మండలంలోని 9నెలల నుంచి 15సంవత్సరాలు ఉన్న ప్రతి ఒక్కరికి వెయ్యాలన్నారు. సిబ్బంది తీరు మార్చుకోవాలని, విధులకు సక్రమంగా హాజరు కావలన్నారు. ఆయన వెంట డాక్టర్లు మంజులవాణి, సూపర్‌వైజర్లు సురేందర్‌రెడ్డి, గౌస్‌ఉన్నారు.

సీబీఎఫ్‌సీ నూతన చైర్మన్‌గా నియమితులైందెవరు?



ఎన్. విజయేందర్‌రెడ్డి
సబ్జెక్టు నిపుణులు,
హైదరాబాద్.





మాదిరి ప్రశ్నలు

1. ఐక్యరాజ్య సమితి సాధారణ సభ నూతన అధ్యక్షుడిగా ఎవరు ఎన్నికయ్యారు? (ఆయన 2017 సెప్టెంబర్‌లో బాధ్యతలు చేపట్టనున్నారు)
   1) మిరోస్లావ్ లాజ్ కాక్ (స్లావేకియా)
   2) జాన్ కానన్ (చెక్ రిపబ్లిక్)
   3) హారీ హోల్కేరీ (ఫిన్లాండ్)
   4) రజాలీ ఇస్మాయిల్ (మలేసియా)
2. 2017 ఆగస్టు 11న సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) నూతన చైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?
   1) నరేంద్ర కోహ్లీ 2) ప్రసూన్ జోషి
   3) శ్యాం బెనగల్ 4) వివేక్ అగ్నిహోత్రి
3. 2017 జూన్‌లో ప్రసార భారతి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో)గా ఎవరు నియమితులయ్యారు?
   1) రాజీవ్ సింగ్ 2) సునీల్ అలఘ్
   3) శశిశేఖర్ వెంపటి
   4) అశోక్ కుమార్ టాండన్
4. 2017 జూన్ 2న నిర్వహించిన సెయింట్ పీటర్స్‌బర్గ్ ఇంటర్నేషనల్ ఎకనమిక్ ఫోరమ్‌కు అతిథి దేశంగా కింది వాటిలో దేన్ని ఆహ్వానించారు?
   1) అమెరికా 2) జపాన్
   3) భారత్ 4) సింగపూర్
5. 2017 జూలై 1న టెడ్రోస్ అధనోమ్ గెబ్రేసస్ ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆయన ఏ దేశానికి చెందినవారు?
   1) నైజీరియా 2) ఇథియోపియా
   3) ఈజిప్ట్ 4) అల్జీరియా
6. 2017 మేలో ఫోర్బ్స్ మేగజైన్ విడుదల చేసిన టాప్ టెన్ గ్లోబల్ కన్స్యూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీల జాబితాలో స్థానం దక్కించుకున్న ఏకైక భారతీయ కంపెనీ ఏది?
   1) రిలయన్స్ కేపిటల్
   2) ఇండియా బుల్స్ 3) హెచ్‌డీఎఫ్‌సీ
   4) బజాజ్ కేపిటల్
7. ఫోర్బ్స్ టాప్‌టెన్ గ్లోబల్ కన్స్యూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీల జాబితాలో అగ్రస్థానం దక్కించుకున్న కంపెనీ?
   1) అమెరికన్ ఎక్స్‌ప్రెస్
   2) వీసా 3) మాస్టర్ కార్డ్
   4) కేపిటల్ వన్ ఫైనాన్షియల్
8. భారత్‌లో అత్యంత పొడవైన ధోలా–సాదియా వంతెనను (9.15 కి.మీ.) ఏ నదిపై నిర్మించారు?
   1) గంగ 2) గోదావరి
   3) నర్మద 4) బ్రహ్మపుత్ర
9. ఏటా ఏప్రిల్ 24వ తేదీని ఏ దినంగా నిర్వహిస్తారు?
   1) జాతీయ బాలికా శిశు దినోత్సవం
   2) సివిల్ సర్వీసెస్ దినోత్సవం
   3) జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం
   4) జాతీయ సాంకేతిక దినోత్సవం
10. 2017 మేలో 'డేన్ డేవిడ్ పురస్కారం' ఏ భారతీయ శాస్త్రవేత్తకు లభించింది?
   1) శ్రీనివాస్ కులకర్ణి
   2) సందీప్ చక్రబర్తి
   3) సోమ్‌నాథ్ భరద్వాజ్
   4) తను పద్మనాభన్
11. 2017 మేలో ఇరాన్ అధ్యక్షుడిగా రెండోసారి ఎవరు ఎన్నికయ్యారు?
   1) ఇబ్రహీం రైసీ 2) అహ్మదీ నెజాద్
   3) హసన్ రౌహానీ 4) అబ్దుల్ హమీద్
12. ఐక్యరాజ్యసమితి 2011-2020 దశాబ్దాన్ని ఏ విధంగా గుర్తించింది?
   1) అక్షరాస్యత దశాబ్ది
   2) జీవ వైవిధ్య దశాబ్ది
   3) పేదరిక నిర్మూలన దశాబ్ది
   4) నిరాయుధీకరణ దశాబ్ది
13. కేవలం ఐదు రోజుల వ్యవధిలో ప్రపంచంలోనే ఎత్తైన ఎవరెస్ట్ శిఖరాన్ని రెండుసార్లు అధిరోహించిన తొలి మహిళగా చరిత్ర సృష్టించిన పర్వతారోహకురాలు ఎవరు?
   1) అరుణిమా సిన్హా 2) బచేంద్రి పాల్
   3) సంతోష్ యాదవ్ 4) అన్షు జంసేన్‌పా
14. 2017 మేలో కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) వెల్లడించిన గణాంకాల ప్రకారం ఆదాయ వృద్ధిరేటులో అగ్రస్థానంలో నిలిచిన రాష్ట్రం?
   1) గుజరాత్ 2) పశ్చిమబెంగాల్
   3) ఆంధ్రప్రదేశ్ 4) తెలంగాణ
15. 44వ జీ 7 సదస్సును 2018లో ఏ దేశంలో నిర్వహిస్తారు?
   1) ఫ్రాన్స్ 2) జర్మనీ
   3) కెనడా 4) జపాన్
16. సూపర్ కాప్‌గా పేరొందిన కేపీఎస్ గిల్ ఇటీవల మరణించారు. ఆయన ఏ రాష్ట్ర మాజీ డీజీపీ?
   1) రాజస్థాన్ 2) జమ్ము–కశ్మీర్
   3) హరియాణా 4) పంజాబ్
17. అమెరికాలో అప్పీళ్ల కోర్టు న్యాయమూర్తిగా ఇటీవల నియమితుడైన భారతీయ అమెరికన్ ఎవరు?
   1) రో ఖన్నా 2) రాజా కృష్ణమూర్తి
   3) అమూల్ థాపర్
   4) వివేక్ మూర్తి
18. హిందూ మహాసముద్రంలో చాగోస్ దీవుల పై ఏ రెండు దేశాల మధ్య దీర్ఘకాలికంగా ఆధిపత్య పోరు కొనసాగుతోంది?
   1) చైనా, జపాన్
   2) మాల్దీవులు, ఫ్రాన్స్
   3) శ్రీలంక, ఫ్రాన్స్ 4) మారిషస్, యూకే
19. 2017 మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో భారత్‌లో అత్యంత లాభదాయక ప్రభుత్వ రంగ సంస్థ ఏది?
   1) ఐఓసీ 2) ఓఎన్‌జీసీ
   3) హెచ్‌పీసీఎల్ 4) బీపీసీఎల్
20. 2016-17లో ప్రైవేట్ రంగ కంపెనీల్లో అత్యధిక లాభదాయక కంపెనీ ఏది?
   1) టీసీఎస్ 2) రిలయన్స్ ఇండస్ట్రీస్
   3) విప్రో 4) ఇన్ఫోసిస్
21. జామియా మిలియా ఇస్లామియా విశ్వవిద్యాలయం తొలి మహిళా చాన్స్‌లర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
   1) సునయన సింగ్ 2) మీరా కుమార్
   3) నజ్మా హెప్తుల్లా 4) మీనాక్షి లేఖి
22. జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ చైర్మన్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
   1) రాంశంకర్ కథేరియా
   2) ఎల్. మురుగన్ 3) కె. రాములు
   4) యోగేంద్ర పాశ్వాన్
23. మరియానో రజోయ్ ఏ దేశ ప్రధాని?
   1) ఫ్రాన్స్ 2) ఇటలీ
   3) స్పెయిన్ 4) ఇజ్రాయెల్
24. గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని ఏ హైకోర్టు సూచించింది?
   1) కేరళ హైకోర్టు
   2) అలహాబాద్ హైకోర్టు
   3) గుజరాత్ హైకోర్టు
   4) రాజస్థాన్ హైకోర్టు
25. 70వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రతిష్టాత్మక 'పామ్ డీ ఓర్' పురస్కారాన్ని 'ది స్క్వేర్' చిత్రం గెలుచుకుంది. ఈ సినిమా ఏ దేశానికి చెందింది?
   1) ఇరాన్ 2) దక్షిణ కొరియా
   3) స్వీడన్ 4) పోలాండ్
26. 2016-17లో స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) ఎంత శాతంగా నమోదైంది?
   1) 7.1 2) 7.5
   3) 8.1 4) 8.2
27. 2017 జూన్ 1న పారిస్ వాతావరణ ఒప్పందం నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించిన దేశం ఏది?
   1) చైనా 2) అమెరికా
   3) జర్మనీ 4) మెక్సికో
28. తమిళనాడులో కుడంకుళం అణు విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలోని 5, 6 యూనిట్ల నిర్మాణానికి ఇటీవల ఏ దేశం అంగీకరించింది?
   1) ఫ్రాన్స్ 2) యూకే
   3) జపాన్ 4) రష్యా
29. ఏ దేశ ప్రధాని అధికార నివాస భవనాన్ని 'మంకోలా ప్యాలెస్' అని పిలుస్తారు?
   1) కెనడా 2) అర్జెంటీనా
   3) ఐస్‌లాండ్ 4) స్పెయిన్
30. 2017 జూన్ 1న 18వ భారత్ – రష్యా వార్షిక సదస్సును రష్యాలోని ఏ నగరంలో నిర్వహించారు?
   1) మాస్కో 2) వ్లాదివోస్తోక్
   3) సెయింట్ పీటర్స్‌బర్గ్
   4) ఎకాతెరిన్‌బర్గ్
31. 2018 డిసెంబర్‌లో ఐక్యరాజ్య సమితి వాతావరణ మార్పు సదస్సును ఏ దేశంలో నిర్వహిస్తారు?
   1) పోలాండ్ 2) దక్షిణాఫ్రికా
   3) కొలంబియా 4) పెరూ
32. అమెరికాలో నిర్వహించిన 2017 స్క్రిప్స్ నేషనల్ స్పెల్లింగ్‌బీ పోటీల్లో విజేతగా నిలిచిన భారత సంతతికి చెందిన బాలిక?
   1) శ్రీనిధి గోపాల్ 2) అనన్య వినయ్
   3) కావ్య శివశంకర్
   4) మీరా దెథియా
33. 2017 మేలో మాస్కో గ్రాండ్ ప్రి చెస్ టోర్నమెంట్‌ను గెలుచుకున్న క్రీడాకారుడెవరు?
   1) పెంటేల హరికృష్ణ (భారత్)
   2) పీటర్ స్విడ్లర్ (రష్యా)
   3) అనీష్ గిరి (నెదర్లాండ్స్)
   4) డింగ్ లీరెన్ (చైనా)
34. 2017 ఫెడరేషన్ కప్ ఫుట్‌బాల్ టైటిల్‌ను ఏ జట్టు గెలుచుకుంది?
   1) బెంగళూరు ఎఫ్‌సీ
   2) మోహన్ బాగాన్
   3) చర్చిల్ బ్రదర్స్ 4) చెన్నై సిటీ
35. 2017 మేలో నాలుగు దేశాల వన్డే టోర్నీలో ఏ దేశ మహిళా క్రికెట్ జట్టు విజేతగా నిలిచింది?
   1) దక్షిణాఫ్రికా 2) ఇంగ్లండ్
   3) భారత్ 4) ఆస్ట్రేలియా
36. 2017 సంవత్సరానికి 'సియట్ ఇంటర్నేషనల్ క్రికెట్ ఆఫ్ ది ఇయర్' అవార్డు గెలుచుకున్న భారత క్రీడాకారుడెవరు?
   1) విరాట్ కోహ్లీ
   2) రవిచంద్రన్ అశ్విన్
   3) రవీంద్ర జడేజా 4) చెతేశ్వర్ పుజార
37. 2017 మేలో మాల్దీవుల్లో నిర్వహించిన దక్షిణాసియా బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచిన జట్టు?
   1) నేపాల్ 2) భారత్
   3) బంగ్లాదేశ్ 4) శ్రీలంక
38. 2017 మేలో మొనాకో గ్రాండ్ ప్రి ఫార్ములా వన్ టైటిల్‌ను ఎవరు గెలుచుకున్నారు?
   1) సెబాస్టియన్ వెటెల్
   2) కిమీ రైకోనెన్
   3) లూయిస్ హామిల్టన్
   4) నికో రోస్‌బర్గ్
39. 2017 సుదిర్మన్ కప్ బ్యాడ్మింటన్ మిక్స్‌డ్ టీమ్ చాంపియన్‌షిప్ విజేత?
   1) చైనా 2) ఇండోనేసియా
   3) దక్షిణ కొరియా 4) భారత్
40. స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన పృథ్వీ–2 క్షిపణిని ఇటీవల భారత సైన్యం విజయవంతంగా పరీక్షించింది. ఈ క్షిపణి ఎన్ని కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించగలదు?
   1) 350 కి.మీ. 2) 500 కి.మీ.
   3) 700 కి.మీ. 4) 290 కి.మీ.

సమాధానాలు

1) 1	2) 2	3) 3	4) 3	5) 2
6) 3	7) 1	8) 4	9) 3	10) 1
11) 3	12) 2	13) 4	14) 4	15) 3
16) 4	17) 3	18) 4	19) 1	20) 2
21) 3	22) 1	23) 3	24) 4	25) 3
26) 1	27) 2	28) 4	29) 4	30) 3
31) 1	32) 2	33) 4	34) 1	35) 3
36) 2	37) 2	38) 1	39) 3	40) 1

స్వతంత్ర భారత తొలి మంత్రి వర్గం

ఇటీవల భారత్ 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకొంది. ఈ సందర్భంగా స్వతంత్ర భారత్‌లో తొలి కేబినెట్ మంత్రులు, వారు నిర్వహించిన శాఖలను పరిశీలిద్దాం.

1947 ఆగస్టు 15న జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా 14 మందితో కూడిన కేబినెట్ ఏర్పడింది.

జవహర్ లాల్ నెహ్రూ: ప్రధానమంత్రి, విదేశీ వ్యవహారాలు, కామన్వెల్త్ వ్యవహారాలు, శాస్త్రీయ పరిశోధన
సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్: ఉపప్రధాని, హోం, సమాచార ప్రసార శాఖ, రాష్ట్రాలు
రాజేంద్రప్రసాద్: ఆహారం, వ్యవసాయ శాఖ
మౌలానా అబుల్ కలాం ఆజాద్: విద్యాశాఖ
జాన్ మతాయ్: రైల్వే, రవాణా శాఖ
సర్దార్ బల్దేవ్ సింగ్: రక్షణ శాఖ
జగ్జీవన్ రామ్: కార్మిక శాఖ
సి.హెచ్. బాబా – వాణిజ్యం
రఫి అహ్మద్ కిద్వాయ్: కమ్యూనికేషన్స్
రాజ్‌కుమారి అమృత్ కౌర్: ఆరోగ్యం
బి.ఆర్. అంబేడ్కర్: న్యాయశాఖ
ఆర్.కె. షణ్ముఖం చెట్టి: ఆర్థిక శాఖ
శ్యామప్రసాద్ ముఖర్జీ: పరిశ్రమలు
ఎన్.వి. గాడ్గిల్: గనులు, ఇంధనం

The synonym of Evidence is:



K. Lalitha Bai
Subject Expert

MODEL QUESTIONS

Directions (Q.No. 1 - 5): Read each sentence to find out whether there is any grammatical mistake /error in it. The error, if any, will be in one part of the sentence, mark the number of that part with error as your answer. If there is 'No error', mark (5) as your answer.

1. The arbitrary manner in which the Radcliffe Award drew up (1)/ the border lead to confusion and chaos (2)/ in determining what would be India (3)/ and what would be Pakistan. (4)/ No error (5)

2. The Central government has asked all firms to sell (1)/ Smartphone handsets in the country to share details of the processes they follow (2)/ to ensure there is no possibility (3)/ of data thefts or leakages from their devices. (4)/ No error (5)

3. The students of Tamil Nadu feel that the recent ordinance of the State government (1)/ to exempt Tamil Nadu from NEET this year (2)/ was merely political bargaining chip (3)/ which would affect the lives and careers. (4)/ No error (5)

4. The most frightening aspect of malnutrition (1)/ is that it was likely (2)/ to cause permanent damage (3)/ to the brain. (4)/ No error (5)

5. This summary highlight (1)/ some information (2)/ already included (3)/ in the prospectus. (4)/ No error (5)

Directions (Q.No. 6-10): Rearrange the following six sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.

A) Five minutes from the Golden Temple, the Town Hall now houses the memories and history of the life and times that scarred two nations as they were born.

B) In the massively disruptive event that was the splitting of India and Pakistan in 1947.

C) August 17, 2017, is when the Museum begins its formal existence, for it is 70 years to the date that the process of partition was announced in 1947, rendering millions homeless and nationless overnight.

D) A strange amnesia and loss and lack of memory appear to be partly addressed by the Partition Museum, now formally open in Amritsar.

E) The trauma has diminished in memory for newer generations of Indians and Pakistanis even as it continues to be a life changing, nightmare inducing thought for those who lived through it.

F) Eighteen million lives were disrupted, people died, women were raped, plundered, displaced, and in many cases, dehumanized.

6. What is the FIRST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

7. What is the THIRD sentence after rearrangement?
1) A 2) B 3) C 4) E 5) F

8. What is the FOURTH sentence after rearrangement?
1) A 2) B 3) D 4) E 5) F

9. What is the FIFTH sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

10. What is the LAST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

Directions (Q.No 11-15): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/ set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

11. The ____ of the museum have now received ____documents.
1) curators, ample
2) caretakers, deficit
3) warden, surplus
4) steward, additional
5) guardian, extra

12. A parade of prominent Republicans and US ally Britain also ____ Trump, leaving him increasingly ____after his comments on Tuesday.
1) censure; remote
2) chided; lonely
3) scolded; inaccessible
4) reproach; secluded
5) rebuked; isolated

13. He would face ____ action for ____ in anti-party activities if he goes ahead with his protest.
1) stern, inviting
2) disciplinary; indulging
3) rigorous; propagating
4) violent; performing
5) necessary; getting

14. The Indian Medical Association has sent a three-member team to ____the BRD hospital ____and submit a report.
1) probe; irregularity
2) examine; victims
3) investigate; fatalities
4) inspect; loss
5) study; wounds

15. The speaker ____ his presentation by narrating jokes.





1) invigorated 2) vitalized
3) fatigued 4) exhausted
5) delivered

Directions (Q.No. 16 - 20) Read the following passage carefully and answer the questions given below it. Certain words have been printed in bold to help you locate them while answering some of the questions.

Given the widespread acceptance of the image of the ocean depths as **serene** and undisturbed, it is surprising that researchers initially greeted the **evidence** for powerful deep-sea storms and dynamic currents with disbelief. The earliest arguments in support of the **existence** of such powerful deep-sea currents were based on models of ocean circulation derived from hydrodynamic theory. Because the density of cold water is greater than that of warm water, cold water tends to sink. Thus, near the poles, the chilly water sinks, in theory, this sinking should create powerful, regular deep-sea currents flowing from the poles toward the warm equatorial regions.

16. The topic narrated in the passage is about ____
1) Ocean circulation
2) Corroboration
3) Deep sea currents
4) Theory of dynamics
5) Oceanography

17. Which statement is true according to the passage?
a) Deep-sea storms and dynamic currents came as a rude shock to the researchers.
b) Earlier arguments in support were ruled out.
1) Only a 2) Only b
3) Both a & b 4) Neither a nor b
5) Either a or b

18. The synonym of Evidence is:
1) Induction 2) Seduction
3) Procrastination 4) Stimulation 5) Confirmation

19. The antonym of Serene is:
1) Bustling 2) Tranquil
3) Pristine 4) Immaculate
5) Content

20. The antonym of Existence is:
1) Reality 2) Survival
3) Continuation
4) Extinction 5) Fossil

Directions: (Q.No. 21- 25) Which of the phrases (1), (2), (3), and (4) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct? If there is no error mark (5) No correction required as your answer.

21. Devotees of Salman Rushdie's maintained that his writing has all the qualities found in the highest order of Indian writers.
1) Rushdie's maintained that his writing have
2) Rushdie's maintained that his writing had
3) Rushdie maintained that his writing has
4) Rushdie maintained that his writing had
5) No correction required

22. Drinking milk enriched with vitamin D may significantly reduce the risk of rickets and also aid for sufferers of heart disease.
1) reduce risk of rickets and aid for
2) reduces the risk of rickets and also aid for
3) reduce the risk of rickets and aid
4) reduce the risk of rickets and aid for
5) No correction required

23. Many of these environmentalists proclaim to save nothing less than the planet itself.
1) to save nothing lesser than
2) that they are saving nothing lesser than
3) to save nothing less
4) that they save nothing less than
5) No correction required

24. Generally, in the fine print of insurance documents lies the clauses that make a fool out of the gullible consumer.
1) lies the clause that make a fool
2) lie the clauses that makes a fool
3) lie the clauses that make a fool
4) lies the clauses that makes fools
5) No correction required

25. The expedition did not enter the Himalayas because it believed that to do it endangers the team and might cause fatal injuries.
1) doing so would endanger
2) to do it is endangering
3) doing is endanger
4) doing it endangers
5) No correction required

Directions (Q.No. 26-35): In the following passage there are blanks, each of which has been numbered. These numbers are printed below the passage and against each, five words/ phrases are suggested, one of which fits the blank appropriately. Find out the appropriate word/ phrase in each case and mark your answer.

The Union Cabinet has ___ (26) a new policy for expanding and___ (27) metro rail services in cities across India. This is the first such policy document ____(28) by the Centre ___ (29) metro rail operations began in Delhi in 2002. The 14-page document approved on Wednesday has seven key points, of which the ___ (30) significant is the one on funding pattern. The policy gives a ___(31) boost to private players by making private participation __(32) for all the three funding options - be it a public-private partnership (PPP) model with central ___(33) under the Viability Gap Funding scheme of the Finance Ministry, a grant ___(34) the Centre under which 10% of the project cost would be given as a lump sum, or a 50:50 ___(35) sharing model between the Central and State governments.

26. 1) approved 2) accepted
3) standard 4) agreed
5) official

27. 1) adapting 2) regulating
3) flexible 4) variable
5) changing

28. 1) prepared 2) arranged
3) equipped 4) organized
5) ready

29. 1) while 2) for 3) as
4) since 5) from

30. 1) many 2) most 3) much
4) very 5) all

29. 1) robust 2) tough 3) big
4) strong 5) healthy

32. 1) binding 2) enforced
3) forced 4) compelling
5) mandatory

33. 1) assurance 2) supervision
3) prejudice 4) assistance
5) forceful


34. 1) of 2) for 3) with
4) from 5) since

35. 1) partner 2) equity
3) associate 4) pair
5) just

KEY

1) 2	2) 1	3) 3	4) 2	5) 1
6) 4	7) 2	8) 4	9) 1	10) 3
11) 1	12) 5	13) 2	14) 3	15) 1
16) 3	17) 1	18) 5	19) 1	20) 4
21) 4	22) 3	23) 4	24) 3	25) 1
26) 1	27) 2	28) 1	29) 4	30) 2
31) 3	32) 5	33) 4	34) 4	35) 2

ఈ రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



నాన్నా చెప్పవా?

శనిగ్రహపు వలయాలు ఎంత మందంగా ఉంటాయి?




మన సౌరమండలంలో భూమి తరువాత చాలా అందంగా కనిపించే గ్రహం శనిగ్రహమని కొందరు అంటుంటారు. ఈ గ్రహపు అందమంతా దీని వలయాల్లోనే ఉంది అనడంలో సందేహం లేదు. సౌరమండలంలో రెండవ అతి పెద్ద గ్రహమైన శని సూర్యుడి నుంచి సుమారు 887 కోట్ల మైళ్ల దూరంలో ఉంది. ఇది సూర్యుడి చుట్టూ ఒక పరిభ్రమణం పూర్తిచేయడానికి 291/2 సంవత్సరాల సమయం తీసుకుంటుంది. ఈ గ్రహపు వ్యాసం74,000 మైళ్లు. అది మన భూమి వ్యాసంకన్నా 9 రెట్లు ఎక్కువ. 95 భూగోళాల ద్రవ్యరాశితో ఉండే ఈ మహా గ్రహానికి సైజుకి తగినట్లుగానే 60కి పైగా ఉపగ్రహాలు కూడా ఉన్నాయి. శని గ్రహం చుట్టూ ఈ ఉపగ్రహాలేగాక ... ఓ చిన్న గులకరాయి సైజు మొదలుకొని ఓ పెద్ద ఇల్లంత సైజు దాకా ఉండే లక్షలాది శకలాలు కూడా పరిభ్రమిస్తూ ఉన్నాయి. గిర గిరా తిరుగుతూ ఉండే ఈ శకలాలన్నీ కలసి మనకు అందమైన వలయాల్లాగా కనిపిస్తుంటాయి. శని గ్రహం చుట్టూ కనిపించే ఈ వలయాల్లోని ఖగోళ శకలాలు అడ్డంగా 1,70,500 మైళ్లదాకా వ్యాపించి ఉంటే, నిలువుగా కేవలం 10 మైళ్ల మందంతో మాత్రమే ఉన్నాయి. గతంలో ఎన్నడో శని గ్రహానికి చెందిన ఉపగ్రహాల్లో రెండు గాని, లేదాఅంతకన్నా ఎక్కువగాని పరస్పరం ఢీ కొట్టుకోవడం వల్ల ఈ శకలాలు రూపొంది ఉండవచ్చని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.



ఇక్కడ వస్తున్న వ్యక్తి పౌండ్ నుండి బయటకు వచ్చే దారి చూపండి.


కింద ఇచ్చిన బొమ్మను రెండవ భాగం పూరించండి.



మీకు తెలుసా?



ఢాకా నగరంలో చదరపు కిలోమీటర్‌కు 44,500 జనసాంద్రత ఉంటుంది. ఈ భూమిపై అత్యంత రద్దీగా ఉండే నగరం ఢాకా



ఈజిప్టుకన్నా సూడాన్‌లో ఎక్కువ పిరమిడ్‌లు ఉన్నాయి



ఆస్తిని కాపాడుకోవడంకోసం ఎవరినైనా చంపడానికి టెక్సాస్‌లో చట్టం అనుమతిస్తుంది

గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పక్కన ఇచ్చిన గళ్లలో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.


root	k	r	l	i	z	a	r	d	z
hike	r	n	e	k	c	i	h	c	g
nail	e	d	q	a	h	i	z	z	n
lizard	k	a	x	e	s	z	k	d	o
donkey	c	x	m	e	c	t	n	o	y
crayon	a	s	s	k	a	o	a	n	a
chicken	r	r	u	i	n	o	i	k	r
cracker	c	e	w	h	w	r	l	e	c
	k	f	o	r	x	q	u	y	d

దారి చూపండి

క్యారట్ లోపలి నుంచి గేటు బయటికి రావడానికి అక్కడ ఉన్న మూడు దారుల్లో నుండి ఏ దారిలో రావాలో దారి చూపండి.



అంకెలు కలపండి.. రంగులు వేయండి



మకరందం... జుర్రేస్తాం



కొల్లాపూర్: తుమ్మెదలు, సీతాకోకచిలుకలు వివిధ పూల నుంచి మకరందాన్ని జుర్రుకుంటున్నాయి. వర్షాకాలంలో వివిధ రకాల పూలు విరభూస్తాయి. ఏడాదికి ఒక్కసారి పూసే పూలంటే వీటికి ఎంతో ఇష్టం. వాటి మకరందాన్ని అమృతంలాగా లాగేస్తున్నాయి.

2.25కోట్ల చేపపిల్లల పెంపకం

నాగర్‌కర్నూల్‌టౌన్: 2017–18 సంవత్సరానికి జిల్లాలో పలు చెరువుల్లో 2.25కోట్ల చేప పిల్లలు వేయనున్నట్లు కలెక్టర్ ఈ.శ్రీధర్ తెలిపారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో మత్స్య, నీటి పారుదల, పంచాయతీరాజ్ అధికారులతో మత్స్యశాఖపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఒక భారీ ప్రాజెక్టులో 66 లక్షలు, ఐదు చిన్న ప్రాజెక్టుల్లో 16.035లక్షలు, 130శాఖాపరమైన ట్యాంకుల్లో 60.47లక్షలు, 1276 గ్రామ పంచాయతీ చెరువుల్లో 69.67 లక్షలు, మొత్తం 2.25కోట్ల చేపపిల్లలు పెంచేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మత్స్యకారులు కూడా కొంతమేర పెంచే అవకాశం ఉందని, వీటి ద్వారా జిల్లాలో రూ.10కోట్ల మేర ఆర్జించడానికి ఉందన్నారు. మత్స్యకారులు మాత్రమే వీటిని సద్వినియోగం చేసుకునేలా ఆ శాఖాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో మత్స్యశాఖ ఏడీ నాగులు, డీఐఓ గోవిందు, డీపీఓ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

25లోగా శ్మశాన వాటికలు, డంపింగ్ యార్డుల స్థలాలు గుర్తించాలి

శ్మశాన వాటికలు, డంపింగ్ యార్డులకు గ్రామాల్లో ఈనెల 25లోగా స్థలసేకరణ చేపట్టాలని కలెక్టర్ శ్రీధర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్మశాన వాటికలు, డంపింగ్ యార్డులకు గ్రామాల్లో స్థలం దొరకడం లేదని రెవెన్యూ అధికారులు చెప్పడం సరికాదన్నారు. ఈనెల 25లోగా అన్ని గ్రామాల్లో శ్మశాన వాటికలు, చెత్తవేయడానికి డంపింగ్ యార్డులు గుర్తించి, నివేదికలు అందించాలని ఆదేశించారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌లకు సంబంధించి దరఖాస్తులు 15రోజులకు మించి పెండింగ్‌లో ఉంచరాదన్నారు. కల్యాణ లక్ష్మికి 2019 దరఖాస్తులకు రాగా ఆర్డీఓల వద్ద 301, తహసీల్దార్ల వద్ద 624, ట్రెజరీ కార్యాలయంలో 298 పెండింగ్‌లో ఉన్నాయని, షాదీ ముబారక్‌లో ఆర్డీఓల వద్ద 19, తహసీల్దార్ల వద్ద 58, ట్రెజరీలో 25 పెండింగ్‌లో ఉన్నాయని, వీటిని వెంటనే క్లియర్ చేయాలన్నారు. సమావేశంలో జేసీ సురేందర్‌కరణ్, డీఆర్వో మధుసూదన్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్

బతుకమ్మ చీరల పంపిణీకి లబ్ధిదారులను ఎంపిక చేయాలి

సెప్టెంబర్ నెలలో పేద మహిళలకు పంపిణీ చేసే బతుకమ్మ చీరలు దుర్వినియోగం కాకుండా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని కలెక్టర్ ఈ.శ్రీధర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. చౌకధరల దుకాణాల వారీగా వీఆర్వో, వీఆర్‌ఏ, పంచాయతీకార్యదర్శి, డీలర్, మహిళా సంఘాల సభ్యులతో గ్రామాల్లో కమిటీ ఏర్పాటు చేసి ఫుడ్ సెక్యూరిటీ కార్డుల ఆధారంగా అర్హత కలిగిన మహిళలకే చీరలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లో అనర్హులకు పంపిణీ గానీ, దుర్వినియోగం చేయడం గానీ జరిగితే సంబంధిత రెవెన్యూ అధికారులను బాధ్యులను చేయాల్సి వస్తుందన్నారు. ముందుగానే అర్హుల జాబితా రేషన్‌షాపుల వారీగా సిద్ధం చేసుకుని ప్రతిపాదనలు పంపాలన్నారు. రేషన్ దుకాణాల వారీగా తేదీలు కేటాయించి పంపిణీలో ఇబ్బందులు ఏర్పడకుండా చూడాలని ఆదేశించారు.

21నుంచి అధికారులు, ఉద్యోగులకు శిక్షణ

నాగర్‌కర్నూల్‌టౌన్: జిల్లాలోని అధికారులు, ఉద్యోగులకు ఈనెల 21 నుంచి ఈ–లెర్నింగ్ పద్ధతిలో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని కలెక్టర్ ఈ.శ్రీధర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ, జిల్లా ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో ఈనెల 21 నుంచి 23 వరకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉద్యోగ విధులు, నిబంధనలు, ప్రభుత్వ కార్యక్రమాల్లో పద్ధతులు తదితర అంశాలపై ఈ శిక్షణ తరగతులుఉంటాయని, 21న మధ్యాహ్నం 2 గంటల నుంచి మొదటి బ్యాచ్‌లో అందరు జిల్లా స్థాయి అధికారులు, డీఆర్వోలు, ఆర్డీఓలు, ప్రభుత్వ డిగ్రీ, జూనియర్, పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపాళ్లకు శిక్షణ ఉంటుందని తెలిపారు. 22న ఉదయం 9గంటల నుంచి రెండో బ్యాచ్‌లో తహసీల్దార్లు, ఎంపీడీఓ, విద్యాధికారులు, వ్యవసాయాధికారులతో పాటు తిమ్మాజిపేట, వెల్దండ, వంగూరు మండలాలకు చెందిన అందరు గజిటెడ్ హెచ్‌ఎంలు, 23న ఉదయం 9గంటలకు మూడో బ్యాచ్‌లో ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలు, రెసిడెన్షియల్ ప్రిన్సిపాళ్లకు శిక్షణ తరగతులు ఉంటాయని వివరించారు. శిక్షణ తరగతులు స్థానిక నల్లవల్లి రోడ్డులోని సాధన డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తారని, అధికారులు, ఉద్యోగులు, నిర్దేశించిన తేదీ, సమయంలో హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు.

శాంతిభద్రతల పరిరక్షణే ప్రధానం: ఎస్పీ



మాట్లాడుతున్న ఎస్పీ కల్మేశ్వర్ సింగెనవర్

నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్: జిల్లాలో ప్రజలకు శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్క పోలీసు భాగస్వాములు కావాలని ఎస్పీ కల్మేశ్వర్ సింగెనవర్ సూచించారు. శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో జిల్లా పోలీసులతో సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే పథకాలన్నింటిలోనూ డీఎస్పీ, సీఐ, ఎస్సైలు భాగస్వాములై ముందుండాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే, ఎంతటి ఎవరినైనా వదిలిపెట్టవద్దని సూచించారు. మహిళల రక్షణకోసం ప్రత్యేకంగా షీ టీమ్స్ బృందాలు పనిచేయాలన్నారు. ప్రస్తుతం వర్షాలు ప్రారంభమవుతున్నాయని, ప్రభుత్వం తీసుకొచ్చిన హరిత హారం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై అన్ని పోలీస్ కార్యాలయాల్లో మొక్కలు నాటాలన్నారు. హరితహారంపై రోజువారీగా స్టేషన్, సర్కిల్ సమీక్ష సమావేశాలు నిర్వహించుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా అడిషనల్ ఎస్పీ అనసూయ, డీఎస్పీ ప్రవీణ్‌కుమార్, రమాకాంత్‌రావుతో పాటు జిల్లాలోని సీఐలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

50లక్షల మొక్కలు నాటాం

ఉప్పునుంతల: తెలంగాణకు హరితహారంలో భాగంగా జిల్లాలో ఇప్పటివరకు 50లక్షలు మొక్కలు నాటామని, నాటిన ప్రతి మొక్కను జియో ట్యాగింగ్ ద్వారా సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని ఇన్‌చార్జ్ డీఆర్‌డీఓ సుధాకర్ పేర్కొన్నారు. శుక్రవారం ఉప్పునుంతల ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది జిల్లాలో 1.25 కోట్ల మొక్కలు నాటాలనే లక్ష్యం ఉండగా, వర్షాలు సరిగాలేక ఆశించినస్థాయిలో నాటలేకపోయామని తెలిపారు. ఇటీవల వర్షాలు పడుతున్నందున మొక్కలు నాటే కార్యక్రమం వేగవంతం చేస్తున్నామన్నారు. జిల్లాలో మే నెల నుంచి హరితహారానికి సంబంధించిన ఈజీఎస్ కూలీలకు అందాల్సిన వేతనం బకాయిలు రూ.12.71కోట్లు త్వరలోనే అందజేయనున్నామని పేర్కొన్నారు. స్వచ్ఛ భారత్ కింద వందశాతం మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తిచేయడానికి కృషి చేస్తున్నామని చెప్పారు.

రికార్డుల ప్రక్షాళన వేగవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ సురేందర్‌కరణ్

నాగర్‌కర్నూల్‌టౌన్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెవెన్యూ భూసర్వేలో ఎలాంటి తప్పులకు తావివ్వకుండా త్వరితగతిన పూర్తిచేయాలని జేసీ సురేందర్‌కరణ్ రెవె న్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయ న మాట్లాడుతూ ప్రభుత్వం బతుకమ్మ పండుగ కానుకగా ఆడపడచులకు అందజేస్తున్న చీరలకు లబ్ధిదారులను గుర్తించాలని, నిజమైన అర్హులకే చీరలు అందేలా రెవెన్యూ అధికారులు జాగ్రత్త వహించాలని సూచించా రు. దళితులకు మూడెకరాల భూ పంపిణీకి సంబంధించి త్వరితగతిన గ్రామాల్లో ఎవరు భూములు అమ్మేందుకు సిద్ధంగా ఉన్నారో గుర్తించి, వారి నుంచి కొనుగోలు చేయాలని సూచించారు. సబ్సిడీ కింద వంట గ్యాస్‌ను అందించేందుకు చేపడుతున్న దీపం పథకం కింద లబ్ధిదారులకు సిలిండర్లు అందించాలని సూచించారు. ఈ పథకాలన్నీ జెట్ స్పీడ్‌తో ప్రజలకు అందించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్వో మధుసూదన్‌నాయక్, ఆర్డీఓలు సీహెచ్. శ్రీనివాసులు, అమరేందర్, రాజేష్‌కుమార్, తహసీల్దార్లు, కలెక్టరేట్ సెక్షన్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులు రాజకీయంగా రాణించాలి

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ గుప్తా



ప్రమాణ స్వీకారం చేస్తున్న ఆర్యవైశ్య కార్యవర్గ సభ్యులు

కందనూలు: ఆర్యవైశ్యుల సంక్షేమానికి రాష్ట్ర బడ్జెట్‌లో రూ.వెయ్యి కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్‌గుప్తా అన్నారు. జిల్లాకేంద్రంలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం ఆర్యవైశ్య నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యులు రాజకీయంగా అట్టడుగు స్థితిలో ఉన్నారని, వ్యాపారాల్లో తమకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుని ఆర్థికంగా స్థిరపడినా ఇంకా కొందరు పేదరికంలో మగ్గుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వారి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయించడంతో పాటు రూ.వెయ్యి కోట్ల బడ్జెట్‌తో కార్పొరేషన్ ఏర్పాటు చేయించేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, ఒత్తిడి తెచ్చి అమలు చేసే విధంగా కృషి చేస్తానన్నారు. అనంతరం ఆర్యవైశ్య పట్టణ నూతన అధ్యక్షుడినిగా ఎన్నికైన ఎలిమె సత్యం, ప్రధాన కార్యదర్శిగా అర్థం జయశేఖర్, కోశాధికారి రమేష్ చేత ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి, టీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి జక్క రఘునందన్ రెడ్డి, ఆర్యవైశ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు హకీం మురళి, నగరపంచాయతీ చైర్మన్ వంగా మోహన్‌గౌడ్, మార్కెట్‌కమిటీ చైర్మన్ వెంకటయ్య, కొత్త శ్రీనివాసులు, జూలూరి మనోహర్ పాల్గొన్నారు.

మట్టి గణపయ్యకే పూజలు చేయండి

నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్: వినాయక చవితి సందర్భంగా జిల్లాలో ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి విగ్రహాలకే పూజలు చేయాలని జేసీ సురేందర్‌కరణ్, డీఈఓ జనార్దన్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం నేషనల్ గ్రీన్ కోర్ ఇచ్చిన పిలుపుమేరకు జిల్లాకేంద్రంలోని జెడ్పీ మైదానంలో మట్టి గణపతుల విశిష్టతపై జిల్లాలోని 65పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు మట్టి గణపతుల ప్రాధాన్యత, తయారీ విధానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి గణపతులు పర్యావరణహితంగా ఉంటాయని, తక్కువ ఖర్చుతో తయారు చేసుకోవచ్చన్నారు. వీటిని వాడడంలో ఔషధ మొక్కలు వాడటం వల్ల పర్యావరణ హితంగా ఉంటుందన్నారు. అనంతరం మట్టి గణపతులను తయారు చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నోడల్ అధికారి కుర్మయ్య, పర్యవేక్షణ అధికారి శ్రీధర్, సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, సౌమ్య, రాజశేఖర్‌రావు, హెచ్‌ఎం రమేష్, పీఈటీ శేఖర్‌బాబు పాల్గొన్నారు.



మట్టి గణపతులను తయారు చేస్తున్న విద్యార్థులు

ప్రమాదకరంగా ఎండిన చెట్టు



అమ్రాబాద్: మండలంలోని మొల్కమామిడి గ్రామ స్టేజీ వద్ద ప్రధాన రోడ్డు పక్కన ఓ చెట్టు పూర్తిగా ఎండిపోయి ఉంది. ఇది రోడ్డు పైకి వాలి ఉంది. ఎప్పుడు విరిగి పడుతుందోనని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. ఆర్‌అండ్‌బీ అధికారులు వెంటనే చెట్టును తొలిగించాలి.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440032423

పంటలకు తెగుళ్ల పోటు

- మొక్కజొన్నలో ఎండుకుల్లు, పత్తిలో పేనుబంక తెగుళ్లు
- తెలిసీ తెలియని మందులతో అవస్థలు పడుతున్న రైతులు
- దెబ్బతింటున్న పంటలు.. ఆందోళనలో అన్నదాతలు



తెగులు సోకిన మొక్కజొన్న

అమ్రాబాద్: ఈన్నాళ్లు సరైన వర్షాలు లేక ఎండిపోయిన పంటలు వర్షాల రాకతో ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాయి. పంటలు ఆశాజనకంగా ఉంటున్న సమయంలో ప్రస్తుతం పత్తి, మొక్కజొన్న పంటలకు తెగుళ్లు వ్యాపిస్తున్నాయి. దీంతో కోటి ఆశలతో సాగు చేసిన పంటలు తెగుళ్ల బారిన పడుతుండంటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలో మొత్తం 24 వేల ఎకరాల సాగు భూమి ఉంది. ఇందులో అధిక సంఖ్యలో పత్తి 18,300 ఎకరాలలో, మొక్కజొన్న 821, కంది 195, వరి 292 ఎకరాలలో సాగు చేశారు. ప్రస్తుతం ముఖ్యంగా పత్తిలో పేనుబంక, దోమ కాటు, మొక్కజొన్నలో ఎండుకుల్లు, బూజు తెగులు సోకింది. ఈ తెగుళ్లతో పత్తిలో ఆకు ముడుచుకుపోవడం, గూడ రాలడం, మొత్తంగా మొక్కల ఎదుగుదల ఆగిపోతుంది. మొక్క జొన్నలో ఆకులు ఎర్రబారడం, కండెలు వచ్చే ఆకులపై బూజు ఏర్పడుతుంది. అమ్రాబాద్, జంగంరెడ్డిపల్లి, కుమ్మరోనిపల్లి, మాచారం, తుర్కపల్లి, లక్ష్మాపూర్ గ్రామాల్లో ఈ తెగుళ్లు అధికంగా ఉన్నాయి.


వ్యాపారుల సలహాలతోనే..

పంటలకు తెగుళ్లు సోకడంతో రైతులు ఎంతో ఆందోళన చెందుతున్నారు. ఈ ప్రాంతంలో అందరూ పంట అమ్మిన తర్వాత ఇచ్చే విధంగా మాట్లాడుకొని వ్యాపారుల వద్దనే విత్తనాలు, ఎరువులు తెస్తారు. అయితే వారిచ్చే మందులనే రైతులు తీసుకుపోతారు. ఏ సమయంలో ఏ ఎరువులు వేయాలి.. ఏ మందులు పిచికారి చేయాలో వ్యాపారుల సలహాతోనే సేద్యం కొనసాగిస్తారు. తెగుళ్ల ఉధృతి ఎక్కువవుతున్నా కొద్దీ రూ.వేలు విలువ చేసే మందులు పిచికారి చేస్తున్నారు. పురుగు చావక పంటలు పూర్తిస్థాయిలో కోలుకోక రైతులు అవస్థలు పడుతున్నారు. ఒక పక్క రైతుల సమస్యలు ఇలా ఉంటే వ్యవసాయాధికారులు సర్వేలో నిమగ్నమయ్యారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పంటలను పరిశీలించి తగు సలహాలు ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



జంగంరెడ్డిపల్లిలో తెగులు సోకిన పత్తిచేను పిచికారి చేస్తున్న రైతు

పంటలను పరిశీలించాలి



వ్యవసాయాధికారులు పంటలను సందర్శించి ఏ తెగులుకు.. ఏ మందు వాడాలో వివరిస్తే బాగుంటుంది. ఏ మందులు వాడాలో తెలియక వ్యాపారులు చెప్పిన మందులే వాడుతున్నాం. కానీ పురుగుల ఉధృతి ఏమాత్రం తగ్గడం లేదు.

– రామచంద్రయ్య, రైతు, ఈదులబావి

రైతులకు సలహాలు ఇస్తున్నాం

ప్రస్తుతానికి రైతు సమగ్ర సర్వే ఆన్‌లైన్ నమోదులో ఉన్నాం. అయినా రైతులకు ఫోన్ ద్వారా సమాచారం అందజేస్తున్నాం. అవసరమనుకుంటే పంటలను పరిశీలించి సలహాలు, సూచనలు ఇస్తున్నాం. వ్యవసాయాధికారుల సూచనలతోనే మందులు వాడాలి.

– రజియాబేగం, ఏఈఓ, అమ్రాబాద్

న్యూస్ బాక్స్

విజేతలకు బహుమతుల పంపిణీ



బహుమతులు అందిస్తున్న సీతారాంరెడ్డి

లింగాల: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా యంగ్ లీడర్స్, బీజేపీ పార్టీ సంయుక్తంగా నిర్వహించిన మండల స్థాయి కబడ్డీ పోటీ విజేతలకు శుక్రవారం బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సీతారాంరెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. మొదటి బహుమతి విజేత యంగ్ లీడర్స్ జట్టుకు రూ.10 వేలు, రెండో బహుమతి విజేత రామాలయం రూరల్ జట్టుకు రూ.5 వేలను చెక్కుల రూపంలో అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రమేష్, మండల శాఖ అధ్యక్షుడు అశోక్, నాయకులు శ్రీనివాసులు, మహేశ్వరం పాల్గొన్నారు.

విద్యార్థులకు తట్టు, రుబెల్లా వ్యాక్సిన్

లింగాల: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూర్బా బాలికల విద్యాలయం విద్యార్థినులకు శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో తట్టు, రుబెల్లా వ్యాధి నివారణ టీకాలను వేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి శ్రీకాంత్ మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 సంవత్సరాల వయస్సు వారందరికి టీకాలు వేస్తున్నట్లు ఆయన అన్నారు. వైద్యాధికారిణి ప్రణీష, ఎంఈఓ పాండు, హెల్త్ సూపర్‌వైజర్ పుష్ప, ఎస్‌ఓ పద్మజ్యోతి, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

అమ్రాబాద్: అగ్ని ప్రమాదాల నివారణపై అమ్రాబాద్ అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఫైర్ సిబ్బంది అవగాహన కల్పించారు. ఇళ్లు కాలినప్పుడు, సిలిండర్‌పేలినప్పుడు, పెట్రోల్, డీజీల్‌లాంటి నూనె పదార్థాలవల్ల మంటలు వ్యాపిస్తున్నప్పుడు వాటిని ఎట్లా నివారించాలో అనే విషయంపై ఫైర్ సిబ్బంది రాందాస్, పర్వతాలు, సాయిబాబు ప్రయోగాల ద్వారా విద్యార్థులకు వివరించారు. ఈ అవగాహన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.

ఘనంగా సర్దార్ పాపన్నగౌడ్ జయంతి



చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

అచ్చంపేట రూరల్: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, ట్యాంకుబండ్‌పై విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణగౌడ్, సర్పంచ్‌ల సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు ఎడ్ల నర్సింహగౌడ్ కోరారు. శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో పాపన్నగౌడ్ జయంతిని నియోజకవర్గ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు గౌడ సంఘం నాయకులు మాట్లాడారు. ఎంతో చరిత్ర ఉన్న పాపన్నగౌడ్ విగ్రహాలను ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి డాక్టర్ ఎంఎం గౌడ్, గండు శ్రీనివాస్‌గౌడ్, తిర్పతయ్యగౌడ్, నాయకులు శరణ్‌గౌడ్, జగదీష్‌గౌడ్, రాములు, రామకృష్ణ, నర్సింహగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేసే వరకు పోరాటం

అమ్రాబాద్: ఉద్యోగుల వెన్నువిరిచి సీపీఎస్‌ను రద్దు చేసేవరకు పోరాటం చేస్తామని పీఆర్‌టీయూ జిల్లా ప్రదాన కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని పీఆర్టీయూ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఆర్టీయూ ఉపాధ్యాయ సంక్షేమం కోసం తీవ్రపోరాటాలు చేసి కొన్ని సమస్యలు పరిష్కారం చేసిందని వివరించారు. రానున్న రోజల్లో సీపీఎస్ రద్దు కోసం పోరాటం చేసేందుకు రాష్ట్ర నాయకత్వం సిద్ధమవుతుందని తెలిపారు. సమావేశంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు మల్లికార్జున్‌రావు, భరత్‌కుమార్, లాల్‌సింగ్, పాండు, లక్ష్మణ్, నారాయణ తదితరులు ఉన్నారు.

లోకల్ వాయిస్

నిరుద్యోగ భృతి ఇవ్వాలి



అమ్రాబాద్: చాలా మంది చదువుకొని నిరుద్యోగులుగా ఉన్నారు. అటు ఉద్యోగం రాక, ఇటు ఏ పని చేయలేక ఇబ్బందుల్లో ఉన్నారు. అలాంటివారిని గుర్తించి నిరద్యోగ భృతి ఇస్తే బాగుంటుంది.

– మోహన్ ,వంకేశ్వరం

రోడ్డు పై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి



అమ్రాబాద్ పదర మధ్యన రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. కుమ్మరోనిపల్లి వద్ద రోడ్డుకు బీటీ కూడా వేసి రోడ్డుపై స్పీడ్‌బ్రేకర్లు వేయడం లేదు. రోడ్డు పక్కనే పాఠశాల, బస్‌సెల్టర్ ఉంది. అధిక స్పీడుతో వెళ్తున్న వాహనాలతో రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అధికారులు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి.

– శ్రీనివాసులుగౌడ్, కుమ్మరోనిపల్లి

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

సాక్షి
నాగర్‌కర్నూల్
శనివారం | ఆగస్టు | 19 | 2017

మన అచ్చంపేట



వెండితెర



అచ్చంపేటలో

సాయిరాం : జయ జానకి నాయక

సత్యలక్ష్మి : లై

మహిళల ప్రత్యేక పూజలు



అచ్చంపేట రూరల్: పట్టణంలోని ఆంజనేయ, అయ్యప్ప స్వామి ఆలయంలో శ్రావణ మాస చివరి శుక్రవారం శ్రీ లలి తాంబిక అమ్మవా రికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. సేవా సమితి సభ్యులు శారద భాయి, సునితభాయి, శకుంతల, చంద్రకళ, హైమావతి, సంగీ త, దుర్గ, సంధ్య,ఆలయ అర్చకుడు శరత్‌కుమార్, రవీందర్ పాల్గొన్నారు.

నాటిన మొక్కలను సంరక్షించాలి

అచ్చంపేట రూరల్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితహారంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నగర పంచాయతీ చైర్మన్ తులసీరాం, కమిషనర్ వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం పట్టణంలోని 17వ వార్డులో కౌన్సిలర్ గాదె భీమారాణి నర్సింహరెడ్డి ఆధ్వర్యంలో ఇం టింటికి మొక్కల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటిన మొక్కలను సంరక్షించాలని కోరారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున కాలనీవాసులు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మనోహర్‌ప్రసాద్, శ్రీనువాసులు, బాల్‌రాజు, నాయకులు గాదె నర్సింహరెడ్డి, రమేష్‌రావు, నారాయణరెడ్డి, భగవంతు, రాధ తదిరులు పాల్గొన్నారు.





అచ్చంపేట రూరల్: మొక్కలు పంపిణీ చేస్తున్న పంచాయతీ చైర్మన్, మొక్కలు నాటే ప్రభుత్వ భూమిని పరిశీలిస్తున్న డీఆర్‌డీఓ

బల్మూర్: గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా హరితహారంలో నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని డీఆర్‌డీఓ సుధాకర్ సూచించారు. శుక్రవారం మండలంలోని గట్టు తుమ్మెన్‌లో ఈత, కానుగ మొక్కలు నాటేందుకు గుంతలు తీసిన ప్రభుత్వ భూమిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్క ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎపీఓ శ్యామ్‌ను అదేశించారు. త్వరలోనే జిల్లా ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులతో మొక్కలు నాటనున్నట్లు ఆయన తెలిపారు.

లింగాల: మండల కేంద్రంలోని జామా మసీద్, చర్చి వద్ద శుక్రవారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో హరితహారంలో మొక్కలను నాటారు. నాటిన మొక్కలను సంరక్షించేందుకు కమిటీలు కృషి చేయాలని హెడ్ కానిస్టేబుల్ రెడ్యా నాయక్ కోరారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఇస్మాయిల్, కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

Zone Guide

బీజేవైఎం రాష్ట్ర అదనపు కార్యదర్శిగా రాఘవేందర్

బల్మూర్: మండంలోని అనంతవరం గ్రామానికి చెందిన వేముల రాఘవేందర్‌ను బీజేవైఎం రాష్ట్ర అదనపు కార్యదర్శిగా నియమించడంపై మండల బీజేపీ అధ్యక్షుడు పెద్దయ్య, నాయకులు రమేష్‌రావు, రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

21న పాఠశాలల క్రీడా పోటీలు

అమ్రాబాద్: ఈ నెల 21 సోమవారం స్థానిక జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఉన్నత పాఠశాల విద్యార్థులకు మండలస్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు జీహెచ్‌ఎం పాండు, పీడీ పూల్యానాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

గట్టు శ్రీకాంత్‌రెడ్డిని కలిసిన నల్లమల యువకులు



శ్రీకాంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం ఇస్తున్న యువకులు

అచ్చంపేట రూరల్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గట్టు శ్రీకాంత్ రెడ్డిని శుక్రవారం హైదరాబాద్‌లోని లోట స్పాండు పార్టీ కార్యాలయంలో స్థానిక ఐనోల్‌కి చెందిన వైఎస్సార్‌సీపీ యువకులు కలిశా రు. గట్టు శ్రీకాంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన్ను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ జిల్లా కన్వీనర్ రమేష్‌నాయక్, జైపాల్‌నాయక్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

లింగాల: మండలంలోని జీల్గుపల్లితండాకు చెందిన లోక్యా నాయక్(60) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. కాంగ్రెస్ మృతుడి కుటుంబానికి అండగా ఉంటుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, సింగిల్ విండో ఉపాధ్యక్షుడు లక్ష్మన్ నాయక్, నాయకులు మల్లయ్య, శ్రీశైలం పాల్గొన్నారు.

ఉత్సాహంగా వనమహోత్సవం!



ఇదమ్మ గుడి వద్ద మొక్కులు తీర్చుకుంటున్న గ్రామస్తులు

ఉప్పునుంతల: మండలంలోని శుక్రవారం సాయంత్రం గ్రామస్తులు వనమహోత్సవం కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. అలంకరించిన ట్రాక్టర్లు, ఇతర వాహనాలపై గ్రామంలో చప్పుళ్లతో ఊరేగింపుగా వెళ్లి పోచమ్మ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. తర్వాత అక్కడి నుంచి బయలుదేరి కట్ల బండ సమీపంలోని ఇదమ్మ ఆలయం వద్దకు వెళ్లి అక్కడ గుడి చుట్టూ ప్రదక్షిణలు చేసి కొబ్బెర కాయలు కొట్టి అమ్మవారి వద్ద మొక్కులు తీర్చుకున్నారు. ఈ వనమహోత్సవంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలో ని మొల్గరలో గ్రామస్తులు శుక్రవారం వనమహోత్సవా న్ని సంతోషంగా నిర్వహించారు. గ్రామంలోని భ్రమరాం బ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

దళితుల అభివృద్ధికి కృషి చేయాలి

అచ్చంపేట రూరల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళితుల అభివృద్ధికి కృషి చేయాలని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి పాత్కుల శ్రీశైలం శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.

తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

అచ్చంపేట రూరల్: కేంద్ర ప్రభుత్వం గ్రామీణ తపాల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఆలిండియా గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం వనపర్తి డివిజన్ ఉపాధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి డిమాండ్ చేశారు. ఆలిండియా గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు పట్టణంలోని సబ్ పోస్టాఫీసు ఎదుట చేపట్టిన తపాల ఉద్యోగుల రిలే దీక్షలు శుక్రవారం నాటికి మూడో రోజుకు చేరాయి. దీక్షకు వివిధ సంఘాల నాయకులు మద్ధతు పలికారు. కార్యక్రమంలో తపాల ఉద్యోగులు జాహంగీర్, వెంకటయ్య, ఖలీల్, కురుమూర్తి, ఈశ్వరయ్య, గిరిజన సంఘం నాయకులు శంకర్‌నాయక్, రఘుపతి పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలి

అచ్చంపేట రూరల్: మండల పరిధిలోని చంద్రసాగర్ ప్రాజెక్టులోని ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని చందాపూర్, బుడ్డతాండకు చెందిన రైతులు కోరారు. శుక్రవారం తహసీల్దార్ పాండు, ఇరిగేషన్ అధికారులకు రైతులు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు శంకర్, శ్రీను, భరత్, సోమ్లు, చాంద్య, మత్రు, హన్మంతు పాల్గొన్నారు.

విమోచన దినాన్ని నిర్వహించాలి

అచ్చంపేట రూరల్: ప్రభుత్వం సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలని భారతీయ విద్యార్థి సేన రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు, జిల్లా అధ్యక్షుడు సింకారు శివాజీ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని త్రివేణి కళాశాలలో బీవీఎస్ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ ఈ నెలలో విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ సంతకాల సేకరణ నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం కళాశాల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎండీ రియాజ్, ప్రధాన కార్యదర్శి ప్రతిభ, ఉపాధ్యక్షుడిగా శిరీష, శ్రీకాంత్‌రెడ్డి, కార్యదర్శులుగా సునిత, కసీమ్, ప్రియదర్శిని, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. దేవేందర్, వినోద్, అజయ్, శ్రీనాథ్ పాల్గొన్నారు.

ఎమ్‌ఆర్ వ్యాక్సినేషన్ పరిశీలన



పరిశీలిస్తున్న స్వర్ణకుమారి

ఉప్పునుంతల: మండలంలో నిర్వహిస్తున్న మీజిల్స్, రుబెల్లా వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని శుక్రవారం మధ్యాహ్నం ప్రోగ్రాం రాష్ట్ర పరిశీలకురాలు డాక్టర్ స్వర్ణకుమారి పరిశీలించారు. కస్తూర్బా బాలికల విద్యాలయంలో విద్యార్థినులకు వేస్తున్న టీకాల కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. మండలంలో కొనసాగుతున్న ఎమ్‌ఆర్ వ్యాక్సిన్ ప్రోగ్రాంకు సంబంధించిన వివరాలను స్థానిక వైద్యాధికారిణి శాంతాబాయిని అడిగి తెలుసుకున్నారు. 9 నెలల నుంచి 15 ఏళ్ల వయస్సులోపు బాలబాలికలందరికీ తప్పిపోకుండా టీకాలు వేయించాలని సూచించారు. సూపర్‌వైజర్ అశోక్‌కుమార్, ఫార్మసిస్టు శ్రీనివాసులు, ఏఎన్‌ఎం ఇందిరా బాయి, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసులు, సంద్యారాణి ఉన్నారు.

గ్రామీణ విత్తనోత్పత్తిపై అవగాహన

లింగాల: మండలంలోని సూరాపూర్‌లో శుక్రవారం మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ విత్తనోత్పత్తిపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఏఓ నాగార్జునరెడ్డి మాట్లాడుతూ రైతులే స్వయంగా విత్తనోత్పత్తి చేసుకుంటే మేలైన విత్తనాలను సాగు చేసుకోవచ్చని, ఇతర రైతులకు కూడా విక్రయించొచ్చని అన్నారు. పీఆర్‌జీ-176 రకం కంది విత్తనాలను వాడినట్‌లైతే ఎకరాకు 7 నుంచి 8 క్వింటాళ్ల వరకు దిగుబడులు వస్తాయని అన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు మొక్కజొన్న, పత్తి పంటలకు అధిక మోతాదులో యూరియాను వాడొద్దని, ఎకరాకు 30 నుంచి 35 కిలోల యూరియాను వాడాలని ఏఓ రైతులకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజశేఖర్‌రావు, రైతులు పాల్గొన్నారు.

సేవలు గుర్తింపు తెస్తాయి: డీఐఈఓ



మాట్లాడుతున్న డీఐఈఓ సింహ్మాయ్య

అమ్రాబాద్: వృత్తిపరమైన పనులు బాధ్యతతో నిర్వర్థించినప్పుడే వారికి మంచి గుర్తింపు దక్కుతుందని ఇంటర్మీడియేట్ విద్య జిల్లా అధికారి(డీఐఈఓ) సింహ్మాయ్య అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆంగ్ల లెక్షరర్ నర్సిహ్మారావు పదవీ విరమణ సమావేశం, ప్రెషర్స్‌డే కార్యక్రమాన్ని ఒకే వేదికపై నిర్వహించారు. ముఖ్య అథితిగా హాజరై ఆయన మాట్లాడారు. ఆంగ్ల బోధకుడిగా నర్సిహ్మారావు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలికారు. అనంతరం పదవీ విరమణ పొందిన నర్సిహ్మారావును ఆధ్యాపకులు, విద్యార్థులు పూలమాలలు, శాల్వతో సన్మానించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి లక్ష్మికాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, జూనియర్ అస్టెంట్ లింగయ్య, లెక్షరర్ సుదర్శన్, జగదీశ్‌గౌడ్ పాల్గొన్నారు.

హలో సాక్షి..
కొల్లాపూర్ : 9705347090, 9492279709,
కొల్లాపూర్ రూరల్ : 9494271940,
పెద్దకొత్తపల్లి : 9948539858
కోడేరు : 9000917982
పెంట్లవెల్లి : 9553196005,



వీధి.. బురద మయం



పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలోని బీసీ కాలనీలో వర్షపు నీరు రోడ్డుపై నిలువ ఉండడంతో బురదమయంగా మారి ప్రజలు నడవడానికి ఇబ్బందులు పడున్నారు. అధికారులు పట్టించుకుని రోడ్డుపై మొర్రం వేసి రోడ్డును బాగుచేయాలి.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9492279709

నాణ్యతలేని భోజనం

- గడ్డకట్టుకుపోతున్న మధ్యాహ్న అన్నం
- తినడానికి ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు



గడ్డ కట్టుకుపోయిన అన్నం

పెద్దకొత్తపల్లి: ప్రభుత్వం పాఠశాలలు, కస్తూర్బా, గురుకుల పాఠశాలలకు సరఫరా చేస్తున్న బియ్యం సన్నగా కన్పించి అన్నం వండిన తరువాత దొడ్డుగా మారి గడ్డకట్టుకపోవడంతో విద్యార్థులు అన్నం తినడానికి ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో గడ్డకట్టుకపోయిన అన్నం తినకుండా విద్యార్థులు ఇళ్లలోకి వెళ్లి మధ్యాహ్న భోజనం చేసి వస్తున్నారు. మండలంలోని 50ప్రభుత్వ పాఠశాలల్లో కస్తూర్బా పాఠశాల గురుకుల పాఠశాలలకు మూడు నెలల నుంచి ఈ బియ్యం సరఫరా చేస్తున్నారు. అధికారుల దృష్టికి హెచ్‌ఎంలు తీసుకవెళ్లిన ఫలితం లేకుండా పోయింది. రైస్ మిల్లర్లు రేషన్ బియ్యాన్ని మిల్లులో పోసి సన్న బియ్యంగా మార్చి ఆ బియ్యాన్ని సరఫరా చేయడంతో పాఠశాలల్లో వండిన అన్నం గడ్డకట్టుకొని పోతోంది. అధికారుల నిర్లక్ష్యం విద్యార్థులకు శాపంగా మారింది. మండలంలోని 50 పాఠశాలల్లో 9జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, 41ప్రాథమిక పాఠశాలలు, 1కేజీబీవీ, గురుకుల పాఠశాలల్లో 12వేల 342 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. వీరికి నాణ్యమైన భోజనం అందించకపోవడంతో విద్యార్థులు పస్తులుంటున్నారు. మెనూ ప్రకారం పాఠశాలల్లో ఆకు కూరలు, గుడ్లు అందడం లేదు. కూరగాయల ధరలు పెరగడం వలన వంట ఏజెన్సీ మహిళలు నాణ్యమైన భోజనం అందించడం లేదు. అధికారులు స్పందించి పాఠశాలలకు నాణ్యమైన బియ్యాన్ని అందించాలని విద్యార్థులు కోరుతున్నారు.

వంట గదులు లేక ఇబ్బందులు

ఆరు బయట వంటలు చేయడంతో మహిళలు ఇబ్బందులకు గురవుతున్నారు. 50పాఠశాలలకు గాను 21పాఠశాలల్లో వంట గదులు లేకపోవడం ఆరుబయట వంటలు చేస్తూ వర్షం వచ్చినప్పుడు నానా అవస్థలు పడుతున్నారు. గదుల నిర్మాణం కోసం నిధులు మంజూరైన పాఠశాలల్లో ఎస్‌ఎంసీ కమిటీ వారు వంట గదులను నిర్మించ లేదు. అధికారులు చర్యలు తీసుకుని వంట గదుల నిర్మాణం పూర్తి చేయాలని మహిళలు కోరుతున్నారు.

పెద్దకొత్తపల్లి ఉన్నత పాఠశాల



అన్నం తినలేకపోతున్నాం



పాఠశాలలో మధ్యాహ్నం వండిన అన్నం గడ్డకట్టుకొని పోవడంతో విద్యార్థులు తినడానికి ఇష్టపడడం లేదు. ఈ అన్నంలో ఎంత కూర వేసిన రుచి రాక ఇబ్బందులు పడుతున్నాం. సన్న బియ్యాన్ని సరఫరా చేయాలి.

– తేజ, విద్యార్థి, 8వ తరగతి, పెద్దకొత్తపల్లి

జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తాం



ఉన్నత పాఠశాలలకు సరఫరా అవుతున్న లావు బియ్యంతో విద్యార్థులు అన్నం తిన లేక ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను జిల్లా అధికారుల దృష్టికి తీసుకవెళ్లి సన్న బియ్యం సరఫరా చేయాలని కోరుతాం

– బ్రహ్మాచారి, హెచ్‌ఎం, పెద్దకొత్తపల్లి

న్యూస్ బాక్స్

గురుకుల సంక్షేమ అధికారిపై చర్యలు తీసుకోవాలి



కొల్లాపూర్: జిల్లా మైనార్టీ గురుకుల సంక్షేమ అధికారి సప్తగిరిపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్‌ఎఫ్, ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు వేర్వేరుగా తహసీల్దార్ కార్యాలయంలో మెమొరాండాలు అందజేశారు. విద్యార్థులకు ఆహార వస్తువులు సప్లయ్ చేసే కాంట్రాక్టర్లతో ఆయన కుమ్మక్కయ్యారని వారు ఆరోపించారు. విద్యార్థులకు నాసిరకం భోజనాలు పెడుతున్నారని, ఆయనపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏబీవీపీ నాయకులు డిప్యూటీ తహసీల్దార్ ఎక్బాల్‌కు, ఏఐఎస్‌ఎఫ్ నాయకులు ఆర్ఐ.రాజేశ్వరికి మెమొరాండాలు అందించారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో ఏబీవీపీ నాయకులు మెంటె శివకృష్ణ, లింగస్వామి, శివాజీ, రమేష్, రాంగోపాల్, ఏఐఎస్‌ఎఫ్ నాయకులు కిరణ్, రజనీకాంత్, నవీన్, భార్గవ్, మహేష్, కిషోర్ పాల్గొన్నారు.

వాల్మీకీల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న సత్యనారాయణ

కోడేరు: తెలంగాణ రాష్ట్రంలోని వాల్మీకిల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోతే వాల్మీకి కులస్తుల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేయాల్సి వస్తుందని జిల్లా వాల్మీకి సేవా సమితి అధ్యక్షులు మండ్ల సత్యనారాయణ హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని నాగులపల్లి, ముత్తిరెడ్డిపల్లి, రాజాపూర్, మాచుపల్లి గ్రామాలలో పర్యటించి వాల్మీకిల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాచుపల్లిలో వాల్మీకిలనుద్దేశించి మాట్లాడుతూ రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాలలో వెనకబడి ఉన్న వాల్మీకీల సమస్యలను ప్రభుత్వం స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వాల్మీకి కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చేందుకు తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి నివేదిక పంపినా పార్లమెంట్‌లో బిల్లు పెట్టకపోవడం సమంజసం కాదన్నారు. పార్లమెంట్‌లో బిల్లు పెట్టేందుకు ఎంపీలు, ముఖ్యమంత్రి కృషిచేయాలని కోరారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు



కొల్లాపూర్‌లో తనిఖీ చేస్తున్న అధికారులు



పెంట్లవెల్లిలో తనిఖీ చేస్తున్న అధికారులు

కొల్లాపూర్: పట్టణంలోని ఎరువుల దుకాణాల్లో శుక్రవారం వ్యవసాయాధికారులు తనిఖీలు నిర్వహించారు. కొల్లాపూర్ ఏడీఏ రవి, కల్వకుర్తి ఏడీఏ. శ్రీనివాసరాజుతో పాటు ఏఓలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. పట్టణంలోని శబరి ఫర్టిలైజర్స్, శ్రీనివాస ట్రేడర్స్, మనగ్రోమోర్ దుకాణాల్లోని రికార్డులను వారు పరిశీలించారు. దుకా ణాల్లోని స్టాకు వివరాలు, విక్రయాలకు సంబంధించిన రసీదులు, మిగులు నిల్వ, ఈ సందర్భంగా ఏడీఏలు విలేకరులతో మాట్లాడారు.రైతులు ఎరువులు కొనుగోలు చేసిన సమయంలో తప్పనిసరిగా రసీదులు పొందాలన్నారు. ఎరువుల విక్రయాల్లో పారదర్శకత ఉండాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో కొల్లాపూర్, పెంట్లవెల్లి, వంగూరు, వెల్దండ ఏఓలు, నాగరాజు, నరేష్, తనూజ, మంజుల పాల్గొన్నారు.

పెంట్లవెల్లి మండల కేంద్రంలో..

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో శుక్రవారం రామకృష్ణ ఏజెన్సీ, సుదర్శన్ ఏజెన్సీ, మరికొన్ని ఫర్టిలైజర్ షాపులను వ్యవసాయాధికారులు తనిఖీ చేశారు. గోదాంలలో ఎంత నిల్వ ఉంది, ఏ రకమైన ఎరువులు ఉన్నా యో తనిఖీ నిర్వహించారు. రిజిస్టర్‌లో ఉన్న వాటికన్నా ఎక్కువ స్టాక్ ఉంటే సీజ్ చేస్తున్నామన్నారు. చెల్లించిన బిల్లులు, ఇతర ఏ వివరాలు రిజిష్టర్‌లో నమోదు చేయకున్నా చర్యలు తీసుకుంటామన్నారు. అవకతవకలు జరిగితే కేసులు నమోదు చేసి గోదాంను సీజ్ చేస్తామన్నారు. రైతు బిల్లులను స్టాక్ రిజిష్టర్‌లో నమోదు చేసుకుని బిల్లు వద్ద పెట్టుకోవాలని, నకిలీవని తేలితే కేసులు నమోదు చేస్తామన్నారు. ఇబ్బందులు ఉంటే వ్యవసాయాధికారి వద్ద సమాచారం పొందాలని సూచించా రు. కార్యక్రమంలో రవికుమార్, ఏఓ నరేష్, తనూజ, నరేష్, మంజుల పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

డబుల్ రోడ్డు నిర్మాణాన్ని పూర్తిచేయాలి



పెద్దకొత్తపల్లి: మండల కేంద్రం నుంచి యాపట్ల వరకు 11కిలో మీటర్లు మంజూరైన డబుల్ రోడ్డు నిర్మాణం పనులు వెంటనే చేపట్టాలి. రూ.11కోట్లు నిధులు కేటాయించారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వలన రోడ్డు పనులు చేపట్టడం లేదు. మైసమ్మ జాతరకు వచ్చే భక్తులు డబుల్ రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే రోడ్డు పనులు పూర్తి చేయాలి.

– రాజు, పెద్దకారుపాముల

సైడ్ కాల్వలను శుభ్రం చేయాలి



మండలంలోని నారాయణపల్లిలో వర్షాలకు సైడ్ కాల్వలు పూడి పోయి వర్షపు నీరంతా వీధుల్లో పారి ప్రజలు నడవడానికి ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామ పంచాయతీ వారు పట్టించుకుని సైడ్ కాల్వల్లో పేరుకపోయిన మట్టిని తొలగించాలి.

– వెంకటస్వామి, నారాయణపల్లి

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో



వెండితెర



కొల్లాపూర్‌లో
వెంకటేశ్వర: జయ జానకి నాయక
సత్యసాయి: లై

కేంద్రాల నిర్వహణపై సమాచారం ఇచ్చాం

కొల్లాపూర్: మండలంలోని అంకిరావుపల్లిలో అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణపై తాము తప్పుడు సమాచారం ఇచ్చామని చెప్పడం సరైంది కాదని ఐసీడీఎస్ సీడీపీఓ వెంకటరమణ వెల్లడించారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. గ్రామానికి చెందిన కల్పన, ఎల్లయ్య కేంద్రాల నిర్వహణపై తాము తప్పుడు సమాచారాలు ఇచ్చామని చెప్పడం సరికాదన్నారు. సమాచారంలో ఏవైనా తప్పులుంటే తమను సంప్రదించి ఉండాల్సిందన్నారు. కేంద్రాల నిర్వహణకు విచారణ కోసం గ్రామానికి వెళ్లే ఫిర్యాదుదారులు అందుబాటులో లేవన్నారు. గ్రామంలో రెండు అంగన్‌వాడీ కేంద్రాలు ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాల పరిధిలోనే నిర్వహిస్తున్నామని చెప్పారు.

ఘనంగా పాపన్న జయంతి

- సర్దార్ పాపన్నకు గౌడ సంఘాల ఆధ్వర్యంలో ఘన నివాళి



కొల్లాపూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న గౌడ సంఘం నాయకులు

కొల్లాపూర్: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను శుక్రవారం కొల్లాపూర్‌లో ఘనంగా నిర్వహించారు. కొల్లాపూర్‌లో గౌడ కులస్తులు వేర్వేరుగా కార్యక్రమాలు చేశారు. మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో పాపన్న జయంతి కార్యక్రమం ఏర్పాటుచేశారు. పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి పీఏ జూపల్లి రామారావు హాజరై ప్రసంగించారు. పాపన్న పోరాట పటిమను ఆయన కొనియాడారు. గౌడ సంఘం నియోజకవర్గ గౌరవ అధ్యక్షుడు తమటం వెంకటస్వామి గౌడ్ మాట్లాడారు. గౌడ కులస్తుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. గీతకార్మికులకు ఈత చెట్ల పెంపకం కోసం స్థలాలు కేటాయించడంతో పాటు కార్పొరేషన్ రుణ సౌకర్యాలు కల్పించాలన్నారు. సమావేశం అనంతరం గౌడకులస్తులు పట్టణంలో మోటార్‌సైకిల్ ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో గౌడసంఘం నాయకులు సుదర్శన్‌గౌడ్, ఎస్ వెంకటస్వామిగౌడ్, గోవింద్‌గౌడ్, నరేందర్‌గౌడ్, రామకృష్ణగౌడ్, వెంకన్నగౌడ్ పాల్గొన్నారు.

ఎన్టీఆర్ చౌరస్తాలో...

పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో వరిదేలకు చెందిన కొందరు గౌడ కులస్తులు సర్వాయి పాపన్న జయంతి కార్యక్రమం నిర్వహించారు. పాపన్న చిత్రపటానికి వారు పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం గౌడ కులస్తుల సంక్షేమం కోసం పలు రకాల డిమాండ్లతో కూడిన మెమొరాండాన్ని తహసీల్దార్ కార్యాలయంలో ఆర్‌ఐ రాజేశ్వరికి అందజేశారు. కార్యక్రమంలో పబ్బ నాగరాజుగౌడ్, చంద్రయ్యగౌడ్, సురేందర్‌గౌడ్, పబ్బ ఎల్లగౌడ్, బాలయ్యగౌడ్, గౌరం వెంకటయ్యగౌడ్, సుధాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో సర్దార్ సర్వాయ్ పాపరాయ్ 367జయంతి వేడుకలను మండల గౌడ సంఘ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద సర్దార్ సర్వాయ్ పాపరాయ్ చిత్ర పటానికి గౌడ సంఘం మండల అధ్యక్షుడు నారాయణగౌడ్ పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ కులస్తులు పాపరాయ్ అడుగు జాడల్లో నడవాలని సూచించారు. గౌడ్‌లకు డబుల్ బెడ్ రూం పథకాన్ని వర్తింపజేయాలని కోరారు. గౌడ కులస్తులను ఎస్టీ జాబితాలో చే ర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉదయ్‌గౌడ్, అశోక్‌గౌడ్, నాగరాజ్‌గౌడ్, రాంచందర్‌గౌడ్, బక్కన్నగౌడ్, తిరుపతయ్యగౌడ్, కృష్ణయ్యగౌడ్, కవీందర్ గౌడ్, నిరంజన్‌గౌడ్ పాల్గొన్నారు.



పెద్దకొత్తపల్లిలో నివాళి అర్పిస్తున్న గౌడ నాయకులు

Zone Guide

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

తెలకపల్లి: 2017–18 సంవత్సరానికి రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఈఓపీఆర్డీ ప్రకాష్‌కుమార్ శుక్రవారం తెలిపారు. నాగర్‌కర్నూల్ ఎస్బీఐ బ్యాంకు పరిధిలో వచ్చే లబ్ధిదారులకు ఈ నెల 23న తెలకపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో ఉదయం 11గంటలకు ఇంటర్వ్యూలు ఉంటాయని పేర్కొన్నారు. అదేరోజు 23న మధ్యాహ్నం మూడు గంటలకు రఘుపతిపేట ఆంధ్రాబ్యాంకు కిందకు వచ్చే లబ్ధిదారులకు, 24న తెలకపల్లి గ్రామీణ వికాస్ బ్యాంకు పరిధిలోని లబ్ధిదారులకు ఎంపీడీఓ కార్యాలయంలో ఉదయం 11గంటలకు, అదే రోజు పెద్దూరు విజయ బ్యాంకు పరిధిలోని వారికి మధ్యాహ్నం 2గంటలకు, తెలకపల్లి విజయ బ్యాంకు పరిధిలోని లబ్ధిదారులకు 3గంటలకు ఇంటర్వ్యూలు ఉంటాయని అన్నారు. దరఖాస్తు చేసుకున్న వారు హాజరుకావాలని కోరారు.

రైతులకు అందుబాటులో జింక్ సల్ఫేట్

కోడేరు: రైతులకు సింగిల్‌విండో కార్యాలయంలో జింక్ సల్ఫేట్ అందుబాటులో ఉందని వ్యవసాయాధికారి శ్రీరామ్ తెలిపారు. కావాల్సిన రైతులు ఆధార్ కార్డు జిరాక్స్, పట్టాదారు పాస్ పుస్తకాల కోసం వచ్చి సబ్సిడీపై జింక్ సల్ఫేట్‌ను తీసుకెళ్లాలని సూచించారు. అవకాశాన్ని మండల రైతులు వినియోగించుకోవాలని కోరారు.

ఇంటర్వ్యూ

రబీకి దుక్కులు సిద్ధం చేయాలి

– మధుశేఖర్, వ్యవసాయ అధికారి



పెద్దకొత్తపల్లి: రైతులు రబీలో వేరుశనగ వేసేందుకు దుక్కులను తయారు చేసుకోవాలని ఏఓ మధుశేఖర్ తెలిపారు. 'సాక్షి'తో శుక్రవారం ఆయన మాట్లాడారు.

ప్రశ్న: రైతులు రబీ, వేరుశనగ విత్తనాలను ఎప్పుడు వేసుకోవాలి

జవాబు: రైతులు సెప్టెంబర్ చివరి వారంలో వేరుశనగ విత్తనాలు వేసుకోవచ్చు.

ప్రశ్న: మండలంలో ఏఏ పంటలు సాగు చేస్తున్నారు

జవాబు: మండలంలో మొక్కజొన్న 9వేల హెక్టార్లు, కంది 200హెక్టార్లు, ఆముదం 200హెక్టార్లు, వరి 350హెక్టార్లు సాగు చేసుకున్నారు.

ప్రశ్న: పంటలకు ఏ ఎరువులు వాడాలి

జవాబు: రైతులు రసాయనిక ఎరువులకు బదులు సేంద్రియ ఎరువులైన పశువుల పేడ, గొర్రెల ఎరువులు వాడితే భూసారం పెరిగి అధిక పంటలు పండుతాయి.

ప్రశ్న: రైతులు ఎరువులు, విత్తనాపై జాగ్రత్తలు ఏవి?

జవాబు: రైతులు ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులు తీసుకునేటప్పుడు ఎరువుల దుకాణాల్లో రసీదులు తప్పకుండా పొందాలి.

ప్రశ్న: రబీ వేరుశనగ విత్తనశుద్ధి ఎలా చేయాలి?

జవాబు: రబీ వేరుశనగ విత్తనాలు వేసేప్పుడు విత్తనశుద్ధి రైజోబియ్యం కల్చర్ మందును వాడి విత్తనశుద్ధి చేయాలి.

బస్సు నడపాలని వినతి

కొల్లాపూర్‌రూరల్: మండలంలోని నార్లాపూర్, లచ్చనాయక్‌తండా, సున్నపు తండా, వడ్డెర గుడిసెలు, బోడబండ తండా గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడపాలని డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు నల్లవల్లి రాజేందర్ ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో మేనేజర్ రాజగోపాల్‌కు గురువారం వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన డీవైఎఫ్ఐ నాయకులు, ప్రజలు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

'భోజనం'పై నిర్లక్ష్యం వద్దు

కోడేరు: ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజనం నిర్వహణ పట్ల కొత్త ఏజెన్సీ వారు ఏమాత్రం నిర్లక్ష్యం చేయరాదని మండల విద్యాధికారి ఎండీ. ఇలియాస్ సూచించారు. శుక్రవారం మండలంలోని మైలారం, సింగాయిపల్లి, మాచుపల్లి గ్రామాల్లో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల పనితీరును, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆయనతోపాటు సీఆర్పీ సాయికుమార్, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు ఉన్నారు.

ప్రైవేటు వాహనాలు వద్దు

కొల్లాపూర్‌రూరల్: మండలంలోని ముకిడిగుండం గ్రామానికి జీపులు, ఆటోలు నడపవద్దని గిరిజన సంఘం ఆధ్వర్యంలో గురువారం గ్రామంలో రాస్తారోకో, ధర్నా చేశారు. ప్రైవేటు వాహనాలన్నీ బంద్ చేసి ఆర్టీసీ బస్సులకు సహకరించాలని వాహనాల యాజమానులకు ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

'వర్గీకరణతో న్యాయం'

కొల్లాపూర్‌రూరల్: ఎస్సీ వర్గీకరణ సమస్యను పార్లమెంట్‌లో పెట్టి రాజ్యాంగ సవరణ చేయడం వల్లే ఎస్సీలకు సామాజిక న్యాయం జరుగుతుందని దండోరా జిల్లా నాయకులు పుట్టపాగ రాము మాదిగ అన్నారు. గురువారం పట్టణంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి సామాజిక న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఇసుక అక్రమరవాణా వద్దు

పెంట్లవెల్లి: మండలంలోని సింగవరం, జటప్రోల్ గ్రామాల నుంచి అక్రమంగా ఇసుక తరలించరాదని తహసీల్దార్ వెంకటరమణ హెచ్చరించారు. అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. శుక్రవారం సింగవరం, జటప్రోల్ గ్రామస్తులతో సమావేశమయ్యారు. అక్రమాలకు పాల్పడితే స్థానిక పోలీస్‌స్టేషన్ లేదా తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు.

కూల్‌డ్రింక్స్ పంపిణీ

పెంట్లవెల్లి: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో శుక్రవారం సాయంత్రం పతంజలి జిల్లా అధ్యక్షుడు అర్జున్‌గౌడ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు పతంజలి కూల్‌డ్రింక్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాందేవ్‌బాబా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా కూల్‌డ్రింక్స్ ఇచ్చారన్నారు.

తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మె

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో శుక్రవారం గ్రామీణ తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మె నిర్వహించారు. ఈ నెల 16నుంచి తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్నట్లు చెప్పారు. కమలేష్‌చంద్ర కమిటీ నివేదికను అమలు చేయాలని, గ్రామీణ తపాలా ఉద్యోగులకు 8గంటల పని కల్పించాలని, టార్గెట్ల పేరుతో ఉద్యోగులను వేధించడం మానుకోవాలని డిమాండ్ చేశారు. దీక్షలో సయ్యద్‌పాష, శేఖర్, జాఫర్, కిశోర్, రాము అసియోద్దీన్, తదితరులు ఉన్నారు.

'విమోచన దినంగా జరపాలి'

పెంట్లవెల్లి: సెప్టెంబర్ 17న విమోచన దినంగా ప్రకటించాలని బీజేవైఎం మండల నాయకులు అశోక్‌నంద డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పడి మూడేళ్లు కావస్తున్నా ప్రభుత్వం సెప్టెంబర్ 17ను అధికారికంగా ప్రకటించడం లేదన్నారు. విమోచన దినంగా నిర్వహించడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తుందో తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఉద్యమ సమయంలో డిమాండ్ చేసిన కేసీఆర్ ఇప్పుడు ఎందుకు స్పందించడం లేదో చెప్పాలన్నారు.

రుబెల్లా వ్యాధిని తరిమివేద్దాం

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం తట్టు, రుబెల్లా వ్యాధి నిరోధక టీకాలను డాక్టర్ మౌనిక వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాణాంతకమైన తట్టు రుబెల్లా వ్యాధి వ్యాపించకుండా మూడు నెలల పిల్లల నుంచి17 సంవత్సరాల పిల్లల వరకు ఈ టీకాలను వేయించాలని ఆమె సూచించారు. కస్తూర్బా పాఠశాలలో 190మంది విద్యార్థులకు టీకాలను వేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వెంకటేశ్వర్‌రావు, జెడ్పీటీసీ వెంకటయ్య, ఎంఈఓ శ్రీనివాసులు, ప్రత్యేకాధికారి శారద పాల్గొన్నారు.

కోడేరులో టీకాల పంపిణీ

కోడేరు: మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాలలో శుక్రవారం కోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పలు పాఠశాలల విద్యార్థులకు టీకాలను వేశారు. ఈ సందర్భంగా శుక్రవారం 1749మంది విద్యార్థులకు టీకాలు వేయడం జరిగిందని డాక్టర్ రాజశేఖర్ తెలిపారు. కార్యక్రమానికి సహకరించిన సిబ్బందికి, ఆశా, అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డుపై పారుతున్న మురుగు



ఊర్కొండ: మండల పరిధిలోని మాదారం గ్రామంలోని ఎస్సీ కాలనీలో మురుగునీరు రోడ్డుపై పారి నడవడానికి సైతం ఇబ్బందిగా ఉంది. దోమలు, ఈగలు ప్రబలి విషజ్వరాలు వచ్చే ప్రమాదముందని కాలనీ వాసులు వాపోతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440779792

శుభ్రత జాడేదీ?

- పాఠశాలల్లో కనిపించని చేతుల శుభ్రత కార్యక్రమం
- అవగాహన కల్పించడంలో అధికారుల నిర్లక్ష్యం
- పొంచి ఉన్న సీజనల్ వ్యాధులు

ఊర్కొండ: ఆరోగ్యమే మహాభాగ్యం.. వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే ఆరోగ్యంగా ఉంటారు.. భోజనానికి ముందు తర్వాత చేతులు పరిశుభ్రంగా కడుక్కుంటే వ్యాధులను పారదోలవచ్చు. ఈ మాటలు ప్రతినిత్యం అందరూ బోధిస్తుంటారు. కానీ ఆచరణలో మాత్రం చాలా మంది ఉపాధ్యాయులు నిర్వర్తించడం లేదు. ఫలితంగా మండలంలోని చాలా పాఠశాలల్లో పరిశుభ్రత కార్యక్రమం కనిపించడం లేదు. పాఠశాలల విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే మంచి ఫలితాలు సాధించగలరని భావించి ప్రభుత్వం చేపట్టిన శుభ్రత కార్యక్రమం అమలుకు నోచుకోవడం లేదు. ఆరోగ్యం పరిసరాల శుభ్రత అంటూ పాఠాలు బోధించే ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహారించడంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతుంది.



సబ్బుతో చేతులు కడుక్కుంటున్న విద్యార్థులు (ఫైల్)

పనిచేయని మరుగుదొడ్లు..

మండలంలోని పాఠశాలల్లో నీటి వసతులు లేక మరుగుదొడ్లు పనిచేయడం లేదు. దీంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలకృత్యాలు, మూత్రశాలలకు ఆరుబయటకు వెళ్లాల్సిన పరిస్థితి దాపురించింది. బయటకు వెళ్లిన విద్యార్థులకు విషపురుగుల నుంచి ప్రమాదం పొంచి ఉంది. ఇక పాఠశాలల్లో కనీసం తాగడానికి కూడా నీరు అందుబాటులో లేక ఇంటి నుంచి నీటి బాటిల్ తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇక చేతులు శుభ్రం చేసుకోవడానికి నీటిని ఎలా తెచ్చుకుంటారని పలువురు ప్రశ్నిస్తున్నారు.

అవగాహన కల్పిస్తున్నాం..



అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులకు భోజనానికి ముందు తరువాత చేతులు కడుక్కోవడానికి సబ్బులు ఏర్పాటు చేయాలని సూచిస్తున్నాం. కొన్ని పాఠశాలల్లో నీటి వసతి లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

– బాసునాయక్, ఇన్‌చార్జ్ ఎంఈఓ, ఊర్కొండ

న్యూస్ బాక్స్

సీఎం సహాయనిధి చెక్కు అందజేత



చెక్ అందిస్తున్న కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి రూరల్ : మండలంలోని జీడీపల్లికి చెందిన బాలచందర్ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ అప్పులు చేసి వివిధ ప్రైవేట్ ఆస్పత్రులలో చికిత్స చేయించుకొన్నారు. బాధితుడికి సహాయం చేయాలని సర్పంచ్ భీమ్లానాయక్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్సీ రూ.10వేల చెక్‌ను సీఎం సహాయనిధి నుంచి మంజూరు చేయించారు. శుక్రవారం బాధితుడి బంధువులకు ఎమ్మెల్సీ నారాయణరెడ్డి కల్వకుర్తిలో అందజేశారు. ఎమ్మెల్సీతోపాటు జెడ్పీటీసీ సభ్యుడు అశోక్‌రెడ్డి, ఎంపీపీ రామేశ్వరమ్మ, జిల్లెల సర్పంచ్ రాములు, వెంకట్రమణరెడ్డి, వైస్ ఎంపీపీ పర్వతాలుగౌడ్, బన్నెశ్రీను, గోవిందు, వెంకటయ్యయాదవ్, పాల్గొన్నారు.

విద్యారంగాన్ని కాపాడుకుందాం

వంగూరు: ఉపాధ్యాయ సమస్యలతోపాటు ప్రభుత్వ విద్యారంగాన్ని కూడా కాపాడుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి రామస్వామి అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో రోజు రోజుకూ విద్యార్థుల సంఖ్య పడిపోతుందని దీన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఉపాధ్యాయుడు కూడా ప్రభుత్వ పాఠశాలను కాపాడేందుకు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కూడా కృషి చేయాలని వారన్నారు. కార్యక్రమంలో డీటీఎఫ్ నాయకులు లక్ష్మణ్‌నాయక్, నర్సింహులు, అంబయ్య, మోతీరాం, నాగార్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

వంగూరు: మండలంలోని డిండిచింతపల్లి సమీపంలోని దుందుభీ వాగు నుంచి శుక్రవారం తెల్లవారుజామున అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను స్థానిక పోలీసులు పట్టుకున్నారు. ట్రాక్టర్‌ను స్టేషన్‌కు తరలించి ఇందుకు బాధ్యులైన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ వీరబాబు తెలిపారు. మండలంలో అనుమతులు లేకుండా ఎక్కడి నుంచి అక్రమంగా ఇసుక తరలించినా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

ఫీల్డ్ అసిస్టెంట్లకు షోకాజ్ నోటీసులు

వెల్దండ: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లకు ఏపీడీ గోవిందరాజన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలోని ఆయా గ్రామాల్లో ఉపాధిహామీలో పనిచేసే కూలీలకు సరైన విధంగా పని దినాలను కల్పించడంలో నిర్లక్ష్యం వహించడంపై ఏపీడీ గోవిందరాజన్ ఫీల్డ్ అసిస్టెంట్లకు షోకాజ్ నోటీసులను జారీ చేశారు. సంవత్సరంలో ముప్పైశాతం పనిదినాలను కల్పించని పెద్దాపూర్, వెల్దండ, తాండ్ర, గోకారం, జూపల్లి, చెదురుపల్లి గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్‌లకు నోటీసులను అందించారు. వారం రోజులలోగా ఆధార్ సీడింగ్, జియో ట్యాగింగ్ శాతాన్ని పెంచకుండా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్ రావు, ఏపీఓ లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.



ఫీల్డ్ అసిస్టెంట్‌లను ప్రశ్నిస్తున్న ఏపీడీ

మైనార్టీ వెల్ఫేర్ అధికారిపై చర్యలు తీసుకోవాలి



డీటీకి వినతిపత్రం అందజేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

కల్వకుర్తి రూరల్: నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ కాంట్రాక్టర్లతో కుమ్మక్కై మైనార్టీ విద్యార్థుల పొట్ట కొడుతున్న మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ సప్తగిరిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థులు శుక్రవారం కల్వ కుర్తి డీటీ హరింధర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రంలో మైనా ర్టీ వెల్ఫేర్ ఆఫీసర్ విద్యావ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్నారని ఆరోపించారు. సప్తగిరిపై చర్యలు తీసుకొని మరోకరు ఇలాంటి దురాగతానికి పాల్ప డకుండా చూడాల్సిన అవసరముందని నాయకులు లక్ప్తి, గణేష్, కృష్ణ, శేఖర్, రాజులు డీటీకి వినతిపత్రం డిమాండ్ చేశారు.

జీపీ భవన నిర్మాణానికి పూజ

ఊర్కొండ: మండల పరిధిలోని రేవల్లిలో శుక్రవారం ఎంపీపీ దీపగోపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ హైమబాల్‌రెడ్డి పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. భవనాన్ని త్వరితగతిన, నాణ్యతగా చేపట్టాలని సదరు కాంట్రాక్టర్‌ను సూచించారు. ప్రభుత్వం గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులను చేపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి, ఉప సర్పంచ్ సుదర్శన్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ పనుల పరిశీలన

కల్వకుర్తి రూరల్: కల్వకుర్తి నగర పంచాయతీ నూతన భవన నిర్మాణ పనులు ఆలస్యం కావడంపై పబ్లిక్ హెల్త్ డీఈలు రమణామూర్తి, రియాజోద్దీన్‌లు సంబంధిత కాంట్రాక్టర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు తొమ్మిది నెలల కాలంలో పూర్తి చేయాల్సిన పనులు ఇంత నెమ్మదిగా సాగితే అనుకున్న సమయానికి పనులు ఎలా పూర్తవుతాయంటూ అనుమానం వ్యక్తం చేశారు. ఏఈతో వివరాలు సేకరించారు. పనులను త్వరితగతిన చేపట్టాలని సూచించారు. ఆయనతోపాటు సింగిల్‌విండో ఉపాధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



పనులను పరిశీలిస్తున్న డీఈలు

లోకల్ వాయిస్

పాఠశాల నిర్మాణ పనులు పూర్తి చేయాలి



ఊర్కొండ: మండల పరిధిలోని రేవల్లి గ్రామంలో పాఠశాల భవనాన్ని నిర్మించి అర్ధాంతరంగా భవనానికి తలుపులు, కిటికిలకు రంగులు వేయకుండా మధ్యంతరంగా నిలిపివేశారు. అధికారులు సదరు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొని పనులను పూర్తి చేయించాలి.

– రమేష్ , రాచాలపల్లి

ఉపాధి బిల్లులు చెల్లించాలి

ఊర్కొండ: గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా మండల కేంద్రంలో పని చేసిన మూడు నెలల నుంచి ఉపాధి బిల్లులు ఇవ్వడం లేదు. పూట గడవడం కష్టంగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి పెండింగ్‌లో ఉన్న కూలీ డబ్బులు అందించాలి.

– నేరెళ్లపల్లి శ్రీను, ఊర్కొండ

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో



వెండితెర



కల్వకుర్తిలో..

పార్థసారధి :నేనే రాజు నేనే మంత్రి
అశోక : జయ జానకి నాయక
నేషనల్: లై

టీ-మాస్ సదస్సును విజయవంతం చేయాలి

వెల్దండ: ఈ నెల జిల్లా కేంద్రంలో నిర్వహించే టీ మాస్ సదస్సును విజయవంతం చేయాలని కేవీపీఎస్ నాయకులు కోరారు. శుక్రవారం మండలం కేంద్రంలో టీమాస్ సభకు సంబంధించి పోస్టర్‌ను కేవీపీఎస్ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమావేశానికి మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఘనంగా సర్దార్ పాపన్న గౌడ్ జయంతి

కల్వకుర్తి రూరల్ : పట్టణంలోని టీఎస్‌యూటీఎఫ్ భవనంలో శుక్రవారం సాయంత్రం సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ జయంతివేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీసీ ఉపప్రణాళిక సాధన సమితి ఆధ్వర్యంలో పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాపన్నగౌడ్ పోరాటపటిమను పలువురు కొనియాడారు. కార్యక్రమంలో సమితి నియోజకవర్గ కన్వీనర్ రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.



వెల్దండ: చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



చారకొండలో..

వెల్దండ : మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. సర్వాయి పాపన్న చేసిన సేవలను కొనియాడారు. సర్వాయి పాపన్న ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని కోరారు. వెంకటయ్యగౌడ్, గౌరవాధ్యక్షుడు నాగరాజుగౌడ్, ప్రధాన కార్యదర్శి ,విష్ణుగౌడ్, నాయకులు విజయ్‌కుమార్ రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, జిల్లా బీజేపీకార్యదర్శి రాఘవేందర్ గౌడ్, దేవేందర్, హమీద్ పాల్గొన్నారు.

వెల్దండ: చారకొండ మండల కేంద్రంలో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు బాల్‌రాం, గురువయ్య గౌడ్, సురేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

Zone Guide

20న జాగృతి ఆధ్వర్యంలో కవి సమ్మేళనం

కల్వకుర్తి రూరల్ : జిల్లా కేంద్రంలోని సీఎన్‌రెడ్డి సేవాసదన్‌లో ఈ నెల 20న జిల్లాస్థాయి కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలంగాణజాగృతి జిల్లా కన్వీనర్ మిర్యాల పావని, సాహితీ విభాగం జిల్లా కన్వీనర్ నారాయణలు చెప్పారు. ఉదయం 10గంటలకు ఈ సమావేశాన్ని నిర్వహిస్తామని వెల్లడించారు. వివరాలకు 9959456826, 9491489018 నంబర్లకు సంప్రదించాలని ఆమె కోరారు.

నలుగురికి రిమాండ్

ఊర్కొండ: మండల పరిధిలోని గుడిగానిపల్లికి చెందిన నలుగురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ బాలకృష్ణ శుక్రవారం తెలిపారు. గత కొన్ని రోజుల క్రితం కుటుంబ తగాదాలతో తన సొంత తమ్ముడు గోవిందు అతడి భార్య ఎల్లమ్మపై దాడి చేసిన విషయమై గోవిందు అన్న వెంకటయ్య, తిరుపతయ్య, రాములు, గోపాల్‌పై హత్యాయత్నం కింద కేసునమోదు చేసి గురువారం సాయంత్రం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

'ముదిరాజ్‌లపై వివక్ష తగదు'

కల్వకుర్తి రూరల్: ప్రభుత్వానికి అధిక సంఖ్యలో ఉన్న ముదిరాజ్‌లంటే చిన్నచూపు ఉందని ముదిరాజ్‌సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్, జిల్లా యూత్ అధ్యక్షుడు శ్రీపురం శివప్రసాద్ అన్నారు. శుక్రవారం వారు సం యుక్త ప్రకటన విడుదల చేశారు. ముదిరాజ్‌లలో భాగమైన మత్స్యకారులకు వెయ్యి కోట్లు కేటాయిస్తే ముదిరాజ్‌లలోని మిగతా వారి సంగతేంటని సూటిగా ప్రశ్నించారు. ప్రభుత్వం మిగతా తెగల సంగతిని అస్సలు పట్టించుకోకుండా కేవలం మత్స్యకారుల వైపే మక్కువ ప్రదర్శించడం మంచిది కాదన్నారు. ఎలాంటి కులవృత్తి లేని మిగిలిన ముదిరాజ్‌లను విస్మరించడం బాధకరమన్నారు. ప్రభుత్వంవారికి కూడా న్యాయం చేసేందుకు ఆర్థికంగా, సామాజికంగా ఎదగడానికి నిధులు కేటాయించి ఆదుకోవాలని డిమా ండ్ చేశారు. ముదిరాజ్‌లను బీసీ–డీ గ్రూపు నుంచి ఏ గ్రూ పులోకిమార్చాలని వేణుగోపాల్, శివప్రసాద్ డిమాండ్ చేశారు.

ఘనంగా శకటోత్సవం

ఊర్కొండ: మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంభ అమ్మవారి ఆలయంలో శుక్రవారం శ్రావణమాసం చివరి శుక్రవారాన్ని పురష్కరించుకొని శకటోత్సవాన్ని నిర్వహిం చారు. గ్రామంలోని భక్తులు ఎడ్లబండ్లను, ట్రాక్టర్‌లను, వాహనాలు రంగులతో అలంకరించి గ్రామంలో ఊరేగించి, ఆలయం చుట్టూ తిప్పారు. సర్పంచ్ శ్రీనివాసులు, ఉప సర్ప ంచ్ సుగుణమ్మ, ఎంపీటీసీ నిర్మళమ్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

చిన్నారులకు రుబెల్లా టీకా

కల్వకుర్తి రూరల్ : తట్టు, రుబెల్లా వ్యాధుల నివారణకు ఒకే ఒక్క టీకా నయం చేస్తుందని డిప్యూటీ డీఎంహెచ్ఓ వెంకటదాసు అన్నారు. శుక్రవారం పట్టణంలోని కస్తూర్బాలో టీకాలను వేసే కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి టీకాను వేయించుకుంటే భయంకరమైన తట్టు, రుబెల్లా వ్యాధి బారిన పడకుండా కాపాడుకోవచ్చన్నారు. ఈ టీకాలతో ఎలాంటి ఇబ్బంది ఉండదని, తొమ్మిది మాసాలు నుంచి పదిహేను సంవత్సరాల్లోపు వయ స్సు ఉన్న ప్రతి ఒక్కరికి ఈ టీకాను వేస్తామన్నారు. రఘుపతిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో టీకాలు వేస్తారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రోగాల బారిన పడకుండా పిల్లలను కాపాడేందుకు తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని వెంకటదాస్ పిలుపునిచ్చారు. రఘుపతిపేట పీహెచ్‌సీ వైద్యుడు బాబర్, సిబ్బంది సందీప్‌రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



ధ్రువీకరణపత్రం అందజేస్తున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ

కూరుకుపోయిన బోరును వెలికితీయాలి

వంగూరు: మండలంలోని వెలుమలపల్లి స్టేజీ వద్ద ఉన్న చేతిపంపు బోరును రోడ్డు విస్తరణ పనుల్లో బోరును పూడ్చేసారు. దీంతో స్టేజీ వద్ద బస్సుల కోసం వేచి ఉండే వారు కానీ సమీపంలో ఉన్న రైతులు వారి పశువులకు నీరు తాపడం కోసం కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి కూరుకుపోయిన బోరును బయటికి తీసి ఇబ్బంది పడుతున్న ప్రజలకు నీటి వసతిని కల్పించాలని కోరుతున్నారు.

ఇంటర్వ్యూ

పారిశుద్ధ్య నిర్వహణపై దృష్టి

రమేష్ ఈఓపీఆర్‌డీ, ఊర్కొండ



ఊర్కొండ:

ప్రశ్న: గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ఎలాంటి చర్యలు చేపట్టారు?

జవాబు: సీజనల్ వ్యాధులు రాకుండా చెత్తా తొలగించడం ప్రారంభించాం, అన్ని గ్రామాల్లోని మురుగు కాల్వలను శుభ్రం చేయించాం.

ప్రశ్న: చెత్త బండ్లు వినియోగంలోకి రాకపోవడానికి కారణం?

జవాబు: ఉపాధి హామీ పథకం ద్వారా చెత్తా బండ్లు నడిపే వారికి కూలీలు చెల్లించడం కోసం అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

ప్రశ్న: గ్రామాల్లోని రోడ్లన్ని బురదమయమయ్యాయి, వీటిని బాగు చేయడానికి ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

జవాబు: గ్రామాల్లో బురదమయమైన రోడ్లను మట్టి పోయించడానికి చర్యలు తీసుకుంటున్నాం.

ప్రశ్న: గ్రామాల్లో కొన్ని కొన్ని చోట్ల వీధి దీపాలు వెలగడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి?

జవాబు: బాగు చేయాలని కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశాం. సమస్యను పరిష్కరింపచేస్తాం.

ప్రశ్న: నిధుల దుర్వినియోగంపై ఏమైన ఫిర్యాదులు ఉన్నాయా?

జవాబు: మండలంలోని రేవల్లి గ్రామంలో నిధుల దుర్వినియోగంపై గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. జిల్లా పంచాయతీ రాజ్ అధికారికి విచారణ చేశారు.

కొనసాగుతున్న కార్మికుల సమ్మె



సమ్మె చేస్తున్న కార్మికులు (ఫైల్)

కల్వకుర్తి రూరల్: మండలంలోని మార్చాల వద్ద ఉన్న సూర్యలత కాటన్‌మిల్లు కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం తొమ్మిదో రోజుకు చేరుకుంది. సమ్మెను పరిష్కరించడంలో యాజమాన్యం, కార్మిక శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారనే విమర్శలు విన్పిస్తున్నాయి. జీతాలను సైతం తీసుకోకుండా గత 40 రోజులుగా కార్మికులు న్యాయమైన డిమాండ్ల కోసం ఉద్యమబాట పట్టారు. పలు దఫాలుగా కార్మిక శాఖ అధికారుల వద్ద కార్మిక సంఘం నా యకులకు, యాజమాన్యానికి చర్చలు జరిగిన ఫలితం కానరావడం లేదు. దీంతో కార్మికులు తమకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామంటున్నారు.

మంత్రి ముందు చర్చలు...

కార్మికుల సమ్మె మంత్రి జూపల్లికృష్ణారావు వరకు వెళ్లింది. ఐదు రోజుల క్రితంమంత్రి జూపల్లికృష్ణారావు, యాజమాన్యం మధ్య ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో చర్చలు సా గాయి. ఆ సమయంలో కార్మికులు తమ ఆవేదనను, ఆందోళనను మంత్రికి వెల్లడించారు. మంత్రి సైతం కార్మికులకు న్యాయం చేయాలనే చెప్పడంతో పాటు శ్రమదోపిడీని అడ్డుకుంటామన్నారు. మొత్తమ్మీద సమ్మె కొనసాగుతోంది. తమకు న్యాయం జరుగాలని కార్మికులు కోరుతున్నారు.